సాహిత్య వేదిక గత వారంతంలో సాహిత్యాలపై విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 13 పేజీలు: 12 వెల: 6.50

ఢిల్లీకి ఇద్దరు డిప్యూటీ సిఎంలు!

మార్చి చివరికి భూమిపైకి సునీతా విలియమ్స్ 9లో

# ఇక పర్యాటకం పరుగులు



## ఈ యేడాది టూరిజంలో 20% వృద్ధిరేటు సాధించాలి

## టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి

## విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతి యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి

### పర్యాటక శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఎపి,హ్యాపీ అనుకునేలా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు. 202526 మధ్య 20 శాతం వృద్ధిరేటును పర్యాటక శాఖ సాధించాలన్నారు. సచివాలయంలో పర్యాటకశాఖపై ముఖ్యమంత్రి గురువారం సమీక్షించారు. టూరిజంఈవెంట్స్, కల్చరల్ ఈవెంట్స్, హోటల్ రూములనిర్మాణం, పెట్టుబడులు, ల్యాండ్ లీజ్ పాలసీ, హోంస్టేలు వంటి వాటిపై సమీక్షలో చర్చించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రూ.1,217 కోట్లు పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నామని, రూ.45 కోట్లతో 11 టూరిజం హోటళ్లకు మరమ్మతులు చేశామని అధికారులు వివరించారు. కేంద్రం ప్రభుత్వం నుంచి ప్రసాద్ పథకంలో భాగంగా అన్నవరం దేవాలయం, ఎస్ఎఎస్‌సీఐ కింద గండికోట, అఖండ గోదావరి, స్వదేశ్ దర్శన్ 2.0 కింద అరకు, లంబసింగి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలెప్మెంట్ కింద అహోబిలం, నాగార్జున సాగర్ ఎంపికైనట్లు అధికారులు వివరించారు. వివరించారు పర్యాటకులను ఆకట్టుకునేందుకు 2025-26 ఏడాదికి సంబంధించి టూరిజం ఈవెంట్స్ క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఇందులోభాగంగా మొత్తం 37 టూరిజం ఈవెంట్స్‌లో 2 కీ ఇంటర్నేషనల్ ఈవెంట్స్, 12 మెగా ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. మెగా ఈవెంట్స్, కీ ఈవెంట్స్ యూనివర్సిటీల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. మ్యూజికల్ కల్చర్‌ను ఈవెంట్స్‌లో ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో యేడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నంది అవార్డుల ప్రదానంపైనా కసరత్తు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఎంటర్‌టైన్మెంట్‌కు సంబంధించిన క్యాలెండర్ కూడా రూపొందించాలని సిఎం సూచించారు. చిల్డ్రన్స్, యూత్, మహిళలు, సీనియర్ సిటిజన్స్ వారీగా కార్యక్రమాల కేలండర్ రూపొందించాలన్నారు. కల్చరల్ ఈవెంట్స్‌లో భాగంగా స్టేట్ ఈవెంట్, జిల్లా ఈవెంట్, అన్ని జిల్లాల్లో ఈవెంట్స్ నిర్వహించాలని సూచించారు. ఇందులో సంక్రాంతి సంబరాలు, ఉగాది ఉత్సవాలు అన్ని జిల్లాల్లో నిర్వహించనుండగా, 10 జిల్లాల్లో 9 స్టేట్ లెవెల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. జల, గిరి, వన దుర్గంగా పేరుగాంచిన గండికోటలాంటి ప్రాంతం దేశంలో ఎక్కడా లేదని, దీన్ని మరింత బ్రాండ్ చేయాలని సిఎం సూచించారు. గండికోటతో పాటు కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు. శ్రీశైలాన్ని శక్తి పీఠంగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం డ్యాం, అటవీ, మల్లన్న దేవాలయం అన్నీ ఒకేచోట పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడానికి శ్రీశైలానికి కలిసొచ్చిన అంశమని, ఎకో టూరిజానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలానికి రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ >>2



## అమెరికాలో ప్రధాని మోడీ

# వీసాలు, సుంకాలపై ట్రంప్‌తో చర్చలు

## దానికి ముందు రక్షణ రంగ ప్రతినిధులు, ఎలాన్ మస్క్‌తో ప్రధాని భేటీ

## వాషింగ్టన్ విమానాశ్రయం వద్ద ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** రెండురోజులపర్యటనకు అమెరికా వచ్చిన ప్రధానిమోడీ నగరంలోని విలాసవంతమైన బ్లెయిర్‌పేలస్‌లో బసచేసారు. ట్రంప్‌తో భేటీకి సంబందించి రక్షణభద్రత రంగాలతోపాటు వాణిజ్యం, వీసాల వ్యవహారం కూడా చర్చకు రానున్నది. ఈక్రమంలోనే ట్రంప్ వీసాలపై మరోసారి హెచ్చరికచేయడం అక్కడి భారతీయులను కలవరపరుస్తోంది. కాగా విమానాశ్రయంలో ప్రవాసభారతీయులనుంచి ప్రధాని మోడీకి సాదరస్వాగతం లభించింది. అక్కడినుంచి నేరుగా బ్లెయిర్‌హౌస్‌కు చేరుకున్న మోడీ అమెరికా రక్షణ, నిఘా వ్యవహారాల ప్రతినిధులతోపాటు పారిశ్రామికరంగ ప్రతినిదులను కూడా కలుసుకున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు ప్రధాని గురువారం రాత్రి అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తుల్సీగబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిఘా సమాచార పరస్పర మార్పిడి అంశాలను ఆమెతో చర్చించారు.

ఆ తర్వాత అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ్‌ను బ్లెయిర్‌హౌస్‌లోనే కలుసుకని చర్చలుజరిపారు. ఇరుదేశాలకు సంబంధించిన భద్రతా వ్యవహారాలు వివిధ అంశాలపై ఆయనతో చర్చించారని భారత విదేశాంగశాఖ ప్రకటించింది. అలాగే ప్రభుత్వశాఖల సామర్థ్యంపెంపు శాఖ డోజ్ చీఫ్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌ను కూడా ప్రధానిమోడీ కలుసుకుని >>2

## మణిపూర్‌లో

# రాష్ట్రపతి పాలన

### కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితి

**ఇంపాల్, ఫిబ్రవరి 13:** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తెగలమధ్య వైరంతో నలుగుతున్న రాష్ట్రంలో ఉద్రిక్తతలు, హింసను చల్లార్చేందుకు ఓపక్క భద్రతా బలగాలుప్రయత్నిస్తున్నాయి. మరోపక్క రాజకీయ అస్థిరతను కూడా ఎదుర్కొనేందుకు కేంద్రం సిద్ధం అయింది. ఇందులో భాగంగానే అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెడతామన్న విపక్ష కాంగ్రెస్ హెచ్చరికలను ముందు పసిగట్టిన కేంద్రం, స్వపక్షం రెండూ కూడా తగు చికిత్సకు సిద్ధం అయ్యాయి. హైకమాండ్ ఆదేశాలతో ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాజీనామా చేసారు. సిఎం అభ్యర్థి ఎంపికలో ఒక నిర్ణయానికి రాకపోవడం పైగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఆరునెలలు గడువు తీరిపోవడంతో రాష్ట్రపతి పాలన విధించారు. వారం రోజుల ముందు నుంచే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన వస్తుందన్న ప్రచారం పెరిగింది. దీనికితోడు మణిపూర్‌ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మైయిటీ తెగను కావాలనే కుకీలపై ఎగదోస్తున్నారని దీనివల్లనే అస్థిరత, అశాంతి, హింస పెరిగి పోయిందని >>2

# బర్డ్‌ఫ్లూపై పెరుగుతున్న ఆందోళన



క్షేత్ర పరిశీలనలో భీమవరం కలెక్టర్ నాగరాణి

## ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో ఎక్కువగా వ్యాప్తి?

## మనుషులకు సోకిందని అసత్య ప్రచారం

## భారీగా కోళ్ల ఖననంతో పౌల్ట్రీఫారాలకు కోట్లలో నష్టం

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా,ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జల్లాలోను జిల్లాను ఆనుకొని ఉన్న సరిహద్దు జిల్లాల్లోను బర్డ్‌ఫ్లూ కుదిపేస్తోంది. ఒకవైపు కోళ్ల ఫారాలకు కోట్లపై నష్టం వస్తుండగా మరొవైపు మనుష్యులకు కూడా బర్డ్‌ఫ్లూ సోకుతుందనే భయం, మరొపక్క కోడి మాంసం వ్యాపారం, నాన్ విజిటేరియన్ హోటల్స్ బర్డ్‌ఫ్లూతో చతికిలపడ్డాయి. ఈ రంగం మూలనపడి మూలగడంతో నిరుద్యోగం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడింది ఏలూరు జిల్లాలోను, పశ్చిమలోను కలెక్టర్లు , డాక్టర్లు, నిపుణులు, బర్డ్‌ఫ్లూతో అప్రమత్తం అయ్యారు. ఒక వ్యక్తికి బర్డ్‌ఫ్లూ సోకిందని అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని,సరైన నిర్దారణ లేకుండా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో బర్డ్‌ఫ్లూ సంబంధిత అంశంపై జిల్లాలో తీసుకున్న చర్యలను కలెక్టర్ పాత్రికేయులకు వివరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉంగుటూరు మండలం, బాదంపూడిలో ఒక ఫౌల్ట్రీలో కోళ్లు చనిపోతున్నాయని ఫిర్యాదు అందగానే పశుసంవర్ధకశాఖ అధికారులను అప్రమత్తం చేసి మృతి చెందిన కోళ్లనమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపడం జరిగిందన్నారు. వాటిని వ్యాధి నిర్ధారణ కోసం భోపాల్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ >>2



## బర్డ్‌ఫ్లూపై భయాలొద్దు

### అమలు జరుగుతున్న నియంత్రణ చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** బర్డ్‌ఫ్లూపై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని,ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్‌ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ మరియు పశుసంవర్ధక శాఖమంత్రి కింజరాపు అచ్చెనాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంల ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సమస్యపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్థక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు భోపాల్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలోకూడా చర్చించారన్నారు. కేంద్రంనుండి ఇప్పటికే పలుబృందాలు రాష్ట్రానికి వచ్చాయని,కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నాయని ఆయన తెలిపారు. బర్డ్‌ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చేందాల్సిన పనిలేదని, ఎటువంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రుడ్లను,మాంసాన్ని >>2



## బర్డ్‌ఫ్లూపై వదంతులు నమ్మకండి

### -సిఎస్ విజయానంద్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు మూడు జిల్లాల్లో కోళ్లకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన రాష్ట్ర పశుసంవర్ధక,వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వ్యాధి నివారణకు తీసుకోవా >>2

## ప్రపంచ దేశాలపై

# ట్రంప్ మరిన్ని సుంకాలు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** చరిత్రలో ఇదొక ముఖ్యమైన రోజు అని ట్యారిఫ్‌లు మరిన్ని రావచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. ఇప్పటికే మెక్సికో, చైనా, స్పెయిన్‌లపై సుంకాలను వడ్డించిన ట్రంప్ ఇపుడు మరికొన్ని దేశాలపై ఈసుంకాలు విదించేందుకు సిద్ధం అవుతున్నారు. గురువారం రాత్రి 11.15 గంటలు దాటిన సమయంలో ఆయన మరికొన్ని దేశాలపై సుంకాలు విధిస్తారని చెపుతున్నారు. రిసిప్రోకల్ ట్యారిఫ్స్, మేక్ అమెరికా గ్రేట్ ఎగెయిన్ అంటూ ఆయన తన సోషల్‌మీడియా ట్రూత్‌లోపోస్టుచేసారు. ఇతర దేశాలసంగతి ఎటున్నా భారత్‌పైనా ఈ రెసిప్రోకల్ సుంకాల బెడద ఎక్కువ ఉంటుందని అంచనా.

ఇప్పటివరకూ అనైతిక వాణిజ్య లావాదేవీలు జరిగాయని, తన హయాంలో గత ప్రభుత్వం కూడా దేశాలను అమెరికా ఉత్పత్తులపై దిగుమతిసుంకాలు తగ్గించుకోవాలని హెచ్చరించిందని ట్రంప్ అన్నారు. వారు మాపై సుంకాలు వేస్తే మేం కూడా వారిపై సుంకాలు విధిస్తామని ప్రకటించారు. బుధ,గురువారాల్లోనే ఇందుకు సంబంధించి సమగ్ర ఉత్తర్వును వెలువరిస్తామని ప్రకటించారు. ఈ ఉత్తర్వుల్లోనే ప్రతి దేశం కూడా రెసిప్రోకల్ ట్యాక్స్ జాబితాలోకి వస్తుందన్న సంకేతాలు ఇచ్చారు.

అమెరికాలో ప్రధానిమోడీ రెండు రోజుల పర్యటనకు వచ్చిన తర్వాతనే >>2



గురువారం కుంభకోణంలో ఆది కుంభేశ్వర స్వామి ఆలయంలో అర్చకస్వాముల నుంచి ప్రసాదం స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## డిప్యూటీ సిఎం పవన్ ఆధ్యాత్మిక యాత్ర

# కుంభకోణం ఆదికుంభేశ్వరుని దర్శించిన డిప్యూటీ సిఎం

### వెంట కుమారుడు అకీరానందన్, టిటిడి సభ్యుడు ఆనంద్‌సాయి

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా గురువారం తమిళనాడులోని కుంభకోణంలో ఉన్న ఆది కుంభేశ్వరుడిని దర్శించారు. ఈ ఆలయంలో శివలింగంతోపాటు ప్రతి అణువు ప్రత్యేకతను కలిగి ఉంటాయి. కుంభేశ్వరాలయ దర్శనాకి ఎవరు వచ్చినా మొదట ఆది గణపతి దర్శనం తర్వాతే మూల విరాట్ దర్శించాలన్న నియమం ఉంది. ఆలయం సంప్రదాయం మేరకు పవన్ కల్యాణ్ ఆదివినాయగర్ మొదట అర్చించారు. అదికుంభశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత భాంఢం ఆకారంలో ఉన్న శివలింగ విశిష్టతను పవన్ కళ్యాణ్‌కి అర్చకులు వివరించారు. అమృతం, ఇసుక కలిసి ఉద్భవించిన ఈ లింగానికి అభిషేకాలు నిర్వహించరని తెలిపి, విశిష్ట పూజలు నిర్వహించారు. పంచ హారతులు ఇచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.


పవన్ కల్యాణ్‌తో ఆయన తనయుడు అకీరా నందన్, టిటిడి బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయిలు స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళనాయకి అమ్మన్ దర్శనం అది కుంభేశ్వరాలయంలో స్వామి వారికి ఎడమవైపు వెలసిన పార్వతీదేవి అవతారం మంగళనాయకి అమ్మాన్, అమ్మవారిని మంత్ర పీఠేశ్వరిగానూ కొలుస్తారు. 72 కోట్ల మంత్రాల శక్తి అమ్మవారిలో నిక్షిప్తమై ఉండడంవల్ల అమ్మవారికి ఆ పేరు వచ్చింది. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా పవన అమ్మవారిని దర్శించుకుని >>2

## గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత

# వల్లభనేని వంశీ అరెస్టు

## హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని విజయవాడ తెచ్చిన పోలీసులు

### కిడ్నాప్, దాడి, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల కింద అరెస్టు



**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో ఉన్న ఆయన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్టుచేసి విజయవాడ భవానీపురం పిఎస్‌కు తరలించిన పోలీసులు అక్కడ నుంచి మరో వాహనంలో వంశీని కృష్ణలంక పీఎస్‌కు తరలించారు. గన్నవరం టిడిపి ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న సత్యవర్ధన్‌ను బెదిరించి తప్పుడు వాంగ్మూలం ఇప్పించారని వంశీపై ఫిర్యాదు నమోదైంది. దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద వంశీని అరెస్టు చేశారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసి విజయవాడకు తీసుకొస్తున్న సమయంలో చిల్లకల్లు టోల్‌గేట్ వద్ద జగ్గయ్యపేట వైఎస్సార్సీ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు.

దీంతో నందిగామ వద్ద వంశీ భార్య ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసులు ఆపి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు. వల్లభనేని వంశీ భార్యతో పాటు ఓ మహిళా కానిస్టేబుల్ ఉంది. పోలీస్ ఎస్కార్ట్‌తో ఆమెను హైదరాబాదుకు పంపించారు ఇక ఉదయం హైదరాబాద్ రాయదుర్గంలోని వంశీ నివాసంలో అరెస్ట్ చేసే సమయంలో నాటకీయ పరిణామాలు జరిగాయి. రాయదుర్గం సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో వంశీ ఉన్నారని తెలుసుకుని >>2

## ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ అభివృద్ధికి

# తైవాన్ సహకారం: మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తైవాన్ సహకారం కోరారు. తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ తయారీ రంగాల్లో అగ్రగామిగా ఉన్న తైవాన్ ఆయా రంగాల అభివృద్ధికి వారు తీసుకొచ్చిన పాలసీలు, చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో తెవాన్ కంపెనీల ప్రాతినిధ్యం పెరిగేలా, తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చర్చలు జరిపినట్లు లోకేశ్ వెల్లడించారు.

**ఆ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం**

ఎపిలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతులు, ఉత్పత్తి, ప్రభుత్వ అందిస్తున్న సహకారం గురించి లోకేశ్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్దతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి చెప్పారు. ఏపీలో తైవాన్ కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్ వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని >>2

14-02pg2exHMNWJQE.qxd:14-02pg2exHMNWJQE.qxd 01/01/01 9:24 AM Page 1





గురువారం న్యూఢిల్లీలో ఐసిఎస్ ప్రొబేషనర్లు రాష్ట్రపతి ముర్మును కలుసుకొన్న దృశ్యం

# పెరుగుతున్న ఆందోళన

>> డిసీజెస్‌కు పంపడం జరిగిందని,పిమ్మట బుధవారం సాయంత్రం సంబంధిత నివేదిక రావడం జరిగిందన్నారు.అందులో బర్డ్‌ఫ్లూ పాజిటీవ్‌గా నిర్ధారణ అయిందన్నారు. ఆ మేరకు వెంటనే ఎస్‌ఓపిని అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అప్రమత్తం చేశామన్నారు.ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్ల మృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియచేయాలంటూ 9966779943 టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన 24/7 కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఏదైతే బాదంపూడిలోని పౌల్ట్రీ ఫారంలో కోళ్లల్లో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయిందో అక్కడి నుంచి కిలో మీటరు మేర ఇన్ఫెక్టెడ్ జోన్‌గా పరిగణించడం జరిగిందన్నారు. ఇంతవరకు దేశంలో ఎక్కడా ఏఒక్క మనిషికి బర్డ్ ఫ్లూ సోకిందన్న దాఖలాలు లేవని ఆమె స్పష్టం చేశారు.ఏలూరు జిల్లాలో వ్యక్తికి బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయింది అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సరైన నిర్ధారణ లేకుండా ఎవరైనా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించవద్దని హితవు పలికారు. బాగా ఉడకపెట్టిన గుడ్లు, మాసంతో హానిలేదని ఇప్పటి వరకు మనుష్యులకు బర్డ్‌ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవన్నారు.జిల్లాలో అటవీశాఖ అధికారులను కూడా అప్రమత్తం చేశామన్నారు.

పశ్చిమ కలెక్టర్ పర్యవేక్షణ, కోళ్ల వైరస్ సోకిన ప్రాంతాల మినహా ఇతర ప్రదేశాల్లో నిరభ్యంతరంగా బాగా ఉడికించిన కోడి మాంసం, గుడ్లను వినియోగించవచ్చని, వైరస్ కోళ్ల పూడ్చివేత ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో జి.కృష్ణనందం పౌల్ట్రీస్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోళ్ల షెడ్స్‌లో ఆర్.ఆర్.టి బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోళ్ల పూడ్చివేత పనులకు ఆరా తీశారు. ఎలా పూడ్చి పెడుతున్నారు, మీకు యాంటీవైరల్ డ్రగ్స్ ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేల్పూరు జి.కృష్ణనందం పౌల్ట్రీస్‌లో వున్న ఐదు షెడ్లులో వైరస్ సోకిన కోళ్ల పూడ్చివేత పక్రియ ఆర్ ఆర్ టి బృందాల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదిను కొనసాగుచున్నాయన్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు పశు వైద్యులతో కూడిన 22 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైరస్ సోకిన కోళ్లను చంపి తవ్విన గుంటలో ఒక లేయర్ కోళ్లు ఒక లేయర్ లైమ్ ఇలా లేయర్ బై లేయర్ వేస్తూ పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సోడియం క్లోరైడ్, పొటాషియం పర్మాంగనేట్ వేసి కోళ్ల పూడ్చివేత చేపట్టడం జరిగిందన్నారు. పౌల్ట్రీలో సుమారు 20 వేల కోళ్ల వరకు ఉన్నాయన్నారు. కోళ్ల పూడ్చివేత ప్రక్రియ అనంతరం షెడ్లలో వున్న కోడి ఈకలను ఫైర్ గన్స్ ద్వారా క్లీన్ చేయడం జరుగుతుందని, అనంతరం షెడ్లను పూర్తిస్థాయిలో డిస్‌ఇన్ఫెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్‌ఆర్ టీంలకు యాంటీ వైరల్ డ్రగ్స్‌ని కూడా అందజేయడం జరిగిందని, అలాగే సమీప పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు డిఎంఅండ్‌హెచ్‌ఓ నుఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు.జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా ఇన్చార్జి వైద్యాఆరోగ్య శాఖ అధికారి డా.బి.భానూనాయక్, తహశీల్దారు డి.వి.యస్.యస్. అశోక్ వర్మ, యంపిడివో ఆర్.లోహిత్ జయ సాగర్, వివిధ మండలాలు పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్య నిపుణులు, టెక్నికల్ బృందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బర్డ్‌ఫ్లూపై భయాలొద్దు

>> నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టంచేశారు.ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు,సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాలి ్సన పని లేదన్నారు.ప్రజలు భయాందోళనలకు గురయ్యేలా బర్డ్‌ఫ్లూ పై తప్పుడు వార్తలు,సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.బర్డ్‌ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేఎట్టడం జరిగిందన్నారు.ఏలూరు జిల్లా బాదంపూడి,పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు.కానూరు మరియు కృష్ణాజిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫౌ ల్ట్రీల్లో ఈ వా ్యధి సోకినట్లు్లగా గుర్తించి ఆయన ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి,అధికారులను,సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు.ఈ మార్గ దర్శకాల ప్రకారం వా ్యధి సోకినప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను దాణా రవాణాను నియంత్రిస్తున్నామని ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రా ష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు.ఆయా ప్రాంతాలను రెడ్ జోన్‌లుగా ప్రకటించి వా ్యధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఇక పర్యాటకం పరుగులు

>> పెరుగుతోందని, రోడ్ల వెడల్పునకు చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు సంబంధించి ఎంత విలువ చేసే ఆస్తులున్నాయో అంచనా వేయాలని, ఎక్కడ రెవెన్యూ ఎక్కువగా వస్తుందో అక్కడ ప్రోత్సాహకాలు మరింత పెంచాలని అన్నారు. పర్యాటకంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా వెంటనే మంజూరు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సాంప్రదాయక ఇళ్లు ఉన్నాయని, వాటిని ఆధునీకరణ చేయాలన్నారు. అదేవిధంగా టూరిజం హోటళ్లలో అందించే ఆహారం విషయంలోనూ మార్పులు తీసుకురావాలన్నారు. ప్రకృతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయాలని సూచించారు. తద్వారా పర్యాటకుల ఆరోగ్యం బాగుండటంతో పాటు సాగురైతులకు కూడా మేలు చేకూరుతుందని సిఎం అన్నారు. ఏపీలో నెంబర్1 ఫుడ్ లభిస్తుందన్న భావం పర్యాటకుల్లో కలిగించాలన్నారు. అవసరమైతే షెఫ్‌లకు ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ప్రపంచంలో హోటల్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ట్రెడిషనల్ కాలేజీల్లో హోటల్ మేనేజ్మెంట్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు. తిరుపతి, విశాఖపట్నంలో జూ పార్కులు ఉన్నట్లు ఇప్పటికీ చాలామందికి తెలియడం లేదని, ప్రచారం కల్పించి సందర్శకులను పెంచాలని సూచించారు. వాటర్ ఫాల్స్ రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఉన్నాయో గుర్తించి ప్రచారం కల్పించాలన్నారు. విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలన్నారు. కోనసీమలో హౌస్ బోట్స్ ప్రవేశపెట్టడంతో పాటు విశాఖ బీచ్‌ను మరింత అభివృద్ధి చేయాలన్నారు. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రోప్‌వేల నిర్మాణానికి కూడా అవకాశాన్ని బట్టి పిపిపి విధానంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నింటికీ 3 నెలల్లోనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మరో నాలుగు నెలల్లో ఎపి హ్యాపీ స్టేట్ అని పర్యాటకులు అనుకనే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్, స్వదేశీ దర్శన్ 2.0, శాస్కి స్కీమ్‌ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుంది.సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60 శాతం పూర్తయ్యాయని సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌తెలిపారు.అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్లు పనులు నిలిచిపోయాయని వివరించిన మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 క్రింద బొర్రా గుహలు లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపిన మంత్రి దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పెట్టారు.,గండికోట ఫోర్ట్‌కు సంబంధించిన టెండర్లు స్వీకరించామని తెలిపారు.అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని వెల్లడించారు.స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డిపిఆర్‌లను త్వరితగతిన ఆమోదించమని కేంద్ర మంత్రిని అభ్యర్థించినట్లు వివరించారు.ప్రసాద్ స్కీం క్రింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్న మంత్రి కందుల దుర్గేష్.. తొలి విడత మంజూరైన నిధులను వినియోగించామని, 2,3వ విడత నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి దుర్గేష్19 సెప్టెంబర్, 2024న నెల్లూరు వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించాలని కోరిన మంత్రి దుర్గేష్ మంగళగిరి,అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదలను ఆమోదించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.

**రోప్ వేలు, రాణా ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలతో పర్యాటక రంగానికి నూతన శోభ**

రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో రోప్ వేలు ఏర్పాటు చేయాలని సిఎం చెప్పినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. మరో 3,4 నెలల్లో గండికోట, సూర్యలంక, లంబసింగి, అరకు, రాజమండ్రి, బ్రిడ్జిలంక ప్రాంతాల్లో రాణా ఆఫ్ కచ్ తరహాలో టెంట్ సిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్టికల్, హారిజెంటల్ తరహాలో అంటే పర్యాటక ప్రాంతాల్లో మ్యూజియంలు, ఫోర్ట్‌లు, శిల్పారామాలు, స్థానిక హస్తకళలు, ఎలిఫెంట్, టైగర్ సఫారీలు, బర్డ్ శాంక్చుయరీలు ఏర్పాటు చేస్తూ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.


**అరకు కాఫీ బ్రాండ్‌కు విస్తృత ప్రచారం..**

అరకు కాఫీ బ్రాండ్‌కు విస్తృత ప్రచారంచేయాలన్నారు.తద్వారా గిరిజన యువతకు ఆధారంఅరకు కాఫీకి మరింత ప్రాచుర్యం కల్పించేలా ప్రతి పర్యాటక కేంద్రంలో కెఫేలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రూయిజ్ టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పురోగతిని పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ప్రసిద్ధి పొందిన రుచులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు.

# బర్డ్‌ఫ్లూపై వదంతులు నమ్మకండి

>> ల్సిన చర్యలు, చనిపోయిన కోళ్లను సక్రమంగా పూడ్చిపెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలక్టర్లు, పశు సంవర్ధక శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని కలక్టర్లకు పంపామని ఆ స్టాండర్డ్ ప్రోటోకాల్ మార్గదర్శకాలను తుఛ తప్పక పాటించాలన్నారు.ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించి అక్కడ రాకపోకలను,దాణా రవాణాను నియంత్రించాలని స్పష్టం చేశారు.ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని ఈవిషయంలో పశుసంవర్ధక శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ ఆదేశించారు. ఈవిషయంలో ఎక్కడైనా ఏవైనా ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేసినా వాటిని నమ్మి ఆందోళన చెందవద్దని, అదే సమయంలో అలాంటి వార్తలు, వదంతులు ప్రసారం చేసే వారి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.

కోళ్ల ఫారాల యజమానులకు కూడా దీనిపై పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన కిలో మీటరు పరిధిని రెడ్ జోన్ గా ప్రకటించిన అక్కడ కోళ్ళు,దాణా రవాణాను పూర్తిగా నియంత్రించడం,ఆపై 10 కి.మీల పరిధిని సర్వైలెన్స్ జోన్ గా ప్రకటించిన మానిటర్ చేయాలని చెప్పారు.చనిపోయిన కోళ్ళను సక్రమంగా పాతిపెట్టేలా చూడాలని దీనిపై ఆయా కోళ్ళ ఫారాల యజమానులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి కృష్ణ బాబు మాట్లాడుతూ ఏవియన్ ఇన్ఫ్లూఎంజా అనే ఈవైరస్ రాష్ట్రంలో మనుషులకు సోకినట్టు ఇప్పటి వరకూ రిపోర్టు కాలేదని స్పష్టం చేశారు.



వాషింగ్టన్ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# వీసాలు, సుంకాలపై ట్రంప్‌తో చర్చలు

>> పారిశ్రామికరంగానికి సంబంధించిన అంశాలపైచర్చలుజరిపారు. గతనెల 20వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను శ్వేతసౌధంలో కలుస్తున్న నాల్గవ దేశాధినేతగా ప్రధానిమోడీ నిలిచారు. ఇప్పటికే ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాము, జపాన్‌ప్రధాని షిగేరు ఇషిబా, జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లాలతో భేటీ అయిన ట్రంప్ ఇపుడు తాజాగా భారత ప్రధాని మోడీని కలుస్తున్నారు. అక్కడే ఇండో అమెరికన్ బిలియనీర్ పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిని కూడా కలిసారు.

# ప్రపంచ దేశాలపై ట్రంప్ మరిన్ని సుంకాలు!

>> ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. భారత్ పన్నుల విధానాలను వ్యవస్థలపైనా గతంలో ట్రంప్ విభేదించిన సంగతి తెలిసిందే. మెక్సికో కెనడాలపైనే ఇప్పటివరకూ 25శాతం విధించారు. మరో పది శాతం చైనా ఉత్పత్తులపై విధించారు. అయితే పొరుగుదేశాలపై ఈ సుంకాలను మార్చి ఒకటవ తేదీవరకూ వాయిదావేసారు. మెక్సికో, కెనడాలు అక్రమ వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రగ్స్ అక్రమరవాణాను కట్టడిచేస్తామని ముందుకురావడంతో ఈ సుంకాల విధింపును వాయిదావేసారు. కాగా ప్రధానిమోడీ గురువారమే అమెరికాకు చేరుకుని బ్లెయర్ పేలస్‌లో బసచేసారు. ఈరాత్రికే డోజ్ చీఫ్ ఎలాన్‌మస్క్‌తో భేటీ అవుతారు. అనంతరం అద్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తోకూడా చర్చలుజరుగుతాయి. ఈ భేటీలోనే వసల నివారణ, అక్రమ వీసాలు, భారత్‌కు వీసాల కేటాయింపులతోపాటు సుంకాల వ్యవహారం కూడా చర్చల్లో కీలక అంశాలుగా ఉంటాయని అంచనా. అంతకుముందే ప్రధానిమోడీ అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తుల్సి గబ్బర్డ్‌ను కలిసారు. ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్రచర్చలుజరిపారు. ఉగ్రవాద నిర్మూలన, నిఘా సమాచారం పరస్పర మార్పిడి ఎదురవుతున్న భద్రతా సవాళ్లపైనా చర్చించారు. అలాగే డోజ్ చీఫ్ ఎలాన్‌మస్క్‌తోపాటు జాతీయ భద్రతా సలహాదాడు మైఖేల్ వాల్జ్‌తోకూడా చర్చలుజరుపుతారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

>> సుప్రీం కోర్టులో కూడా ప్రత్యేక పిటిషన్ దాఖలు కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించిన తర్వాత మణిపూర్ పరిస్థితులపై సమగ్ర నివేదికలను కోరింది. గవర్నర్ బల్లా తన నివేదికను హోంమంత్రి అమిత్‌షాకు నివేదించిన స్వల్ప వ్యవధిలోనే మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయడం ఆపై రాష్ట్రపతి పాలన విధించడం చకచకా జరిగిపోయాయి. గడచిన రెండేళ్లుగా మైయిటీ, కుకీ తెగలమధ్య రిజర్వేషన్ల వివాదం నలుగుతోంది. మెయిటీలు తమను కూడా ఎస్టీజాబితాలోచేర్చాలని కోరుతుంటూ తమ రిజర్వేషన్‌ఫలాలు తగ్గుతాయని వారిని ఎస్టీజాబితాలోచేర్చేందుకు వీలులేదని కుకీలు వ్యతిరేకిస్తున్నారు. లోయప్రాంతం, మైదాన ప్రాంతాలుగా విడిపోయిన ఈ రెండు తెగలు ఒకరిపై ఒకరు మిలిటెంట్ దాడులుచేసుకుంటున్నారు. ఇప్పటివరకూ 300 మందికిపైగా చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మరికొన్ని వందలమంది పొరుగురాష్ట్రాలకు వలసపోయి తలదాచుకుంటున్నారు.

# తైవాన్ సహకారం

>> ఈ సందర్భంగా తైవాన్ బృందం తెలిపింది.

**మనోజ్ఞకు లోకేశ్ ఫోన్ నెంబర్**

జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎలాంటి దగ్గర దారులు ఉండవని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రినిని మెయిన్స్ 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి లోకేశ్ అభినందించారు. మనోజ్ఞ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని, ఆమె మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానంటూ మనోజ్ఞకు లోకేశ్ ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డవిజయంలో తల్లిపాత్ర ఏంటో తనకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేశ్ సత్కరించారు.

## వారం - వర్జ్యం

తేది : 14-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
కృ.విదియ రా.9.53
పుబ్బ రా.11.08
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.9.02-9.48, 2) మ.12.53-1.39
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.5.00-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. దైవదర్శనాలు.

**వృషభం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు నిదానంగా పరిష్కరించు కొంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఖర్చులు.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు చేసుకొంటారు. వాహనయోగం.

**కన్య :** సంఘంలో మంచి గుర్తింపు పొందుతారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు.

**తుల :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఖర్చులు పెరుగుతాయి.

**ధనుస్సు:** స్వంత ఆలోచనలతో ముందుకు సాగడం మంచిది. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరం. సోదరుల కలయిక.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనాలు కొనుగోలు.

**మీనం :** నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దర్శించిన డిప్యూటీ సిఎం

>>పూజలు నిర్వహించారు. ధ్యాన పీఠ సందర్శన ఆది కుంభేశ్వరాలను ప్రాంగణంలో ఉన్న మరో విశిష్ట ప్రదేశం అగస్త్య ధ్యాన పీఠ మందిరం. అమ్మవారి దర్శనానంతరం పవన్ కల్యాణ్ ప్రధాన ఆలయానికి నైరుతి దిశలో ఉన్న ఈ ధ్యానపీఠాన్ని సందర్శించారు. ఈ ప్రాంతంలో కూర్చుంటే తెలియకుండానే ధ్యాన ముద్రలోకి వెళ్లిపోతారని ధ్యాన మందిర విశిష్టతను అర్చకులు పవన్ కల్యాణ్‌కి వివరించారు.

అంతకు ముందు ఆలయ ఆస్థాన గజం మంగళంతో కలసి అర్చకులు, అదికారులు, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పవన్ కల్యాణ్‌కి స్వాగతం పలికారు. ఆలయ ఆస్థాన ఏనుగుకు అరటి పళ్లు అందించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి మురు గన్, ట్రస్ట్ బోర్డు సభ్యులు బాల సుబ్రహ్మణ్యం, శంకర రాణి, చిదంబరం తదిత రులు దర్శనానంతరం స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందించి పవన్ కల్యాణ్‌ని సత్కరించారు. ఇప్పటికి స్వామివారి అనుగ్రహం లభించింది పవన్ కల్యాణ్ నాలుగు సంవత్సరాలుగా అగస్త్య మహా ముని ఆలయం, స్వామిమలై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర క్షేత్ర దర్శనం కోసం వేచి చూస్తున్నామని, ఇప్పటికి ఆ మురుగన్ అనుగ్రహం లభించడంతో క్షేత్ర దర్శనం చేసుకోవడానికి వచ్చినట్టు ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

రాజకీయఅంశాల గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆలయాల్లో రాజకీ యాలు వద్దు అంటూ సున్నితంగా బదులిచ్చారు. బీజేపి శ్రేణుల ఘనస్వాగతం స్వామిమలై, కుంభకోణం సందర్శనకు విచ్చేసిన పవన్ కల్యాణ్ కి భారతీయ జనతా పార్టీ తమిళనాడు శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పూల మాలలు, శాలువాలతో బిజెపి నాయకులు పవన్ కల్యాణ్‌ని సత్కరించారు.

# వల్లభనేని వంశీ అరెస్టు

>> విజయవాడ పటమట పోలీసులు అక్కడికి చేరుకున్నారు. వంశీ ఉండే ఫ్లాట్‌లోకి వెళ్లి అరెస్ట్ విషయాన్ని ఆయనకు తెల్లవారుజామున ఐదున్నర గంటలకు సమాచారం ఇచ్చారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారంటూ కొద్దిసేపు పోలీసులతో ఆయన వాదనకుదిగారు. గన్నవరంకేసులో కోర్టు తనకు ముందస్తు బెయిల్ ఇచ్చిందన్న విషయాన్ని ఆయన పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

దాడి కేసులో కాదు మిమ్మల్ని ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్టు చేస్తున్నామంటూ అరెస్టు వారెంట్ చూపారు. గన్నవరం తెలుగుదేశం కార్యాలయ ఉద్యోగి సత్యవర్ధన్‌ను బెదిరించిన కేసు మీ నమోదైందని మాతో రావలంటూ వంశీకి పోలీసులు స్పష్టం చేశారు. దీంతో డ్రెస్ మార్చుకుని వస్తానని చెప్పడంతో పోలీసులు అంగీకరించారు. డ్రెస్ మార్చుకుని వస్తానన్న వంశీ చాలాసేపటివరకు బయటకు రాలేదని తెలుస్తోంది. ఈలోపు అరెస్ట్ చేసేందుకు పోలీసులు వచ్చారనే విషయాన్ని కొందరు వైఎస్సార్సీ నాయకులు, అనుచరులకు వంశీ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు గంట సేపు ఆయన బెడ్ రూమ్ నుంచి బయటకు రాలేదు. వంశీ అరెస్టు సమాచారాన్ని ఎపి పోలీసులు ముందస్తుగానే రాయదుర్గం పిఎస్‌కు సమాచారం ఇచ్చారు. వంశీపై ఉన్న కేసు వివరాలను రాయదుర్గం పోలీసులకు తెలిపారు. అనంతరం వంశీని అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. సత్యవర్ధన్ గన్నవరం టిడిపి ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్ ఇటీవల విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. ఆ తర్వాత సత్యవర్ధన్‌ను బెదిరించి, దాడులకు తెగబడ్డారని, కిడ్నాప్ చేశారని వంశీపై పోలీసులు కేసు నమోదు చేశారు. సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ వంశీపై ఫిర్యాదు చేశారు. దీంతో కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద వల్లభనేని వంశీని అరెస్టు చేశారు. వంశీపై ఐపిసి సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పటమట పీఎస్‌లో మొత్తం రెండు కేసులు నమోదయ్యాయి. సత్యవర్ధన్ సోదరుడు కిరణ్, మరో మహిళ ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదయ్యాయి. 86/2025, 84/2025 అనే నెంబర్లతో ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు. ప్రస్తుతం ఎఫ్‌ఐఆర్ నెం.86/2025తో నమోదైన కేసులో వంశీ అరెస్టు అయ్యారు.

వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా గన్నవరం టిడిపి కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీ ఎ671గా ఉన్నారు. ఆయన నేరుగా దాడి చేయనప్పటికీ ఈ ఘటన వెనుక ఆయన ప్రోద్బలం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో నిందితులుగా ఉన్న 11 మందిని అరెస్ట్ చేసి చేశారు. వీరిలో వంశీ పిఎ రాజా కూడా ఉన్నారు.

2023 ఫిబ్రవరి 20న వైసీపీ శ్రేణులు జరిపిన దాడులు, సాగించిన విధ్వంసకాండపై అప్పటి పోలీసులు నామమాత్రపు కేసు కట్టారు, అయితే ఈ కేసులపై టిడిపి శ్రేణులు అనుమానాలు వ్యక్తం చేసాయి.ఈ కేసుల్లో వంశీతో సహా నిందితులను అరెస్ట్ చేయాలని టిడిపి శ్రేణులు అప్పట్లో డిమాండ్ చేసారు.కూటమి ప్రభుత్వంరావడంతో వంశీపై కేసుల సమగ్ర దర్యాప్తు చేపట్టారు. వల్లభనేని వంశీ మరికొన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలనులో టిడిపి నాయకుడు వేములపల్లి శ్రీనివాస రావు దుకాణాలను అక్రమంగా కూల్చివేసిన కేసులో ఏ2గా ఉన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం కేసు కూడా ఉంది. గన్నవరం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబుపై దాడి కేసు, హనుమాన్ జంక్షన్‌లో నకిలీ ఇళ్ల పట్టాల కేసుల్లో వంశీ నిందితుడిగా ఉన్నారు. టిడిపి నేత కాసనేని రంగబాబుపై దాడి కేసులో ఇప్పటికే వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో వంశీ ప్రధానఅనుచరుడు ఓలుపల్లి మోహనరంగాతో పాటు మరికొందరున్నారు.

**వల్లభనేని వంశీ అరెస్ట్‌పై వైకాంగ్రెస్‌పార్టీఆగ్రహం**

కిడ్నాప్ కేసులో వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేయడంపై వైకాంగ్రెస్‌పారీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వంశీని పోలీసులు అక్రమ కేసులో అరెస్ట్ చేశారని మండిపడింది. ఎక్స్ వేదికగా వైకాంగ్రెస్‌పారీ స్పందిస్తూ.. గన్నవరం టిడిపి ఆఫీస్ పై దాడి కేసులో ముందస్తు బెయిల్ పై వంశీ ఉన్నారని తెలిపింది. కేసు పెట్టిన సత్యవర్ధన్ కూడా ఇటీవల తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని వెల్లడించింది. అయినప్పటికి మళ్లీ వంశీని టార్గెట్ చేసిన కూటమి నేతలు మరో అక్రమ కేసు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది. వంశీని ఎపి పోలీసులు అక్రమంగా తరలిస్తు న్నారని తెలిపింది. చంద్రబాబూ ఇంకెన్నాళ్లు ఈ కక్షపూరిత రాజకీయాలు? అని ప్రశ్నించింది.

# లోక్‌సభ మార్చి 10కి వాయిదా

## సెలక్ట్ కమిటీకి కొత్త ఆదాయం పన్ను బిల్లు

## ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై విపక్షాల ధ్వజం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13:** ఆర్థికశాఖ కొత్తగా రూపొందించిన కొత్త పన్ను చట్టాన్నిఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలోప్రవేశపెట్టిన తర్వాత వెనువెంటనే జెపిసికి నివేదించాలనినిర్ణయించిన సంగతి తెలిసిందే. తదనంతరం లోక్‌సభను వచ్చేనెల పదవ తేదీకి వాయిదావేస్తున్నట్లు స్పీకర్‌ఓంబిర్లా ప్రకటించారు. ఈ బిల్లు సందర్భాంగానే ఉభయసభల్లో పెద్ద ఎత్తున దుమారంలేచింది. వక్ఫ్ సవరణ బిల్లుకు సంబంధించిన జెపిసి నివేదికను కూడా పార్లమెంటులోప్రవేవపెట్టారు. ప్రతిపక్ష సభ్యులు ఈ నివేదికపై తీవ్రస్థాయిలోనిరసన వ్యక్తంచేసారు. తాము వ్యక్తంచేసిన అభ్యంతరాలను ఈ సవరణ బిల్లుపై జెపిసి నివేదికలో పొందుపరచలేదని నిరసన తెలిపారు. అంతకుముందు రాజ్యసభలో కూడా జెపిసి నివేదికపై తీవ్ర వాగ్వాదాలమధ్య నడిచింది. సభాపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే ఈ నివేదిక ప్రజాస్వామ్య వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. జెపిసి ఛైర్మన్ బిజెపి ఎంపి జగదాంబికాపాల్ ఈనివేదికను లోక్‌సభలో ప్రతిపక్షాల నిరసనల మధ్య ప్రవేశపెట్టారు. దీనితో హోంమంత్రి అమిత్‌షా విపక్ష ఆరోపణలపై స్పందించారు. విపక్షసభ్యుల అభ్యంతరాలను నివేదికలో చేర్చడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. విపక్ష సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటామని, వారి అభిప్రాయాలు కూడా ఈ నివేదికలో చేరుస్తామన్నారు. మా పార్టీతరపున విపక్ష సభ్యుల ఆందోలనను పరిగణనలోనికి తీసుకుని వారి అభిప్రాయాలను కూడా జోడిసానతమనిప్రకటించారు. ఇందుకు తమపార్టీపరంగా ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఒకసారి వాయిదాపడిన సభ మళ్లీ రెండు గంటలకు సమావేశం అయింది. ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ సభలో కొత్త ఆదాయపు పన్నుచట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ బిల్లునుకూడా విపక్షం వ్యతిరేకించింది. అంతేకాకుండా ఆర్థికమంత్రి ఈ కొత్తపన్నుబిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరారు. అదేవిధంగా ఆదానిగ్రూప్‌కు ఖావదా ఎనర్జీ ప్రాజెక్టును కేటాయించడంపై విపక్షం ధ్వజమెత్తింది. ప్రభుత్వం జాతీయ భద్రతా ప్రమాణాలను కూడా సడలించి పాకిస్థాన్ సరిహద్దుల్లో ఈప్రాజెక్ట ఆదానికి అప్పగించిందని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లు సవరణల నివేదికతోపాటు ఆర్థికబిల్లు, ఖవ్‌దా ప్రాజెక్టులపై విపక్ష నినాదాలమధ్య లోక్‌సభ మార్చి 10వ తేదీకి వాయిదావేస్తున్నట్లుప్రకటించారు.

# నాటి ట్విట్టర్‌నిషేధం కేసులో ట్రంప్‌తో మస్క్ సెటిల్‌మెంట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని కేపిటల్ హిల్స్ భవనంపై దాడినేపత్యంలో ట్రంప్‌నకు సంబంధించిన పేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్,ఎక్స్ ఒకనాటి ట్విట్టర్ ఖాతాపై విదించిన నిషేధంపైట్రంప్ కోర్టులో ప్రత్యేక దావాలు వేసిన సంగతి తెలిసిందే. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్‌తో సెటిల్మెంట్ చేసుకునేందుకు ఆసంస్థలు సిద్ధం అయ్యాయి. అందులోభాగంగా ఎక్స్ 10 మిలియన్ డాలర్లకు ట్రంప్‌తో డీల్‌కుదుర్చుకున్నట్లుప్రచారం హోరెత్తింది. అంటే భారతీయ కరెన్సీలో సుమారు 86 కోట్లుగా ఈ డీల్‌ఉంది. 2021లో క్యాపిటల్‌భవనంపై ట్రంప్ అనుచరులు దాడిచేయడంతో ఆయన ట్విటర్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఎక్స్ ఖాతాలపై నిషేధం విధించారు. తిరిగి 2023లో వాటిని పునరుద్ధరించారు. అంతకుముందు ట్రంప్ ఆయా సంస్థలపై దావావేసారు. వీటిని సెటిల్‌చేసుకునేందుకు ఆయా టెక్‌సంస్థలు ముందుకువస్తున్నాయి. మెటా సంస్థ 25 మిలియన్ డాలర్లకు సెటిల్‌మెంట్‌చేసుకున్నట్లు వార్తలువచ్చాయి. ఇదే తరహాలో ఎక్స్ అధినేత కూడా ట్రంప్‌తో డీల్‌కు సిద్ధం అయినట్లు తెలుస్తోంది అయితే ఈ డీల్‌పై రెండువైపులనుంచి ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం లేదు. ఇటీవలి ఎన్నికల్లో మస్క్ ట్రంప్‌నకు మద్దతివ్వడంతోపాటు పాలనపగ్గాలుచేపట్టిన తర్వాత ట్రంప్ ఆద్వర్యంలోని డోజ్ సంస్థకు ఛీఫ్‌గా కూడా వ్యవహరిస్తున్నారు

14-02Pg3exHMNWJQEK.qxd:14-02Pg3exHMNWJQEK.qxd 01/01/01 8:19 AM Page 1



## రూ.41 కోట్లు పలికిన ఒంగోలు జాతి గిత్త.. సిఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41 కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం చలి వేడిని తట్టుకునే శరీరత్వం చూపరులను ఆకట్టుకునే మూపురం రంకెల్లో రాజసం ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా, బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.



ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

## ఎన్నికల నియమావళిని నిష్పక్షపాతంగా అమలు చేయాలి : కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కృష్ణాగుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ ఈ నెల 27న జరుగుతుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా అమలుచేయడంలో అప్రమత్తంగా ఉండా లన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో ఎంసీసీతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీ), వీడియో సర్వైలెన్స్ టీమ్స్ (వీఎస్‌టీ), వీడియో వ్యూయింగ్ టీమ్స్ (వీవీటీ) సమావేశం జరిగింది. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు సరళితో పాటు ఫిర్యాదుల పరిష్కారం, రిపోర్టింగ్ మేనేజ్మెంట్, ఎలక్షన్ సీజర్స్ తదితరాలతో పాటు ఇకపైనా కోడ్ పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో 11 చెక్‌పోస్టుల సిబ్బంది, 24 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 11 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, ఐటీ, ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రత్యేక బృందాలు ప్రతిరోజు జిల్లాస్థాయి నోడల్ అధికారికి నిర్దేశ ఫార్మాట్లలో నివేదికలు పంపించాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులు పైనా త్వరితగతిన క్షేత్రస్థాయి బృందాలు స్పందించాల్సిన అవసరముందన్నారు. చెక్‌పోస్టుల వద్ద ఉండే స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవైపు నియమ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూనే మరోవైపు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, ఎంసీసీ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### 'కల్తీ' నెయ్యి పాపం ఇక ఎవరి మెడకో!

**తిరుమల,పిబ్రవరి 13 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పవిత్రమైన లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యిని సరఫరా చేశారని తేల్చిన సిఐఐ సిట్ అధికారులు మరింత లోతుగా దర్యాప్తుకు చీప్ ఈవారంలో తిరుమలకు వస్తున్నారు. ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు క్షేత్రస్థాయిలో కీలక విచారణ చేపట్టి లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై సూత్రధారులు నలుగురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించిన విషయం విదితమే. వీరిని సిబిఐ కస్టడీకి తీసుకునేందుకు సిద్ధమైంది. గత టిటిడి ధర్మకర్తలమండళ్ళు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపధ్యంలో వారందరినీ పిలిచి సమగ్ర దర్యాప్తు చేయనున్నారనేది గుప్పుమంటోంది. ఇదే జరిగితే అరెస్టుల వరకు కూడా సిబిఐ వెనుకంజ వేయదనేది హాట్‌టాఫిక్‌గా మారింది. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది తేల్చిన సిబిఐ. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు చెలరేగాయి. లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించి నప్పటినుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఈ అనుమానాల్లో ఉన్న వివరాలను రాబడుతున్నారు. కీలకంగా మారిన ఈ కేసులో నేడు ఎలాంటి మార్పు ఉండబోతోందనేది గుబులురేకెత్తిస్తోంది.

### వెంకన్న ఆశీస్సులందుకున్నాం - తండేల్ చిత్ర బృందం



**తిరుమల,పిబ్రవరి 13 ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని తండేల్ చిత్రం బృందం తెలిపింది. గురువారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు ఈ చిత్ర బృందం చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. అందరి ప్రేక్షకుల ఆదరణతో విజయవంతమైందన్నారు.

## బిజెపిని తిరుపతిలో అగ్రస్థానంలో నిలబెడతాం

### - స్మార్ట్ సిటీకి రూ.2700కోట్లు - ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్‌కు రూ.500కోట్లు

### తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్



తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో బిజెపి పార్టీని అగ్రస్థానంలోని లబెడుతామని బిజెపి పార్టీ తిరుపతి జిల్లా నూతన అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక సరస్వతీ ఆడిటోరియంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మండల, కార్యకర్తల సమావేశానికి విచ్చేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన సామంచి శ్రీనివాస్‌కు రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ ఘనస్వాగతం పలికారు. సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్‌కుమార్‌తో పాటు మాజీ అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ.ఉమ, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా తొలిసారి శ్రీకాళహస్తికి విచ్చేసిన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి పార్టీ ఒప్రత్యామ్నాయ పార్టీగా బలీయమైన రాజకీయశక్తిగా మారుతోందన్నారు. పార్టీలో ఏకమిటీ సభ్యులను నియమించాలన్నా బూత్ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీ వరకు ఎన్నికలు ఉంటాయన్నారు. ఈనెల 18వ తేదీన తిరుపతిలో జరిగే చక్రీ హోటల్‌నందు నిర్వహించే మండల అధ్యక్షులు సమావేశానికి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ విచ్చేస్తున్నారని ఈసమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. గడచిన ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యిందని, ప్రజల ఆస్తులను దోచుకునే పరిస్థితి చోటుచేసుకుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వస్తోందన్నారు. తిరుపతి జిల్లాలో వేలకోట్లు ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని స్మార్ట్‌సిటీకి రూ.2,700కోట్లు, ప్రపంచ స్థాయి రైల్వేస్టేషన్ కోసం రూ.500కోట్లు నిధులు వెచ్చిస్తోందన్నారు. రేణిగుంట నుంచి నాయుడుపేట వరకు 57కి.మీ రోడ్డుకు రూ.2,757కోట్లు నిధులు వెచ్చిండంతో పాటు, తిరుపతి విమానాశ్రయం నుంచి కడప వరకు నాలుగు లైన్ల రోడ్డు కోసం రూ.3,300 కోట్లుతో పనులు చేపడుతున్నామన్నారు. చెన్నై బెంగుళూరు కారిడార్(క్రిస్) సిటీ ఏర్పాటుతో కొత్త ప్రాంతాల నుంచి ఆరోగ్య సంబందమైన ఉత్పత్తులు పరిశ్రమలు వస్తాయని దీంతో 6లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. బిజెపి పార్టీని విస్తరించి బలోపేతం చేయడమే తన లక్ష్యమన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ స్థితి గతులను తెలుసుకుని నివేదికను సంఘటన మంత్రి మధుకర్‌కు అందిస్తామన్నారు.



## కువైట్ నుంచి తిరుపతికి నేరుగా విమాన సర్వీసులు

### అంబాసిడర్‌తో ఎంపిలు రఘునాథరెడ్డి, గురుమూర్తి

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఓపెన్ స్కై పాలసీ కింద ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి నేరుగా కువైట్ నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపాలని ఎంపీలు మేడా రఘునాథరెడ్డి గురుమూర్తిలు గురువారం కువైట్ అంబాసిడర్ ను కలిసి మెమొరాండం అందజేశారు. ఢిల్లీలోని కువైట్ రాయబార కార్యాలయంలో వైసిపి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి లు కువైట్ అంబాసిడర్ మెషల్ ముస్తఫా అల్ షేమాలితో భేటీ అయ్యారు. వేలాదిమంది గల్ఫ్ దేశాలకు ముఖ్యంగా కువైట్ కు జీవనోపాధి కోసం వెళ్లి ఉన్నారని వివరించారు. కువైట్ నుంచి వారు వచ్చేందుకు చెన్నైకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అందుకే రాయలసీమ ప్రాంత వలస కార్మికుల కోసం తిరుపతికి కువైట్ నుంచి సర్వీసులను నడపాలని కోరారు. దీనివల్ల ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఇబ్బందులు కూడా తప్పుతాయని వివరించారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న సర్వేలు

### - అనర్హులకు ఇక మంగళం

**సచివాలయం,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇప్పటికే వేలమంది అనర్హులను పెన్షన్లు,ఇళ్ళ స్థలాలు గత ప్రభుత్వంలో పొంది ఉన్నారు. అలాంటి వారిని గుర్తించి వారిని అనర్హులుగా చేసి అరుహ్లైన వారందరికీ లబ్ధి కలిగించే పనిలో అధికారులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలలు అందేలా చేయడానికి కట్టుబడి ఉందని,సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళా ్యణ్ తొలి నుండి చెబుతున్నారు. గతంలో వైకాపా ప్రభు త్వం వాలంటీర్ల ద్వారా ఇష్టానుసారంగా పెన్షన్లు,ఇళ్ళ స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే, దీనితో కూటమి ప్రభుత్వం నిష్పక్ష పాతంగా సర్వే జరిపించి ఎంత భారమైన అందరికి ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామ సచివాలయంలో వివరాలు తెలిపినా విచారణ జరిపి పెన్షన్లు,ఇళ్ళ స్థలాన్నీ ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామంలో 60గజాలు, స్థలం కేటాయించిన విషయం తెల్పిందే అయితే కూటమి ప్రభుత్వం గ్రామాల్లో 150గజాల స్థలం,పట్టణాల్లో 100గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతోచాల మంది లబ్దిదారులు గతంలో పొందిన స్థలంలో ఇళ్ళు కట్టేందుకు నిరాకరించారు. మరి ముఖ్యంగా స్థలాల సేకరణ కూడా రెవెన్యూ అధికారులకు తలనొప్పిగా మారింది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా పొలాల ధరలు పెరగడంతో రైతులు పొలాలు ఇవ్వడం లేదు. ఈ సందర్భంలో ప్రభుత్వ అధికారులు ఎలా ముందుకు వెళ్తారో ప్రభుత్వహామీ ఎలాసాధ్యం అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## విశాఖ రైల్వే జోన్‌ను స్వాగతిస్తున్నాం

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్



డిఆర్ఎం గుప్తాకు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త** విశాఖ రైల్వే జోన్‌ను స్వాగతిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ తెలిపారు. ఈ మేరకు ఆయన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ద్వారా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రం అందచేశారు. రైల్వే శాఖ విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న విశాఖ సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఆదాయం కోల్పోకుండా,ఆదాయం పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజోన్ పరిధిని ఆదాయం అధికంగా ఉన్న రైల్వే లైన్లను కొంతభాగం తూర్పు కోస్తా రైల్వే జోన్ కేంద్రంగా న్న జోన్‌కు కిరణ్ డోల్ రైల్వే లైనును,దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు,గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూర్ ఔటర్ వరకు సికింద్రాబాద్ జోనులో కలపడం వల్ల కొత్తగా ఏర్పడిన విశాఖపట్నం సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పెద్దఎత్తున ఆదాయం కోల్పోతోందన్నారు. కిరణ్ డోల్ రైల్వే లైన్ నందు ఇనుప ఖనిజం గనులు ఉన్నాయన్నారు. ప్రతిరోజు వంద నుండి 200వరకు గూడ్స్ రైళ్ల ద్వారా రవాణా జరుగుతుండటం వల్ల భువనేశ్వర్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌కు పెద్దఎత్తున ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాయచూర్ వాడి సెక్షన్‌లోని ఆర్‌టిపిఎస్ విద్యుత్ కేంద్రం ఉందన్నారు. ఇక్కడి నుండి ప్రతిరోజు 50నుండి వందవరకు గూడ్స్ రైళ్ల రవాణా జరుగుతోందన్నారు. ఈ ఆదాయాన్ని కూడా కోల్పోయి,సికింద్రాబాద్ రైల్వే జోన్‌లో కలిపే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ రెండు కోల్పోవడం వల్ల విశాఖపట్నం రైల్వే జోన్ ఆదాయం పూర్తిగా తగ్గిపోతోందన్నారు. భవిష్యత్తులో ఆదాయం లేని రైల్వే జోన్ ఎందుకనే ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి అని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కిరణ్ డోల్ రైల్వే లైను కలపాలన్నారు. గతంలో చిత్తాపూర్ వరకు ఉన్న రైల్వే లైన్‌ను గుంతకల్లు రైల్వే డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వీటితో పాటు పురాతనమైన గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రమైన రైల్వే స్టేషన్ నందు ఇంతవరకు 24బోగీలు నిలపగలిగే సామర్థ్యం కలిగిన పిట్ లైను లేకపోవడం శోచనీయమన్నారు. రైల్వే కోచింగ్ డిపోలు,రైల్వే పిట్ లైన్లు విజయవాడ డివిజన్‌లో విజయవాడ,కాకినాడ,నరసాపూర్,మచిలీపట్నంలలో ఉండగా గుంతకల్లు డివిజన్‌లో కేవలం ఒక్క తిరుపతిలో మాత్రం కోచింగ్ డిపో,పిట్ లైన్ ఉందన్నారు. గుంతకల్లు స్టేషన్‌లో కూడా యుద్ద ప్రాతిపదికన 24బోగీలు నిలిపే పిట్లైన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా సమయంలో రద్దు చేసిన గుంతకల్లు-బళ్లారి ప్యాసింజర్ రైలును పునరుద్ధించాలన్నారు.

## ఇంద్రకీలాద్రిలో లీజు ముగిసిన హోటల్ తొలగింపు



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 13, ప్రభాత'వార్త':** దుర్గమ్మవారి ఆలయానికి వచ్చే దారిలో కనకదుర్గానగర్‌నందు లీజు ముగిసిన హోటల్‌ను ఆలయ ఇఓ కె రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు గురువారం తొలగించారు. అనంతరం సదరు స్థలాన్ని శుభ్రం చేయించి భక్తుల రాకపోకలకనువుగా తీర్చిదిద్దారు. - ఈనెల 16న సంకటహర చతుర్థి హోమం: ఈనెల 16వ తేదీ సంకష్ట హర చతుర్థి హోమం నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. సకల విఘ్నాలకు అధిపతి శ్రీ విఘ్నేశ్వరుని ఆరాధించడం వల్ల సకల జయం కలుగుతుందని ప్రతీతి అయినందున ఈ సంకష్టహర చతుర్థి హోమం లో పాల్గొన దలచిన భక్తులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కనకదుర్గమ్మ.ఓఆర్‌జి. లేదా హెచ్‌టిటిపిడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎపిటెంపుల్స్.ఎపి.జిఓవి.ఇన్ నందు, వాట్సాప్ 9552300009 ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు.

## వంశీని నెలరోజుల్లోనే లోపల వేయించేవాళ్లం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పులపై తప్పులు చేస్తూ చివరి వల్లభనేని వంశీ పోలీసులకు చిక్కారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో చేసిన తప్పు నుంచి తప్పించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరో నేరానికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక నాయకుడు క్యాసినో పెట్టి నోరుంది కదా అని బూతులు తిట్టాడు. మరో నాయకుడు కట్టుకున్న భార్యనే బియ్యం స్కామ్‌లో ఇరికించాడు. ఇంకో నాయకుడు పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడు. ఈ చర్యలన్నింటినీ ఉపేక్షించాలా? కక్షపూరితంగా చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అందరినీ లోపల వేయించేవాళ్లం అని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. వల్లభనేని వంశీ పాపాలపుట్ట బద్దలైందని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. ఫిర్యాదు దారుడినే కిడ్నాప్ చేసి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని ఆరోపించారు. వందల కోట్ల దోపిడీకి ఆయన పాల్పడ్డారన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో మాట్లాడారో బయటపెట్టాలని దేవినేని డిమాండ్ చేశారు. తల్లిపాలు తాగి రొమ్మును గుద్దిన క్రూరమృగం వల్లభనేని వంశీ అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. వంశీ మాట్లాడిన భాష, చేసిన నేరాలు, అక్రమాలు, దౌర్జన్యాలపై సిట్‌తో దర్యాప్తు చేయించాలన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

### - సమీక్ష సమావేశంలో సీనియర్ డిసిఎం మనోజ్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రతిఒక్కరు అంకిత భావంతో కృషి చేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎన్ మనోజ్ కోరారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిసిఎం శ్రీకాంత్‌రెడ్డి,ఎసిఎం ధనుంజయ కమార్ సింగ్‌లతో కలిసి చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు,సీనియర్ సబార్డినేట్లు, సీనియర్ డిసిఎం కార్యాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై కార్యచరణ ప్రణాళిక కోచిర్ ఎర్నింగ్స్,ఫ్రైట్ ఎర్నింగ్స్,ఔట్ స్టాండింగ్ బకాయిలను రాబట్టడంతో పాటు మెరుగైన ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. రానున్న వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను,ప్రయాణికులకు,దివ్యంగాజన ప్రయాణికుల సౌకర్యాలను,రానున్న రోజుల్లో పెరుగుతున్న రైలు సర్వీసులకు బోగీల డిమాండ్‌ను తగ్గించేందుకు ప్రతిఒక్కరు నిర్మాణాత్మక విధానంతో ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలని కోరారు.

## ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా కర్ణాటక, రన్నరప్‌గా కేరళ జట్లు

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్ ఛాంపియన్ గా కర్ణాటక, రన్నర్ గా కేరళ జట్లు నిలిచాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 నుండి 13 వరకు గడిచిన నాలుగు రోజులుగా మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ రాష్ట్రాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. టోర్నమెంట్ ఆద్యంతం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కర్ణాటక జట్టు అంతిమంగా ఛాంపియన్ గా నిలిచింది. కర్ణాటక టీం బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లో రాణించి సమిష్టి కృషితో విజేతగా నిలిచింది. నాలుగో రోజు గురువారం ఉదయం 9.30 గం.లకు ప్రారంభమైన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఫైనల్ మ్యాచ్ కర్ణాటక, కేరళ జట్ల మధ్య జరిగింది. మొదటిగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 190 రన్స్ చేసింది. కర్ణాటక బ్యాట్స్ మెన్ అర్జున్ హుయసాల 194.12 స్ట్రైక్ రేట్ తో కేవలం 49 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్ లు కొట్టి 99 రన్స్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు. 1 పరుగు తేడాతో సెంచరీ చేసే అదృష్టం కోల్పోయారు. టోర్నమెంట్ లో ఒక మ్యాచ్ లో అత్యధిక రన్స్ చేసిన బ్యాట్స్ మెన్ గా అర్జున్ హుయసాల టాప్ స్కోరర్ గా నిలిచారు. శరత్ బి.ఆర్ 12 బంతుల్లో 31 పరుగులు వేగంగా చేసి జట్టు స్కోర్ పెరిగేందుకు కృషి చేశారు. చివర్లో నికిన్ జోస్ వేగంగా ఆడే ప్రయత్నం చేసి చక్కని షాట్లతో ప్రేక్షకులను అలరించారు. కర్ణాటక జట్టు స్కోర్ 200కు పైగా చేరుతుందని అనుకున్నప్పటికీ వెంటవెంటనే వికెట్లు పడటంతో స్కోర్ బోర్డు చివర్లో నెమ్మదిగా కదిలింది. కేరళ బౌలర్లలో అంకిత్ మిశ్రా 4 ఓవర్లు వేసి 30 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టారు. ఎస్. మిథున్ 4 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేరళ టీం నిర్దేశిత 20 ఓవర్లలో 162 పరుగులు చేసి 10 వికెట్లు కోల్పోయింది. కేరళ బ్యాట్స్ మెన్ మణుకృష్ణన్ 23 బంతుల్లో 42 పరుగులు చేయగా, శ్యామ్సన్ 20 బంతుల్లో 30 పరుగులు, ఎండీ షహబాజ్ హుస్సేన్ 19 బంతుల్లో 26 పరుగులు చేసి జట్టును గెలిపించే ప్రయత్నం చేశారు. కానీ కర్ణాటక బౌలర్ ఆదిత్య 4 ఓవర్లలో కేవలం 18 పరుగులే ఇచ్చి కీలకమైన 3 వికెట్లు పడగొట్టారు. నికిన్ బోస్ అటు బ్యాటింగ్ లోనూ రాణించడమే గాకుండా బౌలింగ్ లోనూ 4 ఓవర్లు వేసి 37 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టారు. మరొక బౌలర్ జై 3 ఓవర్లు వేసి 21 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టి కర్ణాటక జట్టు ఛాంపియన్ గా నిలవడంతో తమదైన పాత్ర పోషించారు. టోర్నమెంట్ లో ఇప్పటివరకు కేరళ జట్టుపై జరిగిన ప్రతి మ్యాచ్ లో కర్ణాటకనే పైచేయిగా నిలవడం విశేషం.. టోర్నమెంట్ ఆంధ్రా తెలంగాణ, తమిళనాడు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ల్లో కేరళ నెగ్గింది. కానీ ఫైనల్ లో మెరుగైన ఆటతీరును కనబర్చినప్పటికీ ఓటమిపాలైంది. అనంతరం జరిగిన మ్యాచ్ ల్లో కర్ణాటక జట్టు, ఆంధ్రాతెలంగాణ జట్లపై పై తమిళనాడు టీం విజయం సాధించినప్పటికీ సెమీఫైనల్ లో ఓడిపోయింది.. ఆంధ్రా తెలంగాణ టీం మంచి ఆటతీరును కనబర్చినప్పటికీ గెలుపు రుచి చూడకపోవడం బాధాకరం. కానీ మంచి ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకోంది. కర్ణాటక, కేరళ జట్ల మధ్య జరిగిన ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ టోర్నమెంట్2025 ఫైనల్ మ్యాచ్, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించి వారి చేతుల మీదుగా టోర్నమెంట్ విజేతగా నిలిచిన కర్ణాటక జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేసారు. టోర్నమెంట్ లో 9 వికెట్లు తీసి బెస్ట్ బౌలర్ గా కేరళకు చెందిన అంకిత్ మిశ్రా నిలవగా తమిళనాడు కు చెందిన వేదాంత్ భరద్వాజ్ బెస్ట్ బ్యాట్స్ మెన్ గా నిలిచారు. బెస్ట్ ప్లేయర్ గా కర్ణాటక కెప్టెన్ జె.సుచిత్ నిలిచారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఆసక్తిగా మ్యాచ్ జరిగిందని తెలిపారు.

## కోనసీమ ప్రభ్ల తీర్థాన్ని రాష్ట్రోత్సవంగా ప్రకటించాలి

### ముఖ్యమంత్రిని కోరిన సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి



**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్తప్రతి నిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొదపాటి బుధవారం సచివాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కలిసి కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్రోత్స వంగా ప్రకటిం చాలని అభ్య ర్థించారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మహోత్సవం ప్రతీ ఏటా 4 లక్షల మందికి పైగా భక్తులను ఆకర్షిస్తూ, కోనసీమ ప్రాంతపు సంప్రదా యాలకు, ప్రజా సంస్క ృతికి ప్రతిబింబంగా నిలుస్తోందని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు మరియు భారత ప్రభుత్వ సంస్క ృతి మంత్రిత్వ శాఖ కూడా ఈ ఉత్సవాన్ని ప్రశంసించారని తేజస్వి పొదపాటి తెలిపారు. ఈ ప్రతిపాదనను ఇప్పటికే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గారికి సమర్పించామని వారు ఈ విషయంలో సానుకూలంగా స్పందించారని, కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆయన పూర్తి అంకితభావంతో ఉన్నారని ఆమె తెలియజేసారు .కోనసీమ ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇవ్వడం వల్ల తెలుగు సంస్క ృతి పునరుద్ధరించబడటమే కాకుండా, స్థానికంగా ఘనంగా జరుపుకునే సంప్రదాయాలకు మరింత గౌరవం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు అని తేజస్వి పొదపాటి తెలిపారు.

వార్త

మానవుడన్నాక ఏవో గుణదోషాలుండడం సహజమే! ఏదో ఆవేశం వల్ల కటువుగా మాట్లాడినంత మాత్రాన అతడి స్వభావం అంతేకాబోలు అనుకోరాదు.

-శరత్‌చంద్ర

# అవి అనుచితాలేనా?

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు తప్పవు. ఎన్నికలంటే జయాపజయాల చక్రబంధంలో చిక్కుకుని విజయం కోసం ప్రతి రాజకీయ పార్టీ ఓటర్లను ఆకర్షించడం కోసం ప్రలోభాల ఎరగా ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేస్తాయి. ఆనక నెగ్గితే వాటన్నిటినీ అమలు చేస్తాయి. ఎన్నికల సమయంలో గృహోపకరణాలు, వస్త్రదానాలు, నగదు పంపిణీలు సర్వసామాన్యం. తమ అభ్యర్థుల గెలుపుకోసం వారిపై తాయిలాల వల విసరడం వంటి ప్రలోభాల ఎరవేస్తారు. ఎన్నికలొచ్చినప్పుడు ఉచితాలు తీసుకుంటే తప్పేమీ లేదనే భావనతో వాటిని తీసుకోవడం కూడా పద్ధతేననే ధోరణిలో ప్రజల మనస్తత్వం సాగిపోతున్న రోజులివి. కాగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇలాంటి 'ఉచితాలపై' బుధవారం అసహనం వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో ఆయాచిత లబ్ధి సమకూర్చినా, అధికారంలోకి వచ్చాక ఉచితాలంటూ ప్రజలకు గంపగుత్తగా పంపిణీ చేసినా అవన్నీ ప్రజల్ని పనిపాటలకు దూరం చేయడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన ఒక పిటీషన్‌ను మంగళవారం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌లు విచారణ సందర్భంగా ఉదహరించిన విషయాలివి. కాగా ఉచితాలు ఏ రూపంలో అందించినా వాటి స్వీకర్తల భవిష్యత్‌ను నాశనం చేయడమేనని వారిని పరాన్నజీవులుగా మారుస్తున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. సమాజ ప్రగతిలో ప్రజాభాగస్వామ్యాన్ని ఆశించడానికి బదులు ఉచితాలతో వారిని సోమరులుగా తయారు చేయడంసబబుకాదని ధర్మాసనం అభిప్రాయం. ఎన్నికల నాటి ప్రలోభాలు ఓటర్లకు 'ఎర'గానే భావించాలి కాదనలేం. కాగా ఉచిత పథకాలకన్నా ఆయా వర్గాలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలు కల్పించవచ్చు కదా! అప్పుడేవారు దేశాభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములుగా మారతారనేది ధర్మాసనం వ్యాఖ్య. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రయోగత్మాకంగా చేపట్టిన ఎన్నోపథకాలకోసం ప్రజలు ఎదురుచూడటమే వారికి సరిపోతుంది. వారువేరే ఏ పనీ చేసుకోకుండా ఉచిత లబ్ధికిఅలవాటు పడిపోతు న్నారని వ్యాఖ్యానించారు. పనిదొరికితే పని చేయనివారెవరూ ఉండరనీ సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనకు జస్టిస్ గవాయ్ తిప్పికొట్టారు. మహారాష్ట్రలో ఉచితాల కారణంగా రైతుకూలీలు దొరకడం లేదు. దీనిని గురించి తెలుసుకొమ్మని సున్నితంగా వివరించారు.ప్రజల్ని ప్రధాన జీవనస్రవంతిలోకి తీసుకొచ్చే ప్రత్యామ్నాయాల కోసం ఆలోచించకుండా ప్రభుత్వ ఖజానా నుంచి ఉచిత లబ్ధి పొందొచ్చుననే ఆలోచన వారిలో రేకెత్తించరాదన్నది నిజమే. ఈ సందర్భంగా పేదలకోసం ప్రభుత్వాలు అసలేమీ చేయడం లేదనే వాదనకూడా మంచిది కాదన్నారు. కష్టపడకుండా వచ్చే పథకాల కోసం ఎదురుచూస్తూ సామాన్య ప్రజానీకం పనిచేయడానికి ఇష్టపడడం లేదని మరోవ్యాఖ్య.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను మహా రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించిన 'లాడ్లీ బెహన్' పథకాన్ని గుర్తుచేస్తూ ఆసందర్భంలో వ్యవసాయ పనులకు కూలీలు లభించని పరిస్థితులను తాను తెలుసుకున్నానని జస్టిస్ గవాయ్ వివరించారు. దేశవ్యాప్తంగా జరు గుతున్నదిదే కనుక సుప్రీంకోర్టు విస్తృతంగా చర్చించింది. ఇంకాలోతుగా విషయ పరిశీలన చేసేందుకు నీతి ఆయోగ్, ఆర్థికసంఘం, లాకమిషన్, ఆర్బీఐతోపాటుపాలక ప్రతిపక్షాలు, ఇతర సామాజిక సంస్థల్లోని వ్యక్తులు సభ్యులుగా ఉండాలి.అంతేకాదు ఉచితాల కట్టడికి ప్రత్యేక కమిటీలుండాలి. ఉచితాలనేవి పేదరిక నిర్మూలనకు ఏమాత్రం సహకరించవని, ప్రజల ఆర్థికపరిస్థితులను ఏమాత్రం మెరు గుపరచలేవని స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలవేళ పోటీలో ఉన్న అభ్యర్థులనుండి నగదు, వివిధర కాలైన కుక్కర్లు, గ్యాస్ స్టౌవ్‌లువంటి గృహోపకరణ వస్తువులను తీసుకుంటున్నారంటే తమకు తాత్కాలిక లబ్ధి, సౌకర్యం దొరికినా వాటికి ఆశపడినతీరు,ఆశపెట్టిన తీరునుగమనిస్తే ఓట్లు కొనుగోలు జరిగినట్లే భావించాలి. ఇలాంటి ప్రక్రియలో అనుచిత లబ్ధిపొందితే భవిష్యత్ సౌకర్యాలను బలి పెట్టినట్లే అవుతుంది. గెలిచిన ప్రజాప్రతినిధిని ఏవిషయంలోనూ నిలదీసే పరిస్థితి కానరాదు. ప్రశ్నించేతత్వాన్ని వదిలేయ వలసివస్తుంది. అంటే పరోక్షంగా వారినుంచి లంచంతీసు కున్నట్లే అవుతుంది.కనుక వారుకూడా తాను ఓట్లు కొను క్కున్నప్పుడు ఎవరికీ జవాబివ్వక్కర్లేదన్న ధీమాను వారికి కల్పించినవారవుతాము. ఇక ప్రభుత్వాల సంగతి వస్తేమనం కట్టేపన్నులనే మరోరూపంలో మనకు ఇస్తున్నారు. వారు ప్రభుత్వం తరపున ఇచ్చేదంతామనదే. అందుకే మనకొచ్చే సదుపాయాలను మనమే వదులుకున్నట్లు భావించాల్సి వస్తుంది.ఇప్పుడున్నదిప్రజాస్వామ్యా? ధనస్వామ్యమా? అని ప్రశ్నించుకుంటే మనకళ్లెదుట అనుభవాలను క్రోడీ కరించుకోగలిగితే ఆ రెండూనుఅని చెప్పుకోవాల్సి న పరిస్థితి. తాత్కాలికంగానైనా ఉచితాలు తమ కడుపు నింపుతున్నాయన్న భావనలో ఉన్ననిరుపేదలకు అన్నార్తులకు సుప్రీం వ్యాఖ్య కాస్తంతకష్టమే. ఎన్నికలో ధన ప్రవాహం, మద్యం వినియోగం సర్వసాధారణమైన రోజుల్లో కొనసాగింపుగా రాజకీయ పార్టీలు ఉచితపథ కాలు, నగదుబదిలీ పథకాలు ప్రచారంలోకివచ్చాయి. దాదాపు అన్నిరాష్ట్రాల్లో అమలవుతున్నాయి కూడా. ఇప్పుడు ఉన్నట్టుండి అలాంటి ప్రలోభాలను మార్చేస్తే భరించలేని పరిస్థితులున్నాయి. ప్రభుత్వాలు ఒకలా తలిస్తే, ప్రజలు మరోలా తలచి ధర్మాసనాలు మరోతలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిదికాదేమో! వీటిపైన సమగ్ర విధానాలను రూపకల్పన చేయడానికి ప్రత్యేక అధ్యయనం అవసరం.

పని చేయడానికి అలవాటైతే ఆ తరువాత అది లేకుండా ఉండడం కష్టమవుతుంది. ఈ ప్రపంచంలో ప్రతి విషయం పనిమీదే ఆధారపడి ఉంటుంది.



థామస్ ఫుల్లర్

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.



కోల్టన్

## ప్రజావాక్కు



### నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

వేసవిముంచుకొస్తున్న వేళనీటి సంరక్షణ చర్యలు అత్యవసరం అయితే ఆ చర్యలు ప్రస్తుత అవసరాలను తీర్చుకోవడంతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాగాల్సిన అవసరం ఉంది. అవుతే ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పార్కులేషన్ టాంక్స్ నిర్మాణం పైన గ్రామీణ అబివృద్ధి శాఖ అధికారులు దృష్టి సారించాలి. ఇకపోతే రైతులకు కూడా భూగర్భ జలం పెరగడంతోపాటు పశు పక్షాదులకు దాహం తీరే అవకాశం ఉంటుంది. దానివల్ల వేసవిలో కూలీలకు పని దొరకడంతోపాటు ఇంకా నీరు భూమిలోకి ఇంకి జల మట్టం పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

### బిల్లుల బకాయిల మాటేమిటి?

చంద్రబాబు హామీలు అమలు చేయడం లేదని, ఆయన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు జగన్ మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చారు! అయితే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి అక్కడ ప్రభుత్వాన్ని నిలదీయకుండా నేతలకు ఉచిత సలహా ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. అసలు జగన్ మోహన్ రెడ్డి పోతూపోతూ అక్షరాలా ఒక లక్షా ముప్పై ఆరువేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టి పోయారు! ఆ విషయం పై ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలి?ఉనికి కాపాడుకోవడానికి ఇటువంటి చౌకబారు ఎత్తుగడలు పని చేయవు. ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారు.జగన్ మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్ళకపోవడం పిరికిపంద చేష్టగా ప్రజలు భావిస్తున్నారు.

- జి.ఆర్. కృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీఎస్టీల సంక్షేమం కోసం వారి హక్కులు చట్టాలు అమలుకోసం 1989 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుచేయడం జరిగింది. భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం కొన్ని నిబంధనలను రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, చిన్నరాష్ట్రాల ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు కొన్ని నిబంధనలను రూపొందించడం జరిగింది. ఈ చట్టాలపై తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని వేల గ్రామపంచాయతీలలోని ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీల లో ప్రజలకు అవగాహన కల్పించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెండింగ్ కేసుల మాటేమిటి?

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైళ్ళను వేగవంతంగా పరిష్కరించాలని మంత్రులను, అధికారులను పదే పదే ఆదేశిస్తున్నారు. అంతే ముఖ్యమైన పెండింగ్ కేసులు మాత్రం పట్టించుకోవడం లేదు? నిజానికి ఇటీవలి కాలంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని అరెస్టుచేసినా వారిపై పదుల సంఖ్యలో ఏళ్ల తరబడి విచారణకు రానికేసులు బహిర్గతం అవుతున్నాయి. వేలకోట్ల రూపాయలు దోచుకున్న ప్రజాప్రతినిధుల కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికినోచుకోవడంలేదు? ఈ విషయం ముఖ్యమంత్రి గారికి తెలియదా? వీటి సత్వర పరిష్కారానికి మన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఎందుకు అడగటం లేదు? అభివృద్ధి ఫలాలు కొంతమంది నేతలు దోచుకుంటే ఇక ఆ అభివృద్ధి వలన ప్రజలకు ఒరిగిందేముంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పుస్తకాలు చదవండి

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు కరెంట్ అఫైర్స్ కొరకు తెలుగు దినపత్రికలు, ద హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, టైమ్స్ ఆఫ్ఇండియా వంటి ఆంగ్లదినపత్రికలు చదవాలి. వియోన్, డిడి ఇండియా, రాజ్యసభ టివి వంటి ఆంగ్ల న్యూస్ చానల్స్ చూడాలి ఇండో లోగస్, యోజన, ఫైన్ ఇండియా మాసపత్రికలు చదవండి.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు పుణ్యస్నానాలు ఆచరించి తమ టెంపో కారులో తిరిగి వస్తున్న తెలంగాణాకు చెందిన తెలుగు వారు జబల్ పూర్ దగ్గర నిర్లక్ష్యంగా వేగంగా ఎదురు వస్తున్న లారీ బలంగా ఢీకొనడంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.భగవద్దర్శనానికి వెడుతున్నప్పుడు తిరిగి వస్తున్నప్పుడు భక్తుల వాహనాలు ప్రమాదాలకు గురై మరణాలు సంభవిస్తున్నాయి.తొక్కిసలాటలో చనిపోయిన వారెంతమందో గతంలో, ఇప్పుడు కుంభమేళాలో కూడా చూసాం. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి ప్రమాదాలు తప్పటంలేదు. భగవంతుడు తనభక్తులకు రక్షణఎందుకు కల్పించడంలేదు? తనను నమ్మిన వారిని ఎల్లప్పుడు కాపాడతానని కదా భగవద్గీత సాక్షిగా వాగ్దానం చేసాడు. భక్తిలో లోపం ఉందా? మునులు, మహర్షులు కూడా అర్థం చేసుకొనివే దైవలీలలు. ఏది ఏమ యినప్పటికి మన జాగ్రత్తలు మనం తీసుకోవాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# ఉద్యోగ కల్పనకు ఏదీ ప్రాధాన్యత?

**మన జనాభా ఆర్థికవ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసుఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశ జనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందు వలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు.**

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రస్తుత 2025 బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచినందున కోటిమంది లబ్ధి పొంది వారి వినియోగ స్థాయి పెరిగి పెట్టుబడుల అవసరం ఏర్పడి ఉద్యోగ కల్పన జరిగి ఆదాయాలు పెరిగి తిరిగి పెట్టుబడులకు గిరాకీ ఏర్పడుతుందని భావించినారు. 7లక్షల కోట్లు కార్పొరేటర్లకు రాయితీలు కూడా ఇచ్చారు. 2024 బడ్జెట్లో రెండు లక్షల కోట్లతో ఉద్యోగ కల్పన కోసం ప్రోత్సాహకంగా కంపెనీలకు రాయితీలు కేటాయించగా వివిధ కంపెనీలలో ఉన్న 1.27 లక్షల అవకాశాలకు 6.21లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఇంతటి నిరుద్యోగంతో వికసిత్ భారత్ సాధ్యమేనా? ప్రజలచే ఎన్నుకున్న మన పాలకులు ప్రజల క్షేమం కోసం ప్రభుత్వ రంగసంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పన కల్పిస్తే అప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. అయితే పాలకులు మేము పాలించే వాళ్లమే కానీ పెట్టుబడిదారుల్లాగా పెట్టుబడులు పెట్టలేమంటారు.అంతేకాకుండా పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనిగంటలు పెంచి దేశాన్ని అభివృద్ధి చేస్తామని వారి వాదన.యువజనలు సుదీర్ఘ గంటల పాటు చేసే ఉత్పాదక కృషి ఒక వర్తమాన దేశాన్ని ధనిక దేశంగా మారుస్తుందని యువతరం మనసుల్లో నాటుకునేందుకే వారానికి 70 లేదా 90గంటల పాటు పనిచేయాలని నారాయణమూర్తి సుబ్రహ్మణ్యం చెప్పారు. వారి ఆ వ్యాఖ్యలు నేటి యువతరాన్ని జాతి నిర్మాణానికి పురిగొలిపే పిలుపులు అని భావించవచ్చు. కానీ యువత నిరుద్యోగాన్ని తగ్గించేది ఎట్లా?యువతలో నిరుద్యోగిత 2011-12లోఆరు శాతం ఉండగా 2022-23లో 11 శాతానికి పెరిగింది. లక్షల్లో నిరుద్యోగ యువత ఉంటే వేళల్లో కూడా ఉద్యోగాలు నేడు దేశంలోలేవు. ఇక పనిగంటలు పెంచి యువ ఉద్యోగుల ద్వారా పనిచేయిస్తే కొత్తగా ఉద్యోగాలు అసలే ఉండవు కదా? మన యువతకు సాంకేతిక పరిజ్ఞానం లేవని అసలు ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఈ ఆలోచన విధానం సరైనదేనా? మరొకవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేడు సాంకేతిక రంగాన్ని శాసించే పరిస్థితివచ్చింది. మన యువతకు ఈ సాంకేతిక పరిజ్ఞానం లభించినదే కొత్త ఉద్యోగాలు కల్పన అటుంచి ఉండే ఉద్యోగాలు పోయే పరిస్థితి రాబోయే రోజుల్లో జరుగుతుందని ఈ ఏఐతో 9 కోట్లకు పైగా ఉండే ఉద్యోగాలు పోతాయని 40శాతం పైగా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవాలని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులపై ఈ ప్రభావం ఉంటుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తాజా నివేదిక తెలియజేసింది.ఈ నేపథ్యంలో పని గంటలు పెంచడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం ఆర్థిక అభివృద్ధిని సాధించడం అభివృద్ధిబాటలో యువత అడుగులు వేయడం సాధ్యమేనా? ముందుగా యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి. ఈ బడ్జెట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని విద్యారంగానికి విస్తరించుచున్నట్లు ప్రకటించడం చాలా సంతోషం. అయితే ఇప్పటికే అంతర్జాతీయ వేదికపై అమెరికా చైనా సై అంటే సై అంటూ పోటీపడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయితే ఏఐ ఇండస్ట్రీ అభివృద్ధికి ఏటా 100 బిలియన్ డాలర్లు ఖర్చుపెడతామని అమెరికానుగా చేస్తామని చెప్పిన వెంటనే చైనా మేమేమీ తక్కువ కాదన్నట్లు డీప్ సీక్ను విడుదల చేసి అమెరికాకు గట్టి సమాధానమే ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో మన దేశం మన పారిశ్రామికవేత్తలు మిలియన్ల డాలర్లు ఏఐపరిశ్రమలపై ఖర్చు పెట్టగలవా? ఇప్పటికైనా యువత సాంకేతిక నైపుణ్యాలతోఉపాధి అవకాశాలు పొందగలదా? నిరుద్యోగంతో విదేశాలకు పోయే వారు 2011నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వం వదులుకున్నారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యాఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు



ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి భారతీయ విద్యార్థులు 8.5 బిలియన్ డాలర్లకు విదేశీ విద్యపై ఖర్చుపెడుతున్నారంటే మన దేశం ఎటుపోతున్నది అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృద్ధి కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలు తిండి, వసతి విద్యా వైద్యం మేరకు జరుగుతున్నది అనేది ముఖ్యం దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రతిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగమే. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తు సేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగ కల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నాం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు ? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లేకదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే. శ్రమ ఒకటే సరిపోదు. వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. దీనికి ముందుగా అక్షరాస్యతతప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. ఇంతవరకు దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. ఇప్పుడు బహుళజాతి కంపెనీల యజమానులు కూడా పని గంటలు పెంచి ఉన్న ఉద్యోగుల ద్వారా పనిచేయించాలనుకోవడం దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరంఉంది. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితంపట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం. జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధిచెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు.ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మేక్ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మిక శక్తి నాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థికవ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసుఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశ జనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలోఉన్నాం.దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధి రంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి.అప్పుడే మనదేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. ●

# ప్రేమ, ఆప్యాయతలే మానవాళిని నడిపే ఇంధనాలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా,ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన వాలంటైన్స్ వారోత్సవాలు' ప్రతి ఏటా ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన వాలంటైన్స్ దినం' లేదా ప్రేమికుల దినం"గా కూడా పెద్దఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. 'ప్రేమ', ఆప్యాయతలే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి ప్రేమను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న ఆప్యాయతను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన"ప్రేమానురాగాలు", అనంత ఆప్యాయతలు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన ప్రేమలు చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటివరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగులను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది. 14 రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడానికి తన ప్రాణాలను సైతం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలను ధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్లు చేసుకోవడాన్ని నిషేధించారు. నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సెయింట్



వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సెయింట్ వాలంటీన్‌కు క్రీ.శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సెయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సెయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ.పాశ్చాత్య దేశాలయువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీ యువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడుముళ్లు వేయించుకుంటారు. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామ ఆకర్షణకు, అంతరంగిక ప్రేమకు తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మూడు రోజుల్లో విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం. ●

# అప్పులు,అద్దెబస్సులతో ఆర్‌టిసి రూట్ ఎటు?

గురం రాంమోహన్ రెడ్డి

పీకల లోతు అప్పులతో కొట్టు మిట్టాడుతున్న టి.ఎస్.ఆర్.టి.సి. అద్దె బస్సులు గుదిబండగా మారాయి. సొమ్ము ఆర్టీసింది, డబ్బు ప్రైవేట్ వాహనాల యాజ మానులకు అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నది. అప్పులు తీర్చ లేక ఆదాయం లేక ఆర్.టి.సి. ఇక్కట్లు ఎదుర్కొంటే అద్దె బస్సులతో ఆర్.టి.సి. మనగడ ప్రమాదంలో చిక్కుకుంది. ఒకపక్క ప్రభుత్వం అమలు చేస్తున్న మహలక్ష్మీ, ఉచిత ఆర్.టి.సి. ప్రయాణంతో టి.యస్.ఆర్.టి.సి. ఆర్థికంగా కుదేలవుతోంది. ప్రగతికోసం ప్రజలకోసం ఆర్.టి.సి. బస్సు చక్రం ప్రగతి చిహ్నాం అంటూ నినాదం వల్లిస్తున్నా ఆర్.టి.సి. రూటు ఎటూ అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రజారవాణ వ్యవస్థ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రోడ్డు రవాణ సంస్థకు ప్రభుత్వం నుంచి ఆర్థికంగా చేయూత అందుతుందా? అనే ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. ఆర్.టి.సి.ని బలోపేతం చేసి ప్రజారవాణను మెరుగుపర్చాల్సి న సర్కారు అడుగులు వేసి ఆర్.టి.సి.వైపు ప్రైవేట్ ఎలిక్ట్రికల్ బస్సులను ప్రోత్సహించడం వైపు అన్న సందేహాలను, అనుమానాలు వ్యక్తం అవతున్నాయి. అద్దె బస్లు వల్ల ఆర్.టి.సి. మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. ఆర్.టి.సి.లో డిజిల్ ఇతర బస్సులు ప్రజలకు సేవలుఅందిస్తుండగా కొత్తగా ప్రైవేట్ పెట్టుబడిదారులు ఎలిక్ట్రికల్ బస్సులు తయారు చేయించి ఆర్.టి.సి.లో వివిధ డిపోల్లో నడిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్.టి.సి. అనుమతించకుండా ప్రైవేట్ సంస్థలకు ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేసిఆయా రాష్ట్రాలోని ఆర్.టి.సి. సంస్థలో బస్సులు నడిపించుకోవాలన్న నిర్ణయంతెలంగాణ ఆర్.టి.సి.కిప్రమాదం పొంచి వుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 97బస్సు డిపోలు, మొత్తం 9 వేల 800 బస్సులు ప్రజలకు రవాణ సేవలు అందిస్తున్నాయి. టి.ఎస్. ఆర్టీసీలో వివిధ విభాగాల్లో మొత్తం రమారమి 40వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. తెలంగాణలోని 33జిల్లాలు 10రిజినల్ కార్యాలయాలు, 3జోనల్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. అంటే ఒక లక్ష 20వేల కోట్ల ఆస్తులు కలిగి ఉంది. ఆస్తుల మాట అలా వుంటే అప్పులు బకాయిలు అక్షరాల 6వేల 322 కోట్లు అని చెప్పాలి. ఆర్.టి.సికి పెద్ద ఎత్తున్న రుణభారం బకాయిలతో కుదేలు అవుతోంది. గత సంవత్సరం రుణ బకాయిలు చెల్లింపుల కోసం 6,322కోట్లు కావాలని టి. యస్. ఆర్.టి.సి. రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకుంది. ఆర్.టి.సి. చాలా నిరాశగా నష్టాల బాటలో పయనించడం వల్ల బ్యాంకుల నుంచి 3వేల కోట్లకుపైగా రుణంతీసుకొంది. అప్పులు పుట్టకపోవడంతో కార్మికుల సొమ్మును టి.యస్. ఆర్.టి.సి. యజమాన్యం వాడుకుంది. ఆర్.టి.సి. నియమ నిబంధనల ప్రకారం కార్మికులకు చెల్లించాల్సి న "లీనిన్ కాల్స ఇమెంట్"



ను రూల్డు చేయడంవల్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో చెల్లింపులు చేయడంకోసం, ఇతర అవసరాల కోసం టి.ఎస్ ఆర్.టి.సి. తక్షణం దాదాపుగా 2500 కోట్లు కావాలని అభ్యర్థించింది. కార్మికులు క్రెడిట్ సొసైటి నుంచి యాజమా న్యం డబ్బులు వాడుకొందని కార్మికుల్లో ఆక్రోశం నెలకొంది. గతంలో టి.యస్.ఆర్.టి.సి.లో మేగా సంస్థకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులకు గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తాజాగా జె.బి.ఎం సంస్థకు చెందిన అనేక ఎలక్ట్రికల్ అద్దె బస్సులు టి.ఎస్. ఆర్.టి.సి. నడుస్తున్నా యి. ప్రధాన మంత్రి పథకం క్రింద ఒక్కొక్క ఎలిక్ట్రికల్ బస్సుకు 35 లక్షలు సబ్సిడి రావడంతో ప్రైవేట్ పెట్టుబడిదారులు ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేయించి టి.యస్. ఆర్.టి.సి. ద్వారా నడిపిస్తు సంస్థ మనగడకు గండి కొడుతున్నారు. తెలంగాణ రోడ్డు రవాణ సంస్థ టి.ఎస్. ఆర్.టి.సి. స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేసి రవాణ వ్యవస్థను మెరుగుపర్చాల్సి న అవసరంఉంది.ప్రైవేట్ ఎలక్ట్రికల్ బస్సులకు టి.ఎస్.ఆర్.టి.సి. ఆధ్వర్యంలో నడిపించడం వెనుక సూత్రధారులు, పాత్రధారులు ఎవరున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రజా రవాణా వ్యవస్థను బ్రతికించుకోకపోతే పేద వర్గాలకు రవాణా వ్యవస్థ అందనంత దూరంలో ఉంటుంది. మరో ప్రధాన అంశం గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా టి.యస్.ఆర్.టి.సికి రూ.14 కోట్లు వస్తుంది. ఉచిత ప్రయాణవల్ల ప్రతి రోజు 4కోట్లు మాత్రమే వస్తున్నాయి. గడిచిన సంవత్సర కాలంలో ఆర్.టి.సిక్ 3600 కోట్ల నష్టం వాటిల్లింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితి బస్సు ప్రయాణం క్రింది. టి.ఎస్.ఆర్.టి.సికి చెల్లించడం అక్షరాల 2 వేల 800 కోట్లు. కాగా మరో 800 కోట్లు పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి.కి చెల్లించాల్సి వుంది. గతంలో ఆర్.టి.సి. ఉద్యోగులకు నెలలోని 15, 16 తేదీల్లో వేతనాలు అందేవి. యూనియన్ బ్యాంక్ ఇండియాలో టి.యస్. ఆర్.టి.సి. ఒప్పందం కుదుర్చుకోవడంవల్ల ప్రతినెల 1, 2 తేదీల్లో వేతనాలు పొందుతున్నారు. ఆర్థికంగా టి.యస్. ఆర్.టి.సి. కష్టాల కడిలిలో వున్న ఓవర్ (ఓడి) తీసుకొని కార్మికులకు వేతనాలు యూనియన్ బ్యాంక్ నుంచి ఇస్తుంది. 9800 బస్సులు ప్రస్తుతం ఉండగా 3000 వేల అద్దె బస్సులు వివిధ డిపోలో నుంచి వివిధ మార్గాలో నడుస్తున్నాయి. అద్దె బస్సులతో ఆర్.టి.సి. మనుగడ కొనసాగుతుందా లేదా... అటూ కార్మికులు ఇటు ప్రయాణికులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అద్దె బస్సు లకు స్వస్తి చెప్పి టి.యస్.ఆర్.టి.సి. స్వయంగా ఎలక్ట్రికల్ బస్సులను ఇతర బస్సులను తయారు చేయించి ప్రయాణీ కులకు అందుబాటులో తేవాలని ఆర్.టి.సి. కార్మిక జే. ఎ.సి. సమ్మె సైనర్ మోగించేందుకు సన్నద్ధం అవుతుంది. అర్.టి.సి. యజమాన్యం ఒక అడుగు ముందుకు వేసి ఆశాజనకమైన నిర్ణయం తీసుకొని ఆర్.టి.సి.ని రక్షించాల్సి న బాధ్యత వుంది. ●

## పొగాకు ప్యాకింగ్ ఫ్యాక్టరీని సందర్శించిన జీపీఐ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ బీనా మోదీ

**టంగుటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య పారిశ్రామిక పొగాకు ప్యాకింగ్ ఫ్యాక్టరీని సందర్శించిన జీపీఐ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ బీనా మోదీ సీఈఓ శరత్ అగర్వాల్, సీ.ఓ. సిద్ధార్థ దావ్రా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జితేంద్ర కుమార్, జనరల్ మేనేజర్ లీఫ్‌మెండ ప్రభాకర్, బీకే ట్రెషర్స్ ఫ్యాక్టరీ చైర్మన్ బెల్లం కోటయ్య, మేనేజింగ్ డైరెక్టర్ బెల్లం మనోజ్‌కుమార్, డైరెక్టర్స్ బెల్లం శేఖర్, రవిచంద్ర, రవి ప్రసాద్,టొబాకో బోర్డు వైస్ చైర్మన్ గుత్తా వాసుబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ పనితీరును పరిశీలించి ప్రశంసించారు. అనంతరం బీకేటీ ఫ్యాక్టరీ వ్యవస్థాపకులైన బెల్లం కోటయ్యను ప్రశంసించారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




### జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను

# నిర్ధేశించిన సమయంలోగా పరిష్కారించాలి: కలెక్టర్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**





జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి సింగిల్ విండో ద్వారా అందిన దరఖాస్తులను నిర్ధేశించిన సమయంలోగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, సియం ఆశయాలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామికరంగంలో రాష్ట్రంలో ముందు వరుసలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ విండో పధకంలో జిల్లాలో 2024 డిసెంబర్ మాసం నుండి ఫిబ్రవరి 2025 ఈ మాసం వరకు పరిశ్రమ ఏర్పాటుకు 437 దరఖాస్తులు అందగా వాటిలో 421 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 16 దరఖాస్తులు ఏపీపీసీబీ ఈశాఖ వద్ద 13 దరఖాస్తులు, ఫ్యాక్టరీ శాఖకు సంబంధించి ఒకటి, గ్రౌండ్‌వాటర్‌కు సంబంధించి ఒకటి, ఫైర్ సర్వీసెస్ వారి సంబంధించి ఒకటి చొప్పున ఉన్నాయని, గడువులోగా పరిష్క రించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు పరిశ్రమల ప్రోత్సాహ కాలకు సంబంధించి 199 దరఖాస్తులు రాగా 193 దరఖాస్తులు సిఫారసు చేస్తూ 717,093 లక్షల రూపాయలు ప్రోత్సాహకాలు అందించేలా సిఫారసు చేస్తూ, 3 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పిఎంఈజిపి లక్ష్యాల మేరకు మంజూరు, గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద 577 దరఖాస్తులు రాగా 367 దరఖాస్తులు సంబంధిత బ్యాంకులకు పంపగా 871,01 లక్షలరూపాయల మార్జిన్ మనీతో 263 దరఖా స్తులు బ్యాంకులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్‌డిఎంను ఆదేశించారు. పిఎం. విశ్వకర్మయోజన ప్రోగ్రాం కింద ఇప్పటివరకు జిల్లాలో 16193 దరఖాస్తులు రాగా స్టేజ్ 1లో 14430 దరఖాస్తులు క్లియర్ చేయడం జరిగిందని, స్టేజ్ 2లో 9దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని గడువులోగా క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యంఎస్ఎంఇ సర్వేకు సంబంధించి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న యూనిట్స్‌ను నిర్ణీత గడువులోపు క్లియర్ చేయాలని కలెక్టర్ డిఓఓను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, ఏపిఎస్‌ఎఫ్‌సి బ్రాంచ్ మేనేజర్ కె నరసింహారెడ్డి, జోనల్ మేనేజర్ మదన్‌మోహన్, జి రాఘవరెడ్డి, విద్యుత్‌శాఖ డిఈ కె కృష్ణకుమార్, ఎల్‌డిఎం డి రమేష్,జి వెంకటనాయుడు, జె రవికుమార్, ఎస్ శ్రీనివాసులు, ఎ దివాకర్, శ్రీనివాసులురెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## దేవునిదయతో చికిత్స విజయవంతమైంది: ఎంపి మాగుంట

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



దేవుని దయతో తనకు జరిగిన శాస్త్ర చికిత్స విజయవంతం అయిందని త్వరలోనే ఒంగోలు వచ్చి అందరినీ కలుసుకుంటానని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు, ఇటీవల హృద్రోగ సమస్యతో బాధపడుతున్న ఆయనకు చెన్నై అపోలో వైద్యులు వైద్య చికిత్స నిర్వహించారు,అనంతరం వైద్యులు సూచన మేరకు చెన్నైలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు,ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన చెందుతున్న నేపథ్యంలో చెన్నైలోని ఆయన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిమానులతో మాట్లాడారు,రామ్ నగరంలోని ఆయన నివాసం నందు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అభిమానులు ప్రత్యక్షంగా ఆయనతో మాట్లాడి సంతోష వ్యక్తం చేశారు,ప్రతి ఒక్కరినీ పేరు పేరున ఆప్యాయతతో పలకరించిన మాగుంట తన ఆరోగ్యం పట్ల ఆందోళన చెందవద్దని దేవుని దయతో చికిత్స విజయవంతంగా జరిగిందని త్వరలో మీ అందరి ఆశీస్సులతో మీ ముందుకు వస్తానని వారితో తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినా బత్తిన ఘనస్యం, తాతా ప్రసాద్, కుప్ప రంగనాయకులు, సుధాకర్, గొర్రెపాటి శ్రీనివాసరావు, కండే శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, పసుపులేటి సునీత,కుసుమ కుమారి, యుత్తపు కొండారెడ్డి, పొన్నూరు శ్రీనివాసులు, తిరుమలశెట్టి శ్రీనివాస రావు, పబ్బిసెట్టి శ్రీనివాసరావు, సరస్వతి విద్య సంస్థల చైర్మన్ రమణ రెడ్డి, అచ్చుకల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వసతులు కరువు







**యర్రగొండపాలెం రూరల్, ప్రభాతవార్త**

### - వసతుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

గిరిజన గురుకుల పాఠశాల మరియు గిరిజన జూనియర్ కళాశాలలోని వసతిగృహాల్లో మౌలిక వసతులు కరువయ్యాయని, వసతులు లేక ఆ భవనాల్లో విద్యార్థులు నలుగుతున్న పరిస్థితి ఉందనే విమర్శలు ఉన్నాయి. యర్రగొండపాలెంలో మొత్తం 3గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా మిల్లం పల్లి పంచాయితీలో ఉన్న ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ గురుకులంతో పాటు అదే ఆవరణంలో గిరిజన పిల్లల కోసం ఇంటర్‌మీడియట్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు దాదాపుగా 130మంది వరకు ఉన్నారు. అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో 280 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు వసతులు లేమితో అల్లాడిపోతున్నారు. త్రాగునీరు దేవుడెరుగు స్నానాలు ఆచరించేందుకు నీరు లేక వారాలతరబడి స్నానాలు సైతం చేయక విద్యార్థులు అల్లాడుతున్నారు. ఇంటర్ చదివే చాలామంది విద్యార్థులు వసతులు లేక చదువే ఈ చదువులు మాకొద్దంటూ తమ సర్టిఫికేట్లను తీసుకుని వెళ్ళిపోయే పరిస్థితి ఉందంటున్నారు.

**జిల్లా కలెక్టర్ దృష్టికి పాఠశాలలో నీటి సమస్య తెలియజేశాం : పాఠశాల ప్రిన్సిపాల్ పెద్దిరాజు**

పాఠశాలలో నెలకొని ఉన్న నీటిసమస్యపై ప్రిన్సిపాల్ పెద్దిరాజును సంప్రదించగా సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ప్రిన్సిపాల్ పెద్దిరాజు తెలిపారు. ఇక పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థుల భోజనం సంగతి సరే ఉదయం లేస్తే ముఖాలు కడుక్కోవడానికి స్నానాలు ఆచరించేందుకు నీటి వసతి లేదని, గిరిజన ఆశ్రమ పాఠశాలకు 3గొట్టపు బావులున్నా రెండు గొట్టపు బావులు నీరు అడుగంటి అసలు పనిచేయడం లేదని, వాటిలో ఒకటి అప్పుడప్పుడు పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో మురారిపల్లె గ్రామ పంచాయితీ సర్పంచ్ ట్యాంకర్లతో నీరు అందించే వారని, ప్రస్తుతం పంచాయితీ వారు కానీ, ఆర్‌డబ్ల్యుఎస్ వారు కానీ అందించడం లేదని తెలిపారు. ఈ విషయంపై వారికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే పరిస్థితుల్లో లేరని ఈ విషయం జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పెద్దిరాజు అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్‌గా స్వంత డబ్బులు వెచ్చించి రోజుకు రెండు ట్యాంకర్ల నీటిని తెప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. రోజు మార్చి రోజు ఆ రెండు ట్యాంకర్ల నీటినే విద్యార్థులు వినియోగించుకుంటు న్నారని తెలిపారు. జైలుకన్నా హీనంగా గిరిజన గురుకుల వసతి గహాలు ఉంటున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని గురుకుల పాఠశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని, పిల్లలను వారి భవిష్యత్తులు తీర్చిదిద్దేవిధంగా ఆదుకోవాలని విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - ప్రాజెక్టు డైరక్టర్ పి.పద్మ - వీఓఈసీలకు శిక్షణ తరగతులు ప్రారంభం

**చీరాల టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు గ్రూపుల ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ పి.పద్మ అన్నారు. గురువారం మండలంలోని స్థానిక మహిళా సమాఖ్య డీఆర్‌డీఏ వెలుగు విజన్ బిల్డింగ్‌పై జిల్లాలో ఉన్న 14 మోడల్ మండలాల సిబ్బందికి, చీరాల మండలంలో ఉన్న వీఓఈసీ సభ్యులకి చీరాల ఏపీఎం మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో మూడు రోజులు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. విజన్ బిల్డింగ్ అవగాహన కల్పిస్తూ గ్రామ సంఘ అధ్యక్షులుకి శిక్షణను ఏర్పాటు చేశారు. ఈశిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ పి.పద్మ మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధి చేతి వృత్తిల వారికి బ్యాంకుల ద్వారా ప్రత్యేక సబ్సిడీ రుణాలను కూడా ప్రభుత్వం అందిస్తుంది, కావున గ్రూపు సభ్యుల అందరికి అవగాహన కల్పించి రుణాలు అందించడంతో పాటు ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేదించాలన్నారు. అనంతరం పలు అంశాలపైన శిక్షణా తరగతులలో హాజరైన సభ్యులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు కట్టడికి చర్యలు

### - ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**కనిగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. కనిగిరి పట్టణ గ్రానైట్ ఫ్యాక్టరీల ప్రెసిడెంట్ ముచ్చుమర్రి చెంచురెడ్డి, ఫ్యాక్టరీ సభ్యుల ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఒక డీజేఐ ఏఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీసు శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీసు శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ, పోలీసు శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలుపుతూ డ్రోన్ కెమెరాను కనిగిరి సీఐ కి జిల్లా ఎస్పీఅందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్‌టీజింగ్, రహదారి ప్రమాదాలు ,దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు,ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/ నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ వీఐపీల బందోబస్తులో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంద,ఇ ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్స్ వినియోగంపై పోలీసు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డీఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి, హెచ్‌ఎంపాడు ఎస్సై మాధవరావు, పీసీపల్లి ఎస్సై కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ ఫలితాల్లో ఎంఎన్‌ఎం కళాశాల విద్యార్థుల హవా

**కనిగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

నాగార్జున యూనివర్సిటీ పరిధిలో గత ఏడాది నవంబర్లో జరిగిన డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షల్లో కనిగిరి పట్టణానికి చెందిన ఎంఎన్‌ఎం (జీసీఅండ్‌వైపీఎన్) డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మూడో సంవత్సరం బీఎస్సీలో కామిశెట్టి ధనలక్ష్మి 900 మార్కులు గాను 878 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారని కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు తెలిపారు. మూడో సంవత్సరం బీఎస్సీ అగ్రికల్చర్‌లో కే.మౌనిక 900 గాను 836 మార్కులు సాధించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో ముక్కు మనిషా 800లకు గాను 735, మూడో సంవత్సరం బీకాం కంప్యూటర్స్‌లో దాసరి యామిని 700 లకు గాను 624 మార్కులు సాధించి కనిగిరి పట్టటణానికి వన్నెతెచ్చారని అన్నారు. విద్యార్థుల అభివృద్ధికి కళాశాల అహర్నిశలు కృషి చేస్తుందని, పేద విద్యార్థుల చదువుకు చేయూత ఇస్తుందని ఆయన తెలిపారు.









## ప్రతిఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని చేదించేలా తర్ఫీదు పొందాలి

*- ఎస్‌పి ఏ ఆర్ దామోదర్ ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలి*

**చీమకుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తి నందు గల జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌ను గురు వారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామో దర్ సందర్శించారు. అక్కడ చేస్తున్న ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు చేశారు. వారుస్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందన్నారు. ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలని, ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ వైపే బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొం దాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో తర్ఫీదు పొంది అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలక మని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిష నల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీఎస్పీలు లక్ష్మీనారాయణ, నాగరాజు, సాయి ఈశ్వర్ యశ్వంత్, కె.శ్రీనివాసరావు,సీఐలు,ఆర్ఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.





## రండి తరలిరండి.. మన ఊరును మనం బాగు చేసుకుందాం

### - దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



మన దర్శి పార్కు సుందరీకరణకు చేయి చేయి కలుపుదాం.. శుభ్రం చేసుకుందాం స్వచ్ఛ మిషన్‌కు చేయూతనిద్దాం మన ఊరు బాగుకు మనం పాటుపడదాం అని దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా దర్శిలో మన పార్కుని మనమే బాగు చేసుకుందాం పరిశుభ్రం, ఆరోగ్యం స్వచ్ఛ మిషన్ కార్యక్రమంలో భాగంగా శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్‌లో శనివారం దర్శి పట్టణంలో మహోద్యమంలో ఓ మంచి కార్యక్రమానికి మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సహకారంతో చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్‌నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్ పాల్గొంటారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యుల్లారా, నాయకుల్లారా, కార్యకర్తల్లారా మహిళా మణుల్లారా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల్లారా ఊరు బాగుకు చేదోడుగా నిలబడదాం అందరూ కలిసి రండి శనివారం ఉదయం 7గంటలకు మన దర్శి పట్టణంలోని పార్కు ప్రాంతాన్ని క్లీన్ పార్కుగా చేసుకొని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుకుందాం ఇందుకు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మన పార్కు బాగు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మీ అందరికి పేరుపేరునా కోరుచుకున్నాను. చేయి చేయి కలుపుదాం పార్కును బాగు చేసుకుందాం అని ఆమె పిలుపునిచ్చారు.

## రూ.20వేలు ఆర్థిక సాయం అందించిన వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల

**పామూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



పామూరు పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త షేక్ రసూల్ కిడ్నీ, లివర్ సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయం చేసి మంచిమనస్సు చాటుకున్న కనిగిరి వైసీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితుల గురించి అతని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి, వైస్ సర్పంచ్ యాదాల సాయికిరణ్; సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ చాంద్ భాషా, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను, షేక్ కాలేషా, ఆవుల భాస్కర్‌రెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి, మద్దెల హరీష్, ఎలిక అచ్చయ్య, షేక్ రసూల్, మద్దెల నవీన్, చింతలపూడి మల్లిఖార్జునరెడ్డి, సిటీజన్ నాయబ్ రసూల్, మితికాల వెంకట్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రక్కులకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి



**కొండపి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండల పరిధిలో ఉన్న ట్రాక్టర్ ట్రక్కులకు రేడియం స్టిక్కర్లను ట్రాక్టర్ యజమానులు ఏర్పాటు చేసుకోవాలని కొండపి సర్కిల్ సిఐ జి సోమశేఖర్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల ప్రకారం కనిగిరి ఎస్‌డిపిఓ సూచనల మేరకు గురువారం కొండపి సర్కిల్ పరిధిలోని కొండపి మండల పోలీస్ సిబ్బందితో మండలంలో ఉన్నటువంటి ట్రాక్టర్ల ట్రక్కులకు రేడియం స్టిక్కర్లను అంటించడం జరిగింది. రేడియం స్టిక్కర్లు అంటించడం వలన ట్రాక్టర్ వెనుక వచ్చేటటువంటి వాహనాలు యాక్సిడెంట్ నుండి రక్షించుకోవచ్చనని, అదేవిధంగా ప్రతిఒక్కరు జాగ్రత్తగా వాహనాలు నడిపి యాక్సిడెంట్‌లు జరుగకుండా ఉండేందుకు కృషి చేయాలని సిఐ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి మండలంలోని ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ప్రతిఒక్కరు స్వతంత్రంగా వారి వాహనాలకు వెనుకవైపున రేడియం స్టిక్కర్లను అంటించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలో నిరంతరాయంగా జరుగుతుందని కొండపి సిఐ జి సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రేమ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాలకు 202 ఇంకుడు గుంతలు మంజూరు

**కొండపి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొండపి మండలంలోని నాలుగు పంచాయితీలకు 202ఇంకుడు గుంతలు మంజూరు అయినట్లు ఎంపిడిఓ బి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మొదటి విడతగా మండలంలోని వెన్నూరు, చిన్న వెంకన్న పాలెం, మిట్టపాలెం, పెడకండ్లగుంట పంచాయితీలకు 202 ఇంకుడు గుంతలు మంజూరు కాగా ఆయా ఇంకుడు గుంతలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయనున్నట్లు అదేవిధంగా శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారికంగా ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. మండల పరిధిలో ఇంకుడు గుంతల పనులు అదే రోజు మొదలుపెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల వలన మురుగునీరు రోడ్లపైకి రాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి, సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో మెరుగుపడుట, భూగర్భజలాలు పెంపుదల మరియు ఈగలు, దోమల సంతతి పెరుగకుండా నిర్మూలించుటకు ఉపయోగము అని తెలిపారు.

## రెవెన్యూ సదస్సుకు వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**- ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి కె లక్ష్మీ ప్రసన్న**



**కొండపి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
కొండేపి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలని ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి కె లక్ష్మీ ప్రసన్న తహశిల్దార్‌కు, సిబ్బందికి సూచించారు. స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో గురువారం ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారిని కె లక్ష్మీ ప్రసన్న రికార్డులు పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కొండపి తహశిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, విలేజి సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలకు సంబంధించిన పరిష్కారాన్ని ఆడిట్ చేయడం జరిగింది. అదేవిధంగా మండలంలోని సిఏబి కంద్రిక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని, రైతులకు ఇస్తున్నటువంటి నోటీసులు, ఇతర రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మ్యూటేషన్ల సంబంధిత ఫైళ్ళు ఆడిట్ చేసి అందరు విఆర్వోలకు విఎస్‌లకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహశిల్దార్ మురళి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులకు మండలంలోని 299అర్జీలు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 207 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. సి ఏబి కంద్రిక గ్రామంలో 670 ఎకరాలలో రీసర్వే నిర్వహిస్తున్నామని అందులో 355ఎకరాలు రీసర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి తహశిల్దార్ పి మురళి, మండల సర్వేయర్ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీఐ లక్ష్యం రైతుల శ్రేయస్సుయే

**- ఇండోనేషియా జీపీఐ ప్రతినిధి ఆన్ సల్మా**



**మద్దిపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
రైతుల కష్టాలు తెలుసుకుని వారి యాజమాన్య పద్దతులకు మెరుగైన నైపుణ్యాన్ని జోడించి పొగాకు దిగుబడి పెరిగేందుకు జీపీఐ తమ వంతు కృషి చేస్తుందని ఇండోనేషియా జీపీఐ ప్రతినిధి ఆన్ సల్మా తెలిపారు. గురువారం గుండ్లపల్లి పొగాకు రైతు పల్లకి సత్యనారాయణరెడ్డి బేరన్ వద్ద పొగాకు రైతులకు యాజమాన్య పద్దతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీపీఐ కంపెనీ సీనియర్ మేనేజర్ పునీత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీపీఐ ఇండోనేషియా ప్రతినిధి ఆన్ సల్మా మాట్లాడుతూ జీపీఐ కంపెనీ రైతులకు యంత్ర సామాగ్రితో పాటు మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పొగాకు నాణ్యతను బట్టి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రైతు కష్టాలను గుర్తించి పొగాకును నాణ్యతను బట్టి గిట్టుబాటు ధర నిర్ణయిస్తామని తెలిపారు. పొగాకు సాగు చేసిన రైతులు నైపుణ్యతను పెంపొందించుకుంటే వ్యవసాయ రంగాన్ని సులభతరం చేసుకోవచ్చని తెలిపారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులపై మొగ్గు చూపాలన్నారు. రైతులు అధిక పెట్టుబడులు నియంత్రించుకోవచ్చు అన్నారు. జీపీఐ నుంచి రైతులకు అవసరమైన యంత్ర సామాగ్రితో పాటు తార్పాల్ ఇన్ పట్టలతో పాటు మాస్కులు అందజేసినట్లు చెప్పారు. జీపీఐ సీనియర్ మేనేజర్ పునీత్ మాట్లాడుతూ పొగాకు నాణ్యతను బట్టి ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. కొన్ని మెలుకువలు తీసుకుంటే మంచి పొగాకు పండించవచ్చని తెలిపారు. రైతులు బార్ని కాల్పులు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. మేనేజర్ శ్యామల మాట్లాడుతూ రైతులు యాజమాన్య పద్దతులు పాటించి సేంద్రియ ఎరువులతో పాటు వేప నూనె కషాయాన్ని వాడుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు వ్యవసాయ సాంకేతికతను అలవాటు చేసుకోవాలన్నారు. యంత్ర సామాగ్రిని వినియోగించుకుని ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. పల్లకి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతులకు సాంకేతికతను జోడించి పంట మెరుగైన దిగుబడిని పెంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తే మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి, పల్లకి రామచంద్రారెడ్డి, చావా శ్రీనివాసరావు, తేళ్ళ వెంకట సుబ్బారావు, కంచర్ల శ్రీను, సుజాత అనురాధ, బాచిన లక్ష్మీ, కొప్పోలు హేమలత, అద్దాల రాజ్యలక్ష్మీ, సీహెచ్ నాగేంద్రమ్మ మేనేజర్ స్వాతి, శ్రీలేఖ, డవలప్‌మెంట్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఖ్య ద్వారా రైతులకు రాయితీలు

**- అగ్రికల్చర్ అసిస్టెంట్ వేల్పుల స్వాతి**

**మద్దిపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
భూమి ఉన్న ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని సీతారాంపురం సచివాలయం రైతు భరోసా కేంద్రం అసిస్టెంట్ వేల్పుల స్వాతి తెలిపారు. గురువారం నందిపాడు రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూనిక్ నెంబర్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేల్పుల స్వాతి మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక రైతు గుర్తింపు ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలు సులభ తరం చేసి సేవలను పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ నమోదు చేసిన తర్వాత భూమి ఉన్న రైతుకు కేటాయించబడి ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సబ్సిడీలను పొందడానికి ఈ సంఖ్య ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికారికంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. పీఎం కిసాన్ చెల్లింపులు అన్నదాత సుఖీభవ పంటల భీమా, పంటల రుణాలు వడ్డీ రాయితీలు యంత్ర పరికరాలు సూక్ష్మ పోషకాలు సూక్ష్మసేద్యం పై రాయితీలు పంటల రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందవచ్చని సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ వేల్పుల స్వాతి తెలిపారు.

## నాగంపల్లి యూపీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ, ఎంపీటీసీ



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండలంలోని నాగంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, ఎంపీటీసీ కే.వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణ సందర్శించి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, కూరలను రుచి చూశారు. విద్యార్థులకు భోజనంలోని పదార్థముల యొక్క పోషక విలువలు గురించి తెలియజేశారు. మధ్యాహ్న భోజన పథకంలో రాగి జావా, చిక్కిలు విద్యార్థులకు సక్రమంగా పంపిణీ జరుగుతుందో లేదో అని విద్యార్థుల్ని ప్రశ్నించి తెలుసుకున్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి ప్రశలు అడిగి జవాబులు రాబట్టారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పనితీరు విద్యార్థుల హాజరు పట్ల సంతృప్తి చెందారు. పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయినందుకు ప్రధానోపాధ్యాయుల్ని, ఉపాధ్యాయుల్ని అభినందించారు.

## మోటారు సైకిల్ అదుపు తప్పి మహిళకు గాయాలు

**మద్దిపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండలంలోని ఏడుగుండ్లపాడు హర్షిని కళాశాల సమీపంలో మోటారు సైకిల్ అదుపు తప్పి మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం జరిగింది. బాపట్ల జిల్లాకు పెద్దకూరపాడు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ హేమలత తన ద్విచక్ర వాహనంపై ఒంగోలు నుండి పెద్దకూరపాడు బయలుదేరింది. ఏడుగుండ్లపాడు సమీపంలోకి వచ్చే క్రమంలో ఎదురుగా డీసీఎం వాహనం వేగంగా రావడంతో మహిళ సడన్‌గా ముందు బ్రేక్ కొట్టడంతో మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడిపోయింది. స్థానికులు హేమలతను చికిత్స నిమిత్తం ఒంగోలు సంఘమిత్ర వైద్యశాలకు తరలించారు.

### గనివానిపాడులో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ లక్ష్మీ వెంకటేశ్వర్లు



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండలంలోని గనివానిపాడు పంచాయతీలో సర్పంచ్ పాలూరి లక్ష్మీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య కూలీలతో పారిశుధ్య పనులు చేపట్టారు. దగ్గరుండి మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుండి ప్రజల సహకారంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ అన్నారు. ఉదయాన్నే క్లాప్ మిత్రలతో కలిసి ఎక్కడ నీటి నిల్వలు లేకుండా దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లించారు. రోడ్లు క్లీనింగ్ చేయించారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తనకు తెలియపరిస్తే సమస్య తీర్చేందుకు ముందు ఉంటానని తెలిపారు.

### గోశాలలో మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుడిపాడు సచివాలయం పరిధిలో కొనగానివారిపాలెం పొలిమేర డొంక ప్రాంతంలో గల గోశాలలో మినీ గోకులం షెడ్డును గురువారం సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోశాలలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తిరుమలశెట్టి అంజిబాబు, వెంపరాల ఆంజనేయులు గోశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, జిల్లా టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, కార్యదర్శి ఆర్.జ్యోతి, గుడిపాడు, కొనగానివారిపాలెం గ్రామాల టీడీపీ నాయకులు మల్లవరపు రామకృష్ణారెడ్డి, చుండూరు శ్రీనివాసరావు, పసుపులేటి మోహన్‌రావు, కుంచాల సుబ్బారావు, టి.శ్రీనివాసరెడ్డి, ఖాజా పరశురాంరెడ్డి, తుళ్లూరి కృష్ణ, సీహెచ్ కొండలు, చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని రాము, మండలాల టీడీపీ నాయకులు రావిటిపా రాంబాబు, ఆర్.శ్రీనివాసరావు, నలుమోతు శ్రీనివాసరావు, గాలి వెంకట సుబ్బయ్య, డి.నరసింహారావు, ఎం.రవి, దార్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా దాడులు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు సంతనూతలపాడు మండలంలో ముమ్మరంగా విద్యుత్ దాడులు నిర్వహించారు. 32 టీములు మండలంలో విద్యుత్ తనిఖీలను చేపట్టారు. 2037 విద్యుత్ మీటర్లను వీరు తనిఖీ చేశారు. 227 విద్యుత్ సర్వీసులకు అదనపు లోడు, మాల్ ప్రాక్టీస్ కేసులను నమోదు చేశారు. డైరెక్ట్ గా విద్యుత్ వాడకంపై మూడు కేసులను నమోదు చేశారు. 9 లక్షల 62 వేల 600 రూపాయల పెనాల్టీలను విధించారు. ఒంగోలు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు ఆధ్వర్యంలో ఈ బృందం విద్యుత్ తనిఖీలను నిర్వహించారు. ఈ దాడుల్లో డీజీ విజిలెన్స్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టి.హైమావతి, ఒంగోలు రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీకాంత్, సంతనూతలపాడు మండల విద్యుత్ ఏఈ టి.సంతోష్, సంతనూతలపాడు జూనియర్ సబ్ ఇంజనీర్ బీవీ కృష్ణ, పలు మండలాల ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు త్రాగునీటి కోసం నూతన పైప్ లైన్ ఏర్పాటు



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ,ఎన్‌టిఆర్ కాలనీ బలపాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న కాలనీలలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ఇటీవల ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించడం జరిగింది.అధికారులు ఉన్నతఅధికారులకు రాజకియనాయకులు సమాచారం చేరవేయడంతో య ర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి ఈ.రాజశేఖరరెడ్డి కి నీటి సమస్యను తీర్చాలని ఆదేశించారు.గురువారం 3లక్షల రూపాయలతో పంచాయతీ నీటి పైప్‌లైను పనులు ప్రారంబించడం జరిగింది.ఈ సదందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యనున వెంటనే పరిష్కారించినందుకు గూడూరి ఎరిక్షన్‌బాబుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

### నేడు యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళా

**యర్రగొండపాలెం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త**
నేడు య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని య ర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు.ఈ మెగా బాబ్ మేళాలో నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతి,యువకులు పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.య ర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వాహించడం జరుగుతుందన్నారు.

### దొడ్డిచింతల గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్డు పనులను ఆ గ్రామసర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎం.నారాయణ, జి.వెంకటరామయ్య, కే.శ్రీనివాసులురెడ్డి, వెంకటస్వామిరెడ్డి, జి.తిరుపతిరెడ్డి, కే.వెంకటేశ్వర్లు, కే.రాజబాబు, కే.రవికుమార్, జి.సౌలు, టి.గురవయ్య, జి.ప్రభుకుమార్, బి.శామ్యూల్ (దుల్ల), తదితర టీడీపీ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లూరి దావీదు పాల్గొన్నారు.

## రాజోలుపాడు గ్రామ పంచాయతీని సందర్శించిన ఎంపీడీఓ



**పొన్నలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
పొన్నలూరు మండలంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపిక కాబడిన రాజోలుపాడు గ్రామ పంచాయతీని ఎంపీడీఓ పి.సుజాత గురువారం సందర్శించారు. గ్రామ సర్పంచ్ మర్తల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన బేస్‌లైన్ సర్వే గురించి, అభివృద్ధి పనుల గుర్తించు విధానం గురించి ఎస్సీ కాలనీ చర్చి ప్రాంగణంలో కన్వర్జెన్స్ సమావేశం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాజోలుపాడు, వెంకన్నపాలెం గ్రామ పంచాయతీలు పీఎంఏజీవై కింద ఎంపిక కాబడ్డాయని, కేవలం ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా, ఆర్థికంగా, మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీల ప్రజలు ఉండాలని పెట్టారని చెప్పారు. రాజోలుపాడులో గ్రామ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. పీఎంఏజీవై పథకానికి సంబంధించి సవివరంగా చర్చించడంజరిగింది. 10డొమైన్స్‌లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల గురించి వివరించడం జరిగింది. తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం అండ్ సంపూర్ణ పోషణ, హౌసింగ్, ఎలక్ట్రిసిటి, అంతర్గత రోడ్లు, సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్, డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్ , స్కిల్ డవలప్‌మెంట్ సంబంధించి వివరిస్తూ ప్రస్తుత మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే, కన్వర్జెన్స్ పనులు గుర్తించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి చక్రవర్తి, యర్రారెడ్డి, పిల్లి రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమణమ్మ, సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, ఎస్సీ కాలనీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 27వ సారి రక్తదానం చేసిన ఎర్రమూరి మస్తాన్ వలి



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణానికి చెందిన యర్రమూరి మస్తాన్ వలి అనే యువకుడు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో 27వసారి రక్తదానం చేసి రికార్డు సృష్టించాడు. గిద్దలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కడుపులో గడ్డ ఉండి ఆపరేషన్ కొరకు ఓ మహిళకు రక్తం అవసరం కాగా యర్రమూరి మస్తాన్ వలి రక్తదానం చేసి ఆదుకున్నారు. ఇప్పటివరకు 27సార్లు, పలుసార్లు రక్తకణాలు ఇచ్చానని, ముమ్ముందు కూడా రక్తదానం చేస్తానని మస్తాన్ వలి తెలిపారు. యువకులు అందరూ రక్తదానం చేసి ప్రానధాతలు కావాలని ఆపదలో ఉన్నవారికి రక్తమిచ్చి ప్రాణాలున కాపాడాలని యర్రమూరి మస్తాన్ విజ్ఞప్తి చేశారు. రక్తదాతలు రక్తదానం చేయాలి అనుకున్నవారు, రక్తం అవసరమైన వారు 9848841739 నెంబరును సంప్రదించాలని అమ్మ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు కోరారు.

## గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
అంబవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో (కొత్త విసిబి ఏర్పాటు) మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఈనెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం విద్యుత్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వెంగళరెడ్డిపల్లె, వెల్లుపల్లె, జయరాంపురం తాండా,అంబవరం, ఉప్పలపాడు,కొండపేట మరియు జయరాంపురం గ్రామాలలో వ్యవసాయ విద్యుత్‌ను ఉదయం 8.45గంటల నఉండి మధ్యాహ్నం 2.45వరకు మరియు రాత్రి 9గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు వ్యవసాయ విద్యుత్ (త్రీఫేస్) ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావునా ఆయా గ్రామాలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు గమనించి ఆయా సమయాలలో విద్యుత్‌ను వినియోగించుకోవాలని కోరారు. మధ్యాహ్నం 2.45గంటల నుండి సాయంత్రం 6.30గంటల వరకు గృహ వినియోగదారులకు కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి

**- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి**



**పొన్నలూరు,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి మండల రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారంనాడు తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ సదస్సులో 152 దరఖాస్తులు రాగా 120 పరిష్కరించినట్లు ఆమెకు తెలిపారు. మిగిలిన 32 దరఖాస్తులు కూడా త్వరగా పరిష్కరించాలని మండల రెవెన్యూ సిబ్బందిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండలంలోని పచ్చవ బాలగోపాలపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే గురించి అడిగి తెలుసుకుని రీ సర్వేకు సంబంధించిన రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ముటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.పుల్లారావు,డిప్యూటీ తహశీల్దార్ స్రవంతి,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ కే.వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ కే.రమేష్ చంద్ర, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కే.నరసయ్య పాల్గొన్నారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్యతో బహుళ ప్రయోజనాలు



**తాళ్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుతో రైతులకు అన్ని సంక్షేమ పథకాలు చేరవవుతాయని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని లక్కవరం గ్రామంలో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి రైతు ఆధార్, పొలం పాసు పుస్తకం, ఆధార్ లింకైన ఫోన్ తీసుకొని తమ పరిధిలోని రైతు సేవా కేంద్రానికి గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, సబ్సిడీ విత్తనాలు, బీమా పంట నష్ట పరిహారం, పంట రుణాలు తదితరాలు రానున్న రోజుల్లో ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వీరాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## చిన్నగురవయ్య అకాల మరణం బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
సీఎస్‌పురం మండలంలోని డీజీపేట పంచాయతీ కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన మండల తెలుగు రైతు అధ్యక్షుడు తులాబందుల చిన్న గురవయ్య అకాల మరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. గురువారం చిన్నగురవయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ రాజకీయంగా తనవెన్నంటి ఉండి సలహాలు సూచనలు వేసి ఎమ్మెల్యేగా తన విజయానికి కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన శానం రమణయ్య, ఆనికాళ్ళపల్లె గ్రామానికి చెందిన కామిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, అకాల మరణం చెందగా వారి భౌతికకాయలను సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

### దొనపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
కొవిలంపాడు గ్రామానికి చెందిన దొనపాటి చెన్నారెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి, యోగితరెడ్డిల వివాహ వేడుక బుధవారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్యం మత్తులో బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి



**జరుగుమల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మద్యం సేవించి అతి వేగంగా బైకును నడుపుతూ అదుపుతప్పి కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కామేపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. వెలిగండ్ల మండలం నరపమాంబ గ్రామానికి చెందిన మాదిరెడ్డి వెంకటేశ్వర్లు(46) కామేపల్లిలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి గుడిలో పూజ చేయించుకుని తిరిగి వెళ్లే సమయంలో కామేపల్లికి ఒక కిలోమీటరు దూరంలో మలుపు దగ్గర మద్యం మత్తులో తన బైకును అదుపు చేసుకొనలేక నీటి పైపులైన్ వాలు తొట్టిని ఢీకొట్టి తలకు, నుదుటిపై గాయం అయి మరణించినట్లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆయన తెలిపారు. పూర్వ పరాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహామును పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయనతెలిపారు.

## ఇంకుడు గుంతల నిర్మాణాలపై దృష్టి సారించాలి

**- డ్వామా పీడీ జోసఫ్ కుమార్**



**తాళ్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండలంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు లక్ష్యాల మేరకు చేపట్టేందుకు దృష్టి సారించాలని డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్ ఆదేశించారు. గురువారం ఉపాధి హామీ పథకం కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఈనెల 15న జిల్లా వ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మండలంలో ఇంకుడు గుంతలు నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి కుంటలు, ఫిష్ పాండ్స్‌తో పాటు మినీ గోకులాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఆయా పనులను సకాలంలో పూర్తి చేసి బిల్లులు చెల్లింపులు చేయాలని చెప్పారు. ముందుగా శివరాంపురంలో ఇంకుడు గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఏపీవో బి.మురళి, ఈసీ గురుబాబు, టీఏలు రమేష్, కోటేశ్వరరావు, సీవో వెంకటేశ్వర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కలికివాయి రైతు సేవా కేంద్రం సందర్శన



**సింగరాయకొండ, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త**
మండల పరిధిలోని కలికివాయి గ్రామంలోని రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సేవకేంద్రంలో నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులందరికీ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి నెంబర్ )ఇస్తున్నట్లుగా చెప్పారు. 2025 26 నుంచి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వడ్డీ లేని పంట రుణాలు,ఇన్పుట్ సబ్సిడీ, సూక్ష్మ సేద్య పరికరాలు,ఇతర రాయితీ పథకాలు మొదలైనవి ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులందరికీ వర్తిస్తాయని అన్నారు. కావున గ్రామంలోని రైతులందరూ రైతుసేవ కేంద్రాలలో పంటనమోదు చేసుకొని, త్వరితగతిన ఈ.కె.వై.సి చేయించు కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్, సాంకేతిక వ్యవసాయఅధికారి శ్రీనివాసరావునాయక్, గ్రామవ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడి జనరేట్ చేయించుకోవాలి

**దొనకొండ, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త**
మన దొనకొండ మండలంలో 6612 మంది రైతులు గత 5 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా PMKISAN పథకం ద్వారా లబ్ది పొందుతూ EKYC COMPLETE చేసుకున్నవారు.వీరికి తర్వాత వేసే విడత డబ్బులు రావాలంటే ఖచ్చితంగా FARMER ID Generate చేయించుకోవాలి.మీ గ్రామం లోని రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ సహాయకులు వారి LOGIN లో చేస్తారు.కావున list లో వున్న రైతు సోదరులు మీయొక్క 1.పొలం పాస్ బుక్ లేదా రీసెంట్ 1B కాపీ xerox 2.ఆధార్ కార్డు xerox 3. ఆధార్‌తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తీస్కొని వెళ్ళాలి.3 సార్లు OTP లు వస్తాయి.మరిన్ని వివరాలకి మండల వ్యవసాయ అధికారి, దొనకొండ. 8331057119 లేదా మీ గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించండి.త్వరగా మీఫార్మర్ ఐడిని పొంది రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలని సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి.మండల వ్యవసాయ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## రహదారి భద్రతపై యువత అప్రమత్తంగా ఉండాలి...



**ఒంగోలు ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త**
విద్యార్థులకు సూచించిన ఏ.కే.యూ విసి ప్రొఫెసర్ మూర్తి.. ఏ.కే.యూలో రహదారి భద్రతపై అవగాహనా సదస్సు ...36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా 13వ తేదీ అనగా గురువారం ఒంగోలులోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు రహదారి భద్రతపై యువతీ యువకులకు, యూనివర్సిటీ సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అతిథులను సభా వేదిక పైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన చోదకుడు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, అదేవిధంగా ఏ వాహనంలో అయినా సరే పరిమితికి మించి ప్రజలను తీసుకొని వెళ్లవద్దని, మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేయరాదని, వాహనాన్ని నడుపే వారందరికీ తప్పని సరిగా లైసెన్స్ తీసుకొని ఉండవలెనని తెలియ చేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ.కే.యూ కళాశాల.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనములు నడుప రాదని,అదే సమయంలో తప్పనిసరిగా వాహనం యొక్క ధ్రువపత్రాలను, ఫిట్నెస్, పర్మిట్ చెల్లుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు యువతీ యువకులకు డ్రైవింగ్ విషయంలో పలుసూచనలు, సలహాలను అందజేశారు. అనంతరం ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఈ విభాగం సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి.డీన్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర లతో బాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, యూనివర్సిటీ వాహనాల డ్రైవర్లు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంతంగి జ్యోతయ్య సంస్మరణ సభ




**అద్దంకి , ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
అద్దంకి సంగీత సాహిత్య కళా సేవా రంగములు, అద్దంకి పట్టణంలోని అన్ని సంఘాల ప్రతినిధులు జ్యోతయ్యకు పూలతో ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గాడేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాజీ సైనికులు, యోగా గురువు, సిహెచ్ శేషారెడ్డి మాట్లాడుతూ సైనిక రంగంలో దేశ సేవ చేసి అనంతరం సమాజసేవకు అంకితమైన వ్యక్తి జ్యోతయ్య గురించి మనం చెప్పడం ఎంత చెప్పినా తక్కువేనని, వారి సేవకు జేజేలు అని ఆయన అన్నారు. దివాకర్ దత్తు మాట్లాడుతూ జ్యోతి అనగా వెలుగు అని, జ్యోతయ్య వారి సేవలతో పేదల హృదయాల్లో వెలుగులు నింపి వారి మదిలో చిరస్థాయిగా గుర్తుండిపోయారని, టంగుటూరి ప్రకాశం పంతులు పుట్టినరోజు ఆగష్టు 23 జ్యోతయ్య గారిది కూడా కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మేదరమెట్ల భద్రయ్య, మల్లాది శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు, ఎస్‌కె రఫీ, కావూరి రఘుచంద్, పంతంగి ఆంజనేయులు, శేషగిరావు, దీపిక, భార్గవి, భువనేశ్వరి, చిన్ని మురళీ కృష్ణ, అంజద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆధ్యాపకుడి ప్రతిభ



**అద్దంకి , ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
పట్టుదల వుంటే కానిది లేదని, ఐదుపదుల వయస్సుదాటినా జాతీయ స్థాయిలో పతకాలు సాధించవచ్చని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు డాక్టర్ తాగికొండ శ్రీనివాసులు నిరూపించారు. మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చేపిన ప్రభుత్వ పాలిటెక్నిక్, అద్దంకి సాధారణ శాఖాధిపతిగా శ్రీనివాసులు ఈనెల 6నుంచి 8 వరకు రాజస్థాన్‌లోని ఆళ్వార్ రాజ్ రిషి కళాశాల స్పోర్ట్స్ మైదానంలో జరిగిన 44వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఒపెన్ చాంపియన్ షిప్-2025లో ఆంధ్రప్రదేశ్ తరపున 10000 మీటర్ల పరుగులో పాల్గొని మూడవ స్థానంలో నిలిచారు. తత్ ఫలితంగా కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సహచర సిబ్బంది ఆయనను అభినందించారు. ఆయన సాధించిన విజయం మా కాలేజికి సాంకేతిక విద్యాశాఖకి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# వివాహావేడుకల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి



**అద్దంకి , ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండలంలోని వెంపరాల గ్రామ తెదేపా నాయకులు యర్రా రాంబాబు, కోమలి దంపతుల కుమార్తె వివాహం సింగరకొండ రోడ్డులోని కూకట్ల కన్వెన్షన్ నందు జరుగగా ఈ వివాహ వేడుకకు హజరై నూతన వధూవరులు భార్గవి, లోకేష్‌లను విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**బల్లికురవ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చేపట్టే శిక్షణా కార్యక్రమాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల చిన్నారులను భావి భావిత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోషణ్ బి పడాయి బి కార్యక్రమం చేపట్టినట్లు సీడీపీఓ సుధ అన్నారు. మండలంలోని కొప్పెరపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో నేటి నుండి మూడు రోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తొలి దశ పిల్లల సంరక్షణ, విద్యాబోధనలో అనుసరించాల్సిన విధానాలు, వారికి మంచి నైపుణ్య విద్యను అందించేందుకు తీసుకోవాల్సిన మెలుకువలను సీడీపీఓ సుధా కార్యకర్తలకు వివరించారు. ప్రధానంగా పిల్లల్లో ఐదు రకాల అభిరుచులను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ, కొప్పెరపాడు సెక్టార్లలోని 40 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సూపర్‌వైజర్లు సలోమీ, విజయలక్ష్మీలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# గ్రావెల్ రోడ్డును పరిశీలించిన డిప్యూటి సి.ఈ.ఒ. బాలమ్మ



**కొరిశపాడు , ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఒ. పి.బాలమ్మ గురువారం కొరిశపాడు మండలంలో పర్యటించారు. మండలానికి వచ్చిన ఆమె ముందుగా మండల పరిషత్ ఎంపిడిఒ రాజ్యలక్ష్మితో కలిసి కొరిశపాడు నుంచి మేదరమెట్లకు జడ్పి జనరల్ ఫండ్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్లను పరిశీలించారు. అనంతరం మండల కార్యాలయానికి వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు రికార్డుల నిర్వహణలను పరిశీలించి, మరింత మెరుగుగా ఉండేటందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈ ప్రసాద్, కార్యదర్శి దుర్గాభవానీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం తనిఖీ చేసిన ఏవో జవహర్‌లాల్ నాయక్



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
ఆధార్ కార్డు తరహాలోనే రైతుకు 11 సంఖ్యలతో రైతు విశిష్ట సంఖ్య ఐడీ కార్డులు ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ సంఖ్య కార్డు కోసం నమోదు చేసే పక్రియను పెద్దదోర్నాల మండలం చిన్న దోర్నాలలో పెద్దదోర్నాల మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవసాయ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకొని ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు, పట్టా దారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబరు తీసుకుని మీ రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ దుగ్గెంపూడి నారాయణరెడ్డి కుమార్తె పెళ్లి వేడుకలో ఎమ్మెల్యే తాటిపర్తి



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలం చింతల అగ్రహారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు నారాయణరెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో యర్రగొండపాలెం శాసనసభ్యులు చంద్రశేఖర్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మార్కాపురం శ్రీనివాస కళ్యాణ మండపంలో గురువారం జరిగిన ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే చంద్రశేఖర్‌తో పాటు పెద్దదోర్నాల వైసీపీ నాయకులు మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, రావిక్రింది రామారావు, అల్లు రాంభూపాల్‌రెడ్డి, వెన్న వెంకటేశ్వరరెడ్డి, చిట్టే వెంకటేశ్వరరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన



**సంతమాగులూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
వాతావరణంలో వచ్చే మార్పులు కారణంగా ఉద్యాన పంటలపై ప్రభావం చూపించే అవకాశం ఉన్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానశాఖాధికారి హనుమంతునాయక్ అన్నారు. గురువారం సంతమాగులూరు మండలం ఏల్చూరులోని బొప్పాయి, మిరప పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానశాఖ వారి సహకారంతో మిరప, బొప్పాయి పంటలు సాగు చేసే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నల్ల తామర పురుగు, కాయకుల్లు, పూత రాలిపోవడం లాంటి తెగుళ్ల నివారణకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ కన్సల్టెంట్ విష్ణుమూర్తి, రైతు సేవా కేంద్రం సిబ్బంది గౌస్, సుమంత్ పాల్గొన్నారు.

# గడ్డిలోడుతో వెళ్తున్న లారీ దగ్ధం



**యర్రగొండపాలెం రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
గడ్డిలోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన యర్రగొండపాలెం మండలం ఎల్లారెడ్డిపల్లె గ్రామశివారులో గురువారం చోటు చేసుకుంది. యర్రగొండపాలెం నుండి ఎల్లారెడ్డిపల్లెకు చెందిన మల్లారెడ్డి అనే రైతు ఎండుగడ్డి లోడు తీసుకొస్తున్న క్రమంలో ఎల్లరెడ్డిపల్లె గ్రామ శివారు ప్రాంతం లోని రాళ్ళవాగు చప్టా వద్ద విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ మంటలు లారీని చప్టాపై నిలిపివేశాడు. లారీ క్యాబిన్‌లో కూర్చున్న వారిని దించి బండిలోని వస్తువులు దించేలోగా మంటలు ఎగసిపడటంతో అక్కడి వారంతా పరుగులు తీశారు. చుట్టుప్రక్కల పొలాలలో ఉన్న ప్రజలుభయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన రైతు అగ్నిమాపక కేంద్రంకు సమాచారమందించంతో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సకాలంలో చేరుకోవం వలన లారీ పూర్తిగా దగ్ధం కాకుండా మిగిలింది. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనా స్థలానికి యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 2023-24 సంవత్సరం ఉపాధి పనులపై ప్రజా వేదిక

### - ఎంపిఇఓ వెంకటరామిరెడ్డి



**రాచర్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన రాచర్ల ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో నేడు (శుక్రవారం ఉదయం 10గంటలకు ఉపాధి పనులపై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి గురువారం తెలిపారు. 2023 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2024 మార్చి 31వ తేదీ వరకు మండలంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ (16వ విడత సామాజిక తనిఖీ) చేపట్టిందని అందులో భాగంగా నేడు తమ కార్యాలయంలో ప్రజా వేదిక ఏర్పాటు చేసి ఆ వేదిక ద్వారా సామాజిక తనిఖీల్లో గుర్తించబడ్డ విషయాలు మరియు పనులు జరిగిన విధానాలు, తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధిహామీ, వెలుగు, గృహ నిర్మాణశాఖ, పశుసంవర్ధకశాఖ, అటవీశాఖ, పంచాయితీ రాజ్ శాఖల సిబ్బంది, ఉపాదికూలీలు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

# పిచ్చయ్య సేవలు అభినందనీయం

### - ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి



**రాచర్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
ఒకపక్క ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ మరోపక్క సామాజిక సేవా కార్యక్రమాలతో పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయుడు మొర్రి పిచ్చయ్య అభినందనీయుడని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మొర్రి పిచ్చయ్యను గురువారం ఎడవల్లి సచివాలయంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చయ్య యశ్వంత్ ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ స్థాపించి ఆ సంస్థ ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. గుళ్ళకు, గోపురాలకు పేద ప్రజల విద్యార్థుల అభ్యున్నతికి పిచ్చయ్య తన జీవితంలో కొంత భాగాన్ని వెచ్చించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయునిగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహిస్తూ వృత్తికి న్యాయం చేస్తున్నాడని విద్యార్థులకు ఆయన అందించిన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఆయనకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించడం గుర్తుంచుకుంటారని ప్రజల మన్ననతోనే మనకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఇంకా మెరుగైన సేవలు అందించి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, పంచాయితీ కార్యదర్శి గురునాధ్ రెడ్డి, విఆర్వో రంగయ్య, సచివాలయసిబ్బంది,గ్రామ టిడిపి నాయకులు,భవనం పుల్లారెడ్డి,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మినీ వ్యాన్, బొలేరో వాహనం ఢీ



**బేస్తవారిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మినీ వ్యాన్, గొర్రెల లోడ్‌తో వెళ్తున్న బొలేరో వాహనం ఢీకొన్న సంఘటన పట్టణంలోని పాత వెంకటేశ్వర థియేటర్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మినీ వ్యాన్ రోడ్డు ప్రక్కన బోల్తాపడింది. ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం కాలేదు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరచిన ఇండో హైస్కూల్ పూర్వ విద్యార్థి



**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని ఇండో హైస్కూల్‌లో 2022-2023 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థి జె హర్షనారాయణ గత నెలలో నిర్వహించిన జెఈఈ మెయిన్స్ పరీక్షలో 97.37 పర్సెంటేజ్‌తో అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా ఇండో హైస్కూల్ కరస్పాండెంట్ జెవి నారాయణ మాట్లాడుతూ తమ పాఠశాలలో 10వ తరగతి చదివిన హర్ష నారాయణ జెఈఈ మెయిన్స్ 2025లో ఉత్తమ ప్రతిభ కనబరచడం ఆనందదాయకంగా ఉందన్నారు. అలాగే హర్ష ప్రస్తుతం చదువుతున్న మ్యాట్రిక్స్ ఐఐటి అకాడమి గుంటూరు యాజమాన్యాన్ని మరియు హర్ష తల్లిదండ్రులను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జెఈఈ అడ్వాన్స్ పరీక్షలో కూడా మంచి ఫలితాలు సాధించి తాను చదివిన స్కూల్, చదువుతున్న కళాశాలకు, చదివిస్తున్న తల్లిదండ్రులకు అలాగే గిద్దలూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### - ప్రిన్సిపాల్ మేరీ కుమారి



**రాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
2025 -26విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రాచర్ల గురుకుల పాఠశాల (కళాశాల) ప్రిన్సిపల్ టి మేరీ కుమారి గురువారం తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థులు 4వ తరగతి పాసై ఉండాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులైతే 01-09-2012 నుండి 31-08-2014 తేదీల మధ్య జన్మించి ఉండాలన్నారు. ఇంటర్మీడియట్‌కు సంబంధించిన విద్యార్థులైతే 2024 - 25 సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఫస్ట్ టైం పాసై ఉండాలని విద్యార్థులు సీట్ కొరకు తమ జిల్లాలోనే దరఖాస్తు చేసుకోవాలని తల్లితండ్రికి సంవత్సరాదాయం లక్షరూపాయలు మించి ఉండకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 5వ తరగతి వారికి 06-04-2025 తేదీ ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుండి 4.30గంటల వరకు రాత పరీక్ష ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, ఫోటో, రేషన్ కార్డు నెంబర్, కుల ధృవీకరణ పత్రంతో దగ్గర్లోని నెట్ సెంటర్లలో వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. వివరాలకు 8309540981 సెల్‌నెంబరును సంప్రదించాలని ఆమె అన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**సంతమాగులూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం పాలైన ఘటన గురువారం తెల్లవారుజామున పాతమాగులూరు వంతెన వద్ద చోటు చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం.. ఓ యువకుడు బైకుపై నరసరావుపేట వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యంలో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పాతమాగులూరు బ్రిడ్జి వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు చనిపోయాడు. అదే సమయంలో వినుకొండ వైపు నుండి వస్తున్న బస్సు ఊ, రోడ్డుపై పడి ఉన్న బైకును ఈడ్చుకుంటూ వెళ్లినట్లు అందులోని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలతో పాటు మృతుడి వివరాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే తాటిపర్తిని సన్మానించిన వైసిపి నాయకులు



**యర్రగొండపాలెం రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పలువురు నాయకులు ఎమ్మెల్యే చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. జిల్లాస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరిగిన కమిటీల మార్పులు చేర్పులలో భాగంగా యర్రగొండపాలెం నుంచి పలువురు మండల స్థాయి నాయకులకు జిల్లా కమిటీలో స్థానం కల్పించిన ఎమ్మెల్యే తాటిఇపర్తి చంద్రశేఖర్‌కు పార్టీలో జిల్లా స్థాయిలో పలు పదవులు పొందిన నాయకులు రాష్ట్ర పార్టీకి సిఫారస్సు చేసి పదవులు కల్పించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైస్‌ఎంపిపి మందుల ఆదిశేషు, చాపల మడుగు సర్పంచ్ తమ్మినేని సత్తిరెడ్డి, మురారిపల్లె సర్పంచ్ ఏకుల ముసాలారెడ్డిలతోపాటు ప్రకాశం జిల్లా వైసిపి వైస్ ప్రెసిడెంట్ ఒంగోలు మూర్తి రెడ్డి, వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, వైసిపి జిల్లా సెక్రటరీ ఆర్గనైజేషన్, కోర్లకుంట జానకి రఘు, వైసిపి జిల్లా సెక్రటరీ యాక్టివిటీ సభ్యులు సింగా ప్రసాద్ లాంటి పదవులు పొందిన వారంతా ఉన్నారు.

## చీతిరాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**బేస్తవారిపేట, ఫిబ్రవరి 13 ,ప్రభాతవార్త**
బేస్తవారిపేట పట్టణంలోని గాంధీబజార్‌లో గురువారం జరిగిన చీతిరాల బ్రహ్మయ్య కుమారుడు శ్రేష్ఠి వివాహ వేడుకలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి చీతిరాల కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్వామా పిడి ఆకస్మిక తనిఖీ



**పుల్లలచెరువు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
పుల్లలచెరువు మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన గోకులాల షెడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది చర్యలు చేపట్టాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ ఆదేశించారు. గురువారం పుల్లలచెరువు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజిఎస్ మండల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పనులలో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఉన్న ప్రతి జాబ్ కార్డుకు వంద పనిదినాలు సరిపడా పనులు కల్పించి ఉపాధి హామీపై కూలీలకు పనులపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు పనికి వెళ్ళే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు చూడాలని కోరారు. ఉపాధి కూలీలకు వేతనాలు రూ.300లు తగ్గకుండా చెల్లించాలని ఆయన అన్నారు. చెరువులు, కుంటలు, పంటకాలువలు, ఫారంపండ్లు, కొండవాలు కందకాలు పనులు గుర్తించి అంచనా విలువలను వేయాలని అన్నారు. రైతులకు పండ్ల మొక్కలు రోడ్డుకు ఇరువైపులా నాటించాలని సూచించారు. పుల్లలచెరువు మండలంలో 25షెడ్లు, గోకులాల క్రింద మంజూరైనట్లు తెలిపారు. మండలానికి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం అమృత సరోవర్ పథకంలో భాగంగా అన్ని పంచాయితీలలో గ్రామాలకు దగ్గరలో ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవాలని పిడి తెలిపారు. మండలంలో ఉపాధి హామీ పనులను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల ఈఓఆర్‌డి యలక శ్రీనివాస్, ఎన్ఆర్ఈజిఎస్ ఏపిడి నిర్మల దేవి, ఈసి లక్ష్మీనాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు సిఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సాక్షి విలేకరి మృతికి సంతాపం తెలిపిన వైస్ ప్రెసిడెంట్ గుంటక



**వెలిగండ్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన వెలిగండ్ల గ్రామ నివాసి సాక్షి సీనియర్ రిపోర్టర్ బక్క కిషోర్ కుమార్ సాక్షి ప్రింట్ మీడియాలో గత కొన్ని సంవత్సరాలుగా వెలిగండ్ల మండలంలో జర్నలిస్టుగా సేవలందించారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో చనిపోయిన విషయం మండలంలో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే గురువాం వెలిగండ్ల ఆయన స్వగృహం నందు జ్ఞాపకార్థ స్తుతి కూడిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా వైఎస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మండలంలోని ప్రముఖులు, తన తోటి పాత్రికేయ మిత్రులు కిషోర్ కుమార్ అభిమానులు, సహచరులు తదితరులు కార్యక్రమానికి హాజరై కిషోర్ కుమార్ సేవలను గుర్తు చేసుకున్నారు. గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో అందిరికి పరిచయం ఉన్న మంచి వ్యక్తి కిషోర్ కుమార్ అని ఆయన పత్రికా రంగంలో విశేషమైన సేవలు అందించారని ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా నేను సిద్ధంగా ఉంటానని ఆయన భోరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రముఖులు, కిషోర్ కుమార్ అభిమానులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్‌ను సందర్శించిన ఇన్‌ఛార్జీ దద్దాల

**పామూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



పామూరు మండలం బొట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు ఇటీవల నూతంగా సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి రెస్టారెంట్‌ను సందర్శించిన కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసి వ్యాపారం వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ చాంద్ భాషా, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను, షేక్ కాలేషా, ఆవుల భాస్కర్‌రెడ్డి, పేరం కొండారెడ్డి, పల్లపు వెంగళరావు, వార్డు మెంబరు తలుపుల సుశీల, తలుపుల మాల్యాద్రి, ఆవుల రామకృష్ణ మేళంగి దావీదు, యర్రసింగు రమేష్, ఆవుల నవీన్, తలుపుల కిరణ్, ఉపసర్పంచ్ గుంజి రవీంద్ర, సంకె నవీన్, దుద్దికూరి నరేష్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ళ శ్రీను, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రిరాజు, మితికాల వెంకట్, మడతల వెంకటేశ్వరరెడ్డి, మితికాల వెంకట్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, ఈర్ల శ్రీను పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ బాధితులకు సహకారం అందించిన అమీర్ బాబు, కోటిరెడ్డి

**పామూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**





కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అందులో భాగంగా తమ వంతు కృషి ఫ్లోరైడ్ బాధితులకు తమ వంతు విధిగా రూ.50వేలను సహాయ సహకార నిధి కింద అందజేస్తున్నట్లు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ, పామూరు ఫోర్‌మెన్ కమిటీమెంబరు ఇర్రి కోటిరెడ్డిలు తెలిపారు. గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఇరువురు కలిసి చెరో రూ.25వేలు నగదును ఎమ్మెల్యేకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి అభివృద్ధి ప్రదాత,నిత్య ప్రజా సేవకుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో తన సొంత నిధులు ఎంతైనా ప్రజాప్రయోజనాల కార్యక్రమాలకు వ్యయం చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కృషిచేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి రానున్నరోజుల్లో మంత్రిగా పదోన్నతి సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ముఖ్యంగా పామూరు మండలంలోని అనేక గ్రామాల్లో కోట్లాది రూపాయలతో సిమెంటు రోడ్లు రోడ్లు నిర్మించి గ్రామ సీమల అభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గోళ్ళ వీరబాబు, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ, యువనేత బొల్లా నరసింహారావు చౌదరి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ దర్శి మనోహర్ జన్మదిన వేడుకలు

**పామూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



సూర్యచంద్రసేవ సంస్థ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ దర్శి వెంకట మనోహర్ ప్రసాద్ జన్మదిన వేడుకలను పామూరులోని పద్మావతి గెస్ట్ హౌస్ నందు ఎన్డీఏ నాయకులతో పాటు ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీనరసాపురం ఎంపీటీ బొల్లా నరసింహారావు, పామూరు ఫోర్‌మెన్ కమిటీ మెంబరు నబీసాహెబ్ గారి గౌస్‌భాషా, కావేరి రసూల్, జిల్లా మైనార్టీ సంఘం నాయకులు సయ్యద్ అమీర్ బాబు, పామూరు ఆయకట్టు చైర్మన్ పాలపర్తి రమణయ్య, మొబినా మౌలాలి, షేక్ చాంద్‌బాషా, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, ఆర్.ఆర్ రఫీ, పచ్చు మస్తాన్, కోకా వినోద్, అశ్లీమ్ తదితరులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మనోహర్ చేసిన సేవలను ప్రజలకు ఉపయోగపడిన కార్యక్రమాలను వివరించారు. సర్పంచ్‌గా, సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులుగా పామూరుతో పాటు చుట్టు పక్కల ప్రజలకు ఎన్నో సేవలు అందించారని పలువురు కొనియాడారు.

## ట్రాఫిక్ క్రమబద్దీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా : ఎస్పీ

**ముండ్లమూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ముండ్లమూరు మండలంమారెళ్ల గ్రామానికి చెందిన కుంచాల పెద్దనాగరాజు(కార్తికేయ్ కనస్ట్రక్షన్ హైదరాబాద్) ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికతతో కూడిన 6 డీజేఐ ఏఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీసు శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీసు శాఖకు ఒక డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ, పోలీసు శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్‌టీజింగ్, రహదారి ప్రమాదాలు ,దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు,ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/ నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ వీఐపీల బందోబస్తులో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంద,ఇ ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్స్ వినియోగంపై పోలీసు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, దర్శి సీఐ రామారావు, ఎస్సై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## శేషయ్య మృతికి నివాళులర్పించిన మంత్రి డోలా

**టంగుటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం వెలగపూడి గ్రామానికి చెందిన బొడ్డపాటి శేషయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి. టీడీపీ నాయకుడు మృతి చెందడం పార్టీకి తీరని లోటని మంత్రి అన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు శేషయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**టంగుటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

ప్రతి ఒక్క రైతు విశిష్ట గుర్తింపు నంబరు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో వ్యవసాయాధికారి స్వర్ణలత అధ్యక్షతన రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు నంబరును అందజేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య యూనిక్ ఐడీ, ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందిస్తుందని, సొంత భూములు కలిగిన ప్రతి రైతు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రైతులు పొందాలంటే 11 అంకెల గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు ఆయా గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబరుకు లింక్ అయిన ఫోన్ నెంబరును తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## గుత్తివారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని, బైరెడ్డి

**కనిగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలోని బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా- బుజమ్మ దంపతుల ఏకైక కుమారుడు అనిల్ కుమార్, లక్ష్మీ యశస్వినిల వివాహ వేడుకలు పువ్వాడి కన్వెన్షన్ హాల్‌లో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కనగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, టీడీపీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, మోపాడు తెలుగుదేశం నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



జిల్లా సీపీఐ కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, కనిగిరి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, పామూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ యాదాల సాయి కిరణ్, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, పామూరు టీడీపీ నాయకులు ఉప్పలపాటి హరిబాబు, పోతురాజు వెంకటరత్నం, గద్దె శేషు, విశ్వనాధుని సత్యనారాయణ(మణికంఠ స్వామి), వెంగళశెట్టి బాబురావు, కౌలూరి ఖాజా రహంతుల్లా, నరసింగు సాంబశివరావు, మొబీనా మౌలాలి, వాయినేని మాల్యాద్రి, కటకం శివ, ఒగూరి నరసింహారావు,యరసింగు రాయుడు,గుత్తి వారి కుటుంబ సభ్యులు గుత్తి బ్రదర్స్,సుంకరి వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు భారీసంఖ్యలో పాల్గొనివధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## వెట్టిచాకిరి చట్టరీత్యా నేరం

**కనిగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వెట్టిచాకిరి నిర్మూలన దినం సందర్భంగా గురువారం కనిగిరి పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై ప్రజలలో అవగాహన కొరకు ప్రచారం వాహనం ద్వారా వీడియో ప్రదర్శించారు. మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాదిషేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కార్మికుల్ని బలవంతంగా పని చేయించుకోవడం నేరమని అన్నారు. వెట్టిచాకిరి చేయించుకుంటూ తక్కువ వేతనాలు ఇవ్వడం కూడా నేరమేనని అన్నారు. పెద్దవారితో పాటు పిల్లలను కూడా వెట్టిచాకిరి చేయించడం నేరమని తెలిపారు. ఈ నేరానికి ఫైన్‌తో పాటు మూడేళ్లపాటు శిక్షలు ఉన్నాయని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బరాయుడు చెప్పారు. వెట్టి చాకిరి నిరోధించడానికి జిల్లా రెస్క్యూ టీమ్ అప్రమత్తంగా ఉండి, వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తుందని తెలిపారు. రెస్క్యూ చేయబడిన కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దానియల్ జోసఫ్, సీడీపీఓ సరోజిని, ఎంఈఓలు నారాయణరెడ్డి, రామిరెడ్డి, మేనేజర్ ప్రసాద్, మెప్మా సిబ్బంది, ఎస్సై ప్రసాద్‌రెడ్డి, పోలీసు అధికారులు, సచివాలయం, కార్మిక శాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కనిగిరి మండల న్యాయ సేవాధికార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే బియన్

**చీమకుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**





సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ చీమకుర్తి మండలం లో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించిన నిధులను తానే స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి చేతికి అందించారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం, జనసేన పార్టీ క్యాడర్ వెంట రాగా పలు గ్రామాలలో ఎమ్మెల్యే బిఎన్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. చీమకుర్తి మండలం లో అనారోగ్యానికి గురైన మొత్తం 12 మంది 12.79 లక్షల రూపాయలను ఎమ్మెల్యే మంజూరు చేయించుకోవచ్చారు. చీమకుర్తి మండలం నేకునంబాద్ గ్రామంలో బి. యాకోబు కు 57,878 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కును స్వయంగా వారి ఇంటి వెళ్లి అందచేసారు. దేవరపాలెం గ్రామానికి వెళ్లి సోమ గురవయ్యకు 40,013 రూపాయల చెక్కును, సిహెచ్ అనూషకు 66,900 చెక్కును అందించారు. నిప్పట్ల పాడు గ్రామంలో మువ్వ వెంకటేశ్వరరావుకు 61,250 రూపాయల చెక్కు అందించారు. పులికొండ గ్రామంలో మొరబోయిన భార్గవ్‌కు 7 లక్షల రూపాయల చెక్కును, ఎస్ రవికుమార్ కు 36,725 సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే విజయ్ కుమార్ అందించారు. చీమకుర్తి దీన్నేపురంకు చెందిన ఎంగిశెట్టి నాగేశ్వరరావుకు 37 వేల రూపాయల చెక్కును అందించారు. మండలంలోని నేకునాంబాద్, చంద్ర పాడు, పడమటి నాయుడుపాలెం తదితర గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులతో మమేకమయ్యారు. పులికొండలో మినీ గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. చీమకుర్తిలో మర్రి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. మరొక వివాహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## పచ్చదనం, పారిశుద్ధం మన బాధ్యత

## ఘన వ్యర్థాల తొలగింపుకు శ్రీకారం

**చీమకుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



పచ్చదనం పరిశుభ్రత బాధ్యతగా ముందుకు సాగాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారి జి. రాఘవరెడ్డి కోరారు. చీమకుర్తి మండలం రామతీర్థం వీటీసీలో గురువారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారంను స్వచ్ఛత పరిశుభ్రత దినంగా ప్రకటించటం విశేషమని రాఘవరెడ్డి అన్నారు. ఘన వ్యర్థాల వలన కాలుష్యం ఏర్పడి ప్రజల జీవితం ఇబ్బంది పడుతుందని, వ్యర్థాలు తొలగింపుకు ముందుకు వచ్చిన గ్రానైట్ క్వారీ యజమానులను వారు అభినందించారు. ఒంగోలు నుంచి రామతీర్థం సెంటర్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న గ్రానైట్ ఘనవ్యర్థాల తొలగింపుకు ఈ సందర్భంగా శ్రీకారం చుట్టారు. భారీ యంత్రాలను టిప్పర్లను రప్పించి వాటిని తరలింపును ప్రారంభించారు. గనుల శాఖ అధికారి టి రాజశేఖర్, చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, గ్రానైట్ క్వారీ యజమానులు చలువాది బదరీ నారాయణ, షేక్ అజీమ్, క్వారీ కన్సల్టెంట్ సుభాష్కర్ రెడ్డి, పలు క్వారీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**చీరాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అధికారులకు సూచించారు. కారంచేడు, కొమ్మూరు కాలువ దగ్గర చీరాలకు వచ్చు వాటర్ పైపు లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. తక్షణమే ఆ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ తాగునీటి సమస్యతో పాటు పారిశుధ్య పరిస్థితులను చక్కదిద్దాల్సిన బాధ్యత అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**చీమకుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

చీమకుర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రానున్న విద్యా సంవత్సరంలో 5వ తరగతి మరియు ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపాల్ ఎ.ఫ్లొరెన్సు గురువారం ఒక ప్రకటన తెలియజేశారు. మార్చి 6 తేదీ వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరు. ఏప్రిల్ 6 తేదీన ప్రవేశ పరీక్ష ఉందని తెలియజేశారు. ఇతర వివరాలకు పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

## మానవత సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, దుప్పట్లు, మందులు పంపిణీ

**దర్శి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



దర్శి మానవత సంస్థ ఆధ్వర్యంలో 20 మంది పేద లెప్రసీ రోగస్తులకు పౌష్టికాహారం, దుప్పట్లు, మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దర్శి తహశీల్దార్ శ్రావణ్ కుమార్, మల్లారెడ్డిహాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లారెడ్డి, దర్శి మున్సిపాలిటీ కమీషనర్ మహేష్, సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమంను సంస్థ మెడికల్ విభాగం డైరక్టర్ ఎన్‌వీ సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి అడపాల గణేష్, డైరక్టర్లు వివేకానంద స్కూల్ రామాంజనేయులు, రిటైర్డ్ టీచర్ ఎస్ఎన్ సీహెచ్ సుబ్బారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ మానవత సంస్థ చేస్తున్న కార్యక్రమాలను, సంస్థ ప్రతినిధులను, సంస్థ సహకరిస్తున్న దాతలను అభినందించారు. సంస్థకు తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. కమీషనర్ మాట్లాడుతూ మానవత సంస్థ ఎల్లప్పుడు ఎన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు. సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సంస్థ దాతలసహకారంతో అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. సహకరించిన దాతలకు, కార్యక్రమం నిర్వహణకు పాఠశాలప్రాంగణం ఇచ్చిన యాజమాన్యం వారికి అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం

**ముండ్లమూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం, మండల పరిషత్ అధ్యక్షురాలు, సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముండ్లమూరు మండల రెవెన్యూ అధికారి లక్ష్మీ నారాయణ, మండల అభివృద్ధి అధికారి జనార్ధన్, ముండ్లమూరు మండల వైద్యాధికారులు డాక్టర్ జాస్మిన్, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలను గురించి చర్చించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల దర్శిలో ఇంగ్లీష్ సబ్జెక్టులో అతిధి ఉపన్యాసం

**దర్శి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**




దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ విభాగం అతిధి ఉపన్యాసం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ రమణ మాట్లాడుతూ ఇంగ్లీష్ లెక్చరర్ డాక్టర్ ఎన్.షర్మిలా రాణి, కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిధి ఆహ్వానం పంపిన ఇంగ్లీష్ విభాగం ఇన్‌ఛార్జీ కృషిని ఎంతో అభినందించారు. విద్యార్థుల్లో ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడంపై ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగం ఇన్‌ఛార్జీ డాక్టర్ ఏ.నగేష్, మహిళా సాధికారిత సెల్ కన్వీనర్ చిదంబరం ప్రవీణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకోస్‌పై శిక్షణ ఇచ్చిన జిల్లా డీపీఎం సీహెచ్ నరసింహారావు

**ముండ్లమూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండల వెలుగు ఆఫీసు నందు గురువారం వీఓఏలకు వెలుగు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీపీఎం సీహెచ్ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ ఆయన ముఖ్య ఉద్దేశం లోకోస్ అనే ఒక వర్కుకి సంబంధించి పెండింగ్ ఉన్న వాటి అన్నింటిని కూడా పూర్తి చేయించుటలో వీఓఏలకు, సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ఏపీఎం హనుమంతరావు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## రీసర్వేని పరిశీలించిన ఆర్డీఓ శివరామిరెడ్డి

**దర్శి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని బుక్కాపురం గ్రామంలో రీ సర్వే నిర్వహిస్తుండగా గురువారం ఈ రీ సర్వేని సందర్శించి పరిశీలించిన కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి శివరామిరెడ్డి. దర్శి స్పెషల్ ఆఫీసర్ జాన్సన్. ఈ సందర్భంగా వారు రీ సర్వే గ్రామమైన బుక్కాపురం నందు సందర్శించి సంబంధిత రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి తహశీల్దార్ శ్రావణ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన

## రెడ్డిసంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లురెడ్డి

**ముండ్లమూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని కొమ్మవరం గ్రామానికి చెందిన ప్రకాశం జిల్లా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లురెడ్డి గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయం నందు దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన మేకల వెంకటేశ్వర్లురెడ్డి. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేకూరపాడు అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన

## రాష్ట్ర బాలల మక్కుల కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని మద్దిరాళ్లపాడు గ్రామంలోని చేకూరపాడు అంగన్‌వాడీ కేంద్రాన్ని రాష్ట్ర బాలల మక్కుల కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తనిఖీ చేశారు. గతంలో చేకూరపాడు-2 అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించి ఫ్రీ స్కూల్ హాజరు తక్కువగా ఉందని పరిశీలించి హాజరు పెంచుకోవాల్సిందిగా సూచించారు. అలాగే టీహెచ్‌ఆర్ పంపిణీ, స్పాట్ ఫీడింగ్ సక్రమంగానే జరుగుతుందని గమణించి పలు సూచనలు చేసి వెళ్లారు. మరలా ఈ సందర్భంగా కమీషన్ సభ్యురాలు పద్మావతి సందర్శించి అన్ని కార్యక్రమాలు పరిశీలించి బరువులు, ఎత్తులు, క్రాస్ చెక్ చేసుకొని ఫ్రీ స్కూల్ హజరు తక్కువపై తల్లులను సమావేశపరిచి పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాల్సిందిగా వివరించారు. అనంతరం పౌష్టికాహారం అందజేశారు.

## మర్రి కోటమ్మకు నివాళులు

**చీమకుర్తి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



అణగారిన కులాల ఐక్యవేదిక గౌరవ సలహాదారులు మర్రి లక్ష్మీనారాయణ సతీమణి మర్రి కోటమ్మకు పలువురు నివాళులర్పించారు. చీమకుర్తి పల్లపోతు వారి వీధిలోని వారి నివాసం వద్ద గురువారం పలువురు హాజరై కోటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సంతాప సభలో జేఏసీ నాయకులు తేల్లమేకల గాంధీ,పాటిబండ్ల గంగయ్య,పేరం శ్రీనివాసరావు, చింతక్రింది అశోక్ కుమార్, సోమ శేషాద్రి, పిన్నిక శ్రీనివాసరావు, తప్పెట బాబురావు, కడవ రామకృష్ణ,గోపురపు చంద్రం, పుత్తూరి ఆంజనేయులు,బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

14-2Pg5.qxd:14-2Pg5.qxd 01/01/01 7:54 AM Page 1



# ఢిల్లీకి ఇద్దరు డిప్యూటీ సీఎంలు!




## 16 నాటికి కేబినెట్ భర్తీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత ఇపుడు సిఎం అభ్యర్థి ఎంపికపైనే మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రధానిమోడీ అమెరికా పర్యటన నుంచి తిరిగిరాగానే ముఖ్యమంత్రిని ప్రకటించే విధంగా అధ్యక్షుడు జెపినడ్డా కసరత్తులు చేస్తున్నారు. ఢిల్లీ బిజెపి చీఫ్ విరేంద్రసచ్‌దేవా ఇప్పటికే ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతోనూ విడివిడిగా చర్చలుజరిపారు. ఇప్పటివరకూ పరిశీలకుల నియామకాలు దూతల రాక వంటివి లేకపోయినప్పటికీ జెపినడ్డా, హోం మంత్రి అమిత్‌షాలు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం బిజెపి శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సమావేశంలోనే బిజెపి సీఎం అభ్యర్థిని ఎన్నుకుంటారని సమాచారం. ఈసారి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఇద్దరు ఉప ముఖ్యమంత్రులను కూడా నియమించాలని హైకమాండ్ చూస్తోంది. అయితే పెద్ద రాష్ట్రం కాబట్టి యూపిలో ఇద్దరు డిప్యూటి సీఎంలను నియమించినా సహేతుకమేనని కేవలం 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో ఇద్దరు డిప్యూటీలు అవసరమా అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. మినీ ఇండియాను ప్రతిబింబించేలా కొత్తకేబినెట్‌ఎంపిక ఉంటుందని పార్టీనేతలు చెపుతున్నారు. మాజీ సిఎం కేజ్రీవాల్‌ను ఓడించిన జాట్ నేత పర్వేష్‌సింగ్ వర్మ ముందున్నారు. ఆయనతో పాటు సతీశ్ ఉపాధ్యాయ్, విజేందర్‌గుప్తా, ఆశిష్‌సూద్ పవన్‌శర్మ వంటినేలపేర్లువస్తున్నా ఎవ్వరికీ గ్యారంటీలేదు. అయితే పూర్వాంచల్ ఓటర్లు కీలకంగా వ్యవహరించినందున ఈ సారి ఎమ్మెల్యే ఆవర్గంలోని సిక్కులేదా మహిళను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఏది ఎలా ఉన్నా ఈనెల 16 తేదీనాటికి మొత్తం ఢిల్లీ సీఎం, కేబినెట్ నియామకాలను పూర్తిచేస్తారన్న సమాచారం బిజపి నేతలనుంచే వ్యక్తం అవుతోంది.




## వాషింగ్టన్‌లోని బ్లెయిర్ హౌస్‌లో
# ప్రధాని మోడీ బస
### ఎన్నో ప్రత్యేకతలున్న అతిథిభవనం ఇది..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డిసి చేరుకున్నారు. అక్కడ అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోడీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథిగృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లేయర్ హౌస్ ఆయనకు అతిథ్యం ఇస్తోంది.

ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలామంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్‌రూమ్‌లు, మూడు డైనింగ్ హాళ్లు ఉన్నాయి. అత్యాధునిక సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడికి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లేయర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరు దీనికి పెట్టారు.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేశారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం బ్లేయర్ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ యేడాది చివరి నాటికి 1.56 లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది.

నేడు అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డిఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.



## దలైలామాకు భారత్ 'జడ్‌కేటగిరీ' భద్రత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బౌద్ధుల ఆధ్యాత్మిక గురువు దలైలామాకు భారత హోంమంత్రిత్వ శాఖ జడ్‌కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసింది. 89 ఏళ్లున్న దలైలామాకు చైనా మద్దతుదారులనుంచి ముప్పు ఉందని నిఘావర్గాల సమాచారం అందడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం అయినట్లు తెలుస్తోంది. అందువల్లనే హోంశాఖ ఆయనకు భద్రతను అప్‌గ్రేడ్ చేసిందని తెలుస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఉన్న దలైలామా నివాసం వద్ద భద్రత ఉంటుంది. అదనంగా శిక్షణపొందిన డ్రైవర్లు నిఘా సిబ్బంది ఉంటారు. చైనా పాలనను వ్యతిరేకించిన దలైలామా 1959నుంచి భారత్‌లోనే ఉంటున్నారు. బౌగోళిక రాజకీయ ఉద్రిక్తల తీవ్రతను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం ఆయనకు జడ్‌ప్లస్ భద్రతను ఏర్పాటుచేసింది. చైనా మద్దతు గల వ్యక్తులు సంస్థలతో ఆయనకు ముప్పు ఉన్నట్లు అనుమానాలున్నాయి. భిన్న సాంప్రదాయాల ప్రాముఖ్యతనుచైనా నాయకత్వం అర్థంచేసుకోలేదని గతంలో ఆయన విమర్శించారు. ముఖ్యంగా హాన్‌వర్గ ఆధిపత్యం నియంత్రణే ఎక్కువ ఉంటున్నదని తోటి వ్యక్తిగా తనకు చైనా ప్రజలపై ఎలాంటి వ్యతిరేకత ఉండదన్నారు. భారత్‌లోనే తాను నివసిస్తానన్నారు. ఈ క్రమంలోనే హోంశాఖ భద్రత ఏర్పాటుచేసింది.

## ఫెడరల్ ఏజెన్సీలను డిలిట్‌చేయాలంటున్న మస్క్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా ప్రభుత్వంనుంచి ఫెడరల్ ఏజెన్సీలను మొదట డిలీట్‌చేయాలని టెక్ దిగ్గజంఎలాన్‌మస్క్ పేర్కొన్నారు. దుబాయ్‌లో జరిగే వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో వర్చువల్ విధానంలో ప్రసంగిస్తూ గురువారం పైవిధంగా వ్యాఖ్యలుచేసారు. కలుపు మొక్కలను కూకటివేళ్లతో తొలగించకపోతే వేగంగాపెరుగుతాయన్నారు. చాలామంది యుఎస్‌ఎయిడ్‌గురించి మాట్లాడతారు. నేషనల్ ఎండోమెంట్‌ఫర్ డెమక్రస్ ఉంది. నేను సరే అది ఎంతవరకూ ప్రజాస్వామ్యాలను సాధించింది. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడంపై ట్రంప్ హయాంలో అమెరికాకు ఎంతమాత్రం ఆసక్తిలేదని అన్నారు. గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా ఒత్తిడి సృష్టించిన సందర్భాలున్నాయి. అమెరికాలో వైవిధ్యం, సమానత్వం, సమ్మిళిత వర్క్ విధానానికి ట్రంప్ ముగింపు పలికారన్నారు. ఎక్స్ సామాజిక వేదిక అభివృద్ధిచేసిన గ్రోక్-3 ఎఐ చాట్‌బాట్‌మరో రెండు వారాల్లో సిద్ధం అవుతుంది. ఇది ఒకరకంగా భయపెట్టేదని మస్క్ వ్యాఖ్యానించారు. తన బోరింగ్ కంపెనీతో కలిసి దుబాయ్‌లూప్ ఏర్పాటుచేయాలనే ప్లాన్‌నుప్రకటించారు. డోజ్ బాస్ హోదాలో ట్రంప్ సహకారంతో అమెరికా ప్రభుత్వ ఏజెన్సీలపై పట్టు బిగించిన క్రమంలో తొలిసారి ఈసదస్సుకు రావడం ప్రాధాన్యతను పెంచింది. అమెరికాలోసుమారు 75 వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు



రాజీనామాలకు సిద్ధం అయ్యారు. ట్రంప్ ప్రకటించిన బైఅవుట్ ఆఫర్‌ను వారు స్వీకరించారు. అమెరికాలో మొత్తం 23 లక్షలమంది ఉద్యోగులకు ఈ ఆఫర్‌ను పంపించారు. ట్రంప్‌సర్కారు ప్రభుత్వ ఏజెన్సీల్లో భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని ఏజెన్సీల్లో ఈ తగ్గింపులు 70శాతంవరకూ ఉండవచ్చనిసమాచారం. ప్రభుత్వ వ్యయాల నియంత్రణను మస్క్ ఆధ్వర్యంలోని డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీనే చూస్తోంది. ప్రభుత్వ వ్యయాల్లో సుమారు లక్షకోట్ల డాలర్ల కోతను విధించే లక్ష్యంతో ఉన్నట్లుమస్క్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## మార్చి చివరినాటికి భూమిపైకి సునీతా విలియమ్స్

**కేప్‌కేనరవాల్, ఫిబ్రవరి 13:** అంతరిక్షకేంద్రంలో అనూహ్యపరిస్థితుల్లో చిక్కుకుపోయిన భారతసంతతి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ నిర్ణీత గడువుకు ముందుగానే భూమికి చేరుకుంటారని అంచనా. ఆమెతోపాటు అక్కడే ఉన్న బుచ్ విల్మోర్‌కూడా కిందిక వస్తారు. మార్చిలో వారిద్దరినీ భూమికి తీసుకువచ్చేందుకు స్పేస్ ఎక్స్ సంస్థ వ్యోమనౌకను పంపనున్నదని నాసా ప్రకటించింది. సునీత విల్మోర్ అంతరిక్ష కేంద్రానికిచేరి గత వారానికి ఎనిమిది నెలలు పూర్తయ్యాయి. రీషెడ్యూలుప్రకారం అన్నీ సవ్యంగా జరిగితే మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటివారంలో వీరు భూమిపైకి తిరిగి వస్తారని నాసా వెల్లడించింది. అంతకంటేముందే వచ్చిన ఆశ్చర్యంలేదని ప్రకటించింది. మార్చి 12నాటికి భూమికి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని స్పేస్‌ఎక్స్10 మిషన్‌కోసం గతంలో ఉపయోగించిన క్రూడ్రాగన్ క్యాప్సూల్‌ను ఉపయోగించనున్నట్లు సమాచారం. గత ఏడాదిజూన్‌లో బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో ఐఎస్‌ఎస్‌కి వెళ్లారు. వారం రోజులు మిషన్‌కోసం వెళ్లిన వ్యోమగాములు స్టార్‌లైనర్‌లో సాంకేతికలోపంతో అక్కడే చిక్కుకుపోయారు. జూన్6న ఇద్దరూ అంతరిక్షంలోకి వెళ్లగా అదేనెల 14న భూమికి రావాలి. కానీ స్టార్‌లైనర్ హీలియం లీకేజి నేపథ్యంలో ప్రయాణం వాయిదాపడింది. ఇద్దరు వ్యోమగాములను తిరిగిభూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా ఏర్పాట్లుచేసింది. ఇందుకోసం స్పేస్ ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఫిబ్రవరి 2025లో తిరిగిభూమికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆప్రయత్నాలు విఫలం కావడంతో మరోనెలరోజులపాటు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## బెడిసి కొట్టిన బ్యాంకాక్ ట్రిప్..
### మహారాష్ట్ర మాజీ మంత్రి కుమారుడి నిర్వాకం!

**ముంబయి, ఫిబ్రవరి 13:** అతడో మాజీ మంత్రి తనయుడు. ఇంట్లో చెప్పకుండా స్నేహితులతో కలిసి బ్యాంకాక్ ట్రిప్ వేశాడు. ఇందుకోసం ప్రత్యేకంగా ఛార్టర్డ్ విమానాన్ని బుక్ చేసుకుని జాలీగా బయల్దేరాడు. అంతా బాగానే ఉందనుకునేలోపు విమానం మళ్లీ ఎక్కిన చోటుకే వచ్చి ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగా కిడ్నాప్ అంటూ తండ్రి ఫోన్ చేయడంతో అతడి బ్యాంకాక్ ప్లాన్ బెడిసికొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ హైడ్రామా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్ర మాజీ మంత్రి, శివసేన నాయకుడు తానాజీ సావంత్ కుమారుడు రిషిరాజ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి బ్యాంకాక్ బయల్దేరాడు. పుణె ఎయిర్‌పోర్టు నుంచి వారిని తీసుకెళ్లిన ఛార్టర్డ్ విమానం మార్గమధ్యంలో ఉండగా తన కుమారుడిని కిడ్నాప్ చేశారంటూ తానాజీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు డిజిసిఎ సాయంతో విమానాన్ని వెనక్కి రప్పించారు. అప్పటికే అండమాన్ వరకు వెళ్లిన ఆ విమానం వెనక్కి మళ్లింది. బ్యాంకాక్ వెళదామనుకున్నవారు పుణెలో దిగడంతో రిషిరాజ్, అతడి స్నేహితులు షాక్ అయ్యారు. విచారణలో వారి రహస్య ట్రిప్ బయటపడింది. ఛార్టర్డ్ విమానాన్ని నడుపుతున్న ప్రైవేట్ కంపెనీ ఈ వ్యవహారంపై స్పందించింది. తొలుత మాకు ప్రయాణికుడి కుటుంబసభ్యులనుంచి ఫోన్ కాల్ వచ్చింది. విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించాలని కోరారు. కానీ మేందాన్ని నమ్మలేదు. కొన్నిసార్లు ఇలాంటి ఆకతాయి ఫోన్లు వస్తుంటాయని అనుకున్నాం. కానీ ఆ తర్వాత విమానయాన శాఖ, డిజిసిఎ నుంచి వెరిఫికేషన్ తీసుకున్నాం. ఇదో కిడ్నాప్ కేసు అని, దీన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ధృవీకరించుకున్న తర్వాత విమానాన్ని వెనక్కి మళ్లించాం అని ఎయిర్‌లైన్ సిబ్బంది వెల్లడించారు. సాధారణంగా సాంకేతిక లోపం, లేదా మెడికల్ ఎమర్జెన్సీ ఉన్నప్పుడు విమానాన్ని ఇలా వెనక్కి మళ్లిస్తాం. కానీ, ప్రయాణికులపై క్రిమినల్ కేసు కారణంగా వెనక్కి తీసుకురావడం ఇదే తొలిసారి. ల్యాండ్ అయ్యాక సిఐఎస్‌ఎఫ్ అధికారులు వచ్చి వారిని బయటకు తీసుకెళ్లారు అని ఎయిర్‌లైన్ సిబ్బంది వివరించారు.

## అమెరికాలో కోడిగుడ్ల కొరత




### విక్రయాలపై పరిమితి విధిస్తున్న స్టోర్లు
### ధరలు మరో 20శాతం పెరిగే సూచన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికాలో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల వీటి ధరలు 15శాతం పెరగ్గా.. ఈ యేడాదిలో మరో 20 శాతం పెరిగే అవకాశాలున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా వీటి లభ్యత భారీగా తగ్గడమే ఇందుకు కారణం. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులే కనిపిస్తుండగా.. కొన్నిచోట్ల 'నో ఎగ్స్' బోర్డులు దర్శనిమస్తుండటం గమనార్హం. దీంతో గుడ్ల విక్రయంపై పరిమితి విధిస్తున్న స్టోర్లు ఒక్కరికి గరిష్ఠంగా రెండు, మూడు ట్రేలు మాత్రమే ఇస్తున్నాయి.

అమెరికాలో కొంతకాలంగా బర్డ్ ఫ్లూ వ్యాప్తి పెరిగింది. దీంతో గతేడాది ఒక్క డిసెంబరులోనే సుమారు 2.3 కోట్ల కోళ్లను వధించినట్లు అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాలు పేర్కొన్నది. ఓహాయో, మిస్సోరీలలో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో లెక్కల ప్రకారం.. గతేడాది జనవరిలో డజను కోడిగుడ్ల ధర 2.52 డాలర్లుగా ఉండగా.. డిసెంబరు నాటికి అది 4.15 డాలర్లకు పెరగగా, ఇప్పుడది 7.34 డాలర్లకు చేరింది. రానున్న రోజుల్లోనూ మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ధరలు పెరుగుతున్న దృష్ట్యా అధిక మొత్తంలో కొనుగోలు చేసేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు. దీంతో వీటి కొనుగోలుపై సూపర్‌మార్కెట్లు పరిమితి విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ట్రేడర్ జో వంటి స్టోర్లు రోజుకు ఒకరికి డజను మాత్రమే ఇస్తుండగా.. హోల్ ఫుడ్స్ వంటి సంస్థలు మూడు కార్టన్‌లు, క్రోగర్ స్టోర్ రెండు డజన్లు తీసుకునేందుకు మాత్రమే అనుమతిస్తున్నాయి. ఈ పరిస్థితి హోటళ్లపై పడినట్లు తెలుస్తోంది. వాఫిల్ హౌస్ వంటి రెస్టారెంట్లు గుడ్డుపై 50శాతం అదనపు రుసుం వసూలు చేస్తున్నాయి.

## రూ. 6,500 కోట్ల బిట్‌కాయిన్ల కోసం
# ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలుకు సిద్ధం!
### సమాచారమున్న హార్డ్‌డ్రైవ్ పోగొట్టుకున్న బ్రిటన్ టెకీ..



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** ఒక హార్డ్‌డ్రైవ్ పొరపాటున చెత్తలో పడిపోవడంతో దానిని గుర్తించేందుకు ఏకంగా చెత్తకుప్పనే కొనుగోలు చేయాలని బ్రిటన్‌కు చెందిన ఓ టెకీ సిద్ధపడ్డాడు. చెత్తకుప్పలో వెతికేందుకు కోర్టు నిరాకరించడంతో ఈ నిర్ణయానికొచ్చాడు. ఆ డ్రైవ్‌లో రూ. వేల కోట్ల విలువచేసే బిట్‌కాయిన్ల డేటా ఉండటమే అందుకు కారణం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. కంప్యూటర్ ఎక్స్‌పర్ట్ అయిన జేమ్స్ హోవెల్స్‌ది బ్రిటన్. 2013లో 8 వేల బిట్‌కాయిన్‌ల సమాచారాన్ని ఆయన ఓ హార్డ్ డ్రైవ్‌లో భద్రపరచుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 6,500 కోట్ల పైమాటే. అయితే అతడి భాగస్వామి దానిని పొరపాటున చెత్తలో పారేశారు. దాంతో కొన్నేళ్లుగా దానికోసం వివిధ మార్గాల్లో హోవెల్స్ వెతుకుతూనే ఉన్నాడు. తాను ఉండే ప్రాంతంలోని చెత్తనంతా సౌత్‌వేల్స్‌లోని చెత్తకుప్పలో పోస్తారు. అయితే ఆ సైట్‌ను మూసివేయనున్నట్లు ఇటీవల స్థానిక యంత్రాంగం న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ ప్రకటించింది. అలాగే ఆ భూమిలో కొంతభాగాన్ని సోలాల్ ఫామ్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. దాంతో అక్కడ తన హార్డ్ డ్రైవ్ కోసం వెతకడం ఇక వీలుపడదని గుర్తించిన హోవెల్స్.. కోర్టును ఆశ్రయించారు.

'దానిని ఇప్పట్లో మూసివేయరన్న ఆలోచనలో ఉన్న నాకు ఈ ప్రకటన షాకింగ్‌గా అనిపించింది. అక్కడ వెతకడం వల్ల దగ్గర్లోని ప్రజలపై తీవ్ర ప్రభావం ఉంటుందని హైకోర్టు నా అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో ఆ సైట్ మొత్తం కొనాలనే ఆలోచన వచ్చింది. న్యూపోర్ట్ సిటీ కౌన్సిల్ నుంచి యథాతథంగా దానిని కొనడానికి ఆసక్తిగా ఉన్నారు. దీనిపై నా భాగస్వాములతో కూడా చర్చించాను' అని తెలిపారు. కాగా, అతడి బిట్‌కాయిన్ వాలెట్ వివరాలు ఆ హార్డ్‌డ్రైవ్‌లో ఉన్నాయి. ఒకవైపు బిట్‌కాయిన్ రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ తరుణంలో ఆ లక్ష టన్నుల చెత్తలో అది ఎక్కడుందో అసలు ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. హోవెల్స్ ప్రయత్నాలు ఫలిస్తాయో లేదో చూడాలి.

క్రిప్టో కరెన్సీ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్న డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రావడంతో బిట్ కాయిన్ విలువ అమాంతం పెరిగింది. ఒక దశలో దాని విలువ 1,00,000 డాలర్లకు చేరగా.. ప్రస్తుతం వేల డాలర్లకు పైన ఉంది.

## లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆర్థిక చట్టానికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 1961 నాటి ఆదాయపు పన్ను చట్టంస్థానంలో కొత్త చట్టాన్ని పార్లమెంటులోప్రవేశ పెట్టారు. విపక్షాలకు చెందిన కొందరు సభ్యులు వాకౌట్ కూడా చేసారు. మరికొందరు ప్రతిపక్ష నాయకులు ఈ బిల్లుకు సంబంధించి తీవ్రస్థాయిలోప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ మనిష్ తివారి ఆర్‌ఎస్‌పి ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్‌లు ఈ కొత్త బిల్లు పాత చట్టంకంటే మరింత సంక్లిష్టంగా ఉందని అన్నారు. తృణమూల్ ఎంపి సౌగతారాయ్ కూడా కొత్తబిల్లు కేవలం యాంత్రీకంగా వచ్చింది మాత్రమేనన్నారు. నిర్మలా బదులిస్తూ ఎంపిల అభిప్రాయం తప్పని అన్నారు. 800కుపైగా సెక్షన్లు ఉన్నస్థానంలో కేవలం 536 మాత్రమే రూపొందించామని అన్నారు. ఆర్థికమంత్రిత్వశాఖ కొత్త పన్ను వ్యవస్త ఐదు కీలకసూత్రాల ఆధారంగా రూపొందించామని అత్యంత సరళంగా ఉండేవిధంగా ఈచట్టం అమలుకు తెస్తున్నట్లు చెప్పారు. ఐదు సూత్రాలను ఆమె వివరిస్తూ ఎస్.ఐ.ఎం.పి.ఎల్.ఇ.లను మాట్లాడుతూ క్రమబద్ధీకరించిన వ్యవస్థ, భాష, సమీకృత,సంక్షిప్త, కనిష్టస్థాయిలో లిటిగేషన్, ఆచరణాత్మకంగాను, పారదర్శకంగాను, నేర్చుకుని సొంతంగా అమలు చేసేవిధంగా సమర్థవంతమైన పన్ను సంస్కరణలు తీసుకువస్తున్నట్లు చెప్పారు. పాతచట్టానికి ఎన్నో మార్పులు తెచ్చామన్నారు. పదాలు కూడా సగానికిపైగా తగ్గించామని, సెక్షన్లు,అధ్యాయాలు కూడా కుదించినట్లు ఆమెచెప్పారు. కొత్త బిల్లును మూజువాణి ఓటు ఆధారంగా ఆమోదింప చేసేందుకు లోక్‌సభలో కృషిచేసారు. ప్రవేశపెట్టే సమయంలో వ్యతిరేకించినా కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందినట్లు తెలుస్తోంది. వెనువెంటనే ఈ బిల్లును సీతారామన్ జెపిసికి నివేదించారు. కొత్త పన్ను ప్రతిపాదనలు పరిశీలించి మార్పులు సూచిస్తుందని, అవసరమైతే మరోసారి సభలో ప్రవేశపెట్టడం జరుగుతుందని సీతారామన్ అన్నారు. జెపిసి తన నివేదికను మార్చి 10వ తేదీలోపు ఇవ్వాల్సి ఉంటుంది. అంటే బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో ఈ నివేదిక సభలోకి రావాలిస ఉంటుంది. ఈ కమిటీని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రకటిస్తారు.

## జెలెన్‌స్కీకి వరుస షాకులిస్తున్న డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి వరుస షాక్‌లిస్తున్నారు. కీయవ్‌నాటో సభ్యత్వం ఆచరణాత్మకంగా సాధ్యంకాదని తేల్చి చెప్పారు. ఉక్రెయిన్‌తో శాంతిచర్చల్లో రష్యా ప్రధాన డిమాండ్లలో ఇది కూడా ఒకటి. ఆయన పుతిన్‌తో 90 నిమిషాలు ఫోన్‌కాల్‌మాట్లాడిన తర్వాతనే నాటో సభ్యత్వం సాధ్యంకాదని చెప్పేసారు. రష్యా అధినేత పుతిన్‌తో తాను ఈ శాంతిచర్చలకోసం తొలిసారి సౌదీ అరేబియాలో భేటీకావచ్చని ఓవల్ ఆఫీస్‌లోనే చెప్పిన ట్రంప్ తేదీలు ఫిక్స్ కాలేదన్నారు. ఈ భేటీలో సౌదీ యువరాజుకూడా భాగస్వాములవుతారన్నారు. శాంతిచర్చలు వెంటనే మొదలవుతాయని అన్నారు. రష్యా ఆక్రమణలో ఉన్న భూమిని ఉక్రెయిన్‌తిరిగి పొందే అవకాశాలు లేవని ట్రంప్ బాంబు పేల్చారు. క్రిమియా సహా రష్యా ఆక్రమణల్లోని ప్రాంతాలపై ఉక్రెయిన్ ఆశలు సన్నగిల్లాయి. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్‌మాట్లాడుతూ ట్రంప్ రష్యాలో పర్యటించాలని పుతిన్ ఆహ్వానించారన్నారు. ఇక ట్రంప్‌తో ఫోన్‌కాల్‌పై జెలెన్‌స్కీ స్పందిస్తూ సమగ్ర చర్చలుజరిగాయని, కీయవ్‌లో నిజమైన శాంతిని తీసుకొచ్చేందుకుఏంచేయాలనే అంశంపై మాట్లాడుకున్నామన్నారు. పుతిన్, రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా శక్తి చాలని తానుభావిస్తున్నట్లు జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్‌పై మ్యూనిచ్‌లో జరగనున్న సమావేశంలో జెలెన్‌స్కీ అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ విదేశాంగమంత్రి మార్కో రుబియోతో భేటీ కానున్నారు. మూనిచ్‌భద్రతా సదస్సులో ఉక్రెయిన్‌యుద్ధంపైనే ప్రధానచర్చజరుగుతుందని అంచనా. తర్వాత ట్రంప్ శాంతిప్రక్రియ ప్రారంభిస్తారు.

## సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉంది..
### కీలక ప్రకటన చేసిన భారత సైన్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారత్, పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. భారత్, పాక్ సైన్యాలమధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఇడి పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలంరేగింది. కానీ ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాం. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదు అని భారత సైన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. చెదురుమదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకున్నాయి. సైన్యం అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. జమ్ముకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో కాల్పుల విరమణ ఉల్లంఘన చోటు చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వార్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు భారీగా ప్రాణనష్టం జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే మృతులసంఖ్య మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పులవిరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ యేడాదిలో ఇదే తొలి ఘటన.

14-02pg6exHMNWJQE.qxd:14-02pg6exHMNWJQE.qxd 01/01/01 9:20 AM Page 1



# సాగునీటి పనుల్లో జాప్యం రానివ్వద్దు

## 2027 లక్ష్యంగా పోలవరం పనులు జరగాలి

## త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును సందర్శిస్తా: సిఎం చంద్రబాబు

**జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు**

విజయవాడ , ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:సాగు,మంచినీటి ప్రాజెక్టు పనుల్లో నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు జరగాల్సిందే అని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ విషయంలో అలసత్వాన్ని ఎంత మాత్రం సహించనన్నారు.గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి తీరని ద్రోహం చేసిందన్నారు..వాటిని సరిదిద్ది, ప్రజలకు సాగునీరు అందించాలంటే. నిబద్ధతతో ఇరిగేషన్ శాఖ పనితీరు ఉండాలన్నారు. కీలకంగా పోలవరంవంటి భారీ ప్రాజెక్టుల్లో ఈ రోజు వేగవంతంగా పనిజరగా లన్నారు.ఈ నెలకు ఎంత పని జరగాలనేది టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారుజ. ఆ దిశలో పనులు పూర్తి చేయగలిగామా లేదా అనేది చూడాలని సిఎం చంద్రబాబు అన్నారు.అంచనాలకు అనుగుణంగా పనులు జరగకపోతే..ఇటు అధికారులు, అటు కాంట్రాకురు బాధ్యత ఉంటుందని సిఎం స్పష్టం చేసారు. అనుమతులు ఉండి, నిధుల సమస్యలులేని ప్రాజెక్టుల్లో జాప్యానికి సహించేది లేదని అన్నారు. ఇరిగేషన్ శాఖపై సచివాలయంలో సిఎం నారా చింద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించాలన్నారు.. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టుల పనులు, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులపై సిఎం సమీక్ష చేశారు. ముందుగా పోలవరం పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచారు. మొత్తం 1379 మీటర్ల డయాఫ్రం నిర్మాణం జరగాల్సి ఉందన్నారు...గత నెల ప్రారంభమైన డయాఫ్రం వాల్ పనుల్లో ఇప్పటి వరకు
51 మీటరు పూరిత అయిందని...ఇంకా 1328 మీటరు పూర్తి చెయ్యాలని అధికారులు వివరించారు. పోలవరం కుడి, ఎడమ కాలువ కనెక్టివిటీ పనుల్లో కొంత జాప్యం ఉందని అధికారులు చెపపగా....పనులు వేగవంతం చెయ్యలని...వచ్చే సమీక్ష నాటికి ప్రోగ్రస్ వివరించాలని సిఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులను 2027 డిసింబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. పోలవరం. ఎడమ కాలువ సామర్ధ్యం విషయంలో మొదట ఎంత సామర్ధ్యం (17500 క్యాసెక్కులు) డిజైన్ చేశారో..అంతే సామర్ధ్యం మేర నిర్మాణ చేపట్టాలని సిఎం సూచించారు. అనుమతులు, నిధులు ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరగాలని సిఎం సూచించారు. 2025 జూన్ నాటికీ ఎడమ కాలువ పనులను ఖచ్చితంగా పనులు పూరిత చెయ్యాలని సిఎం ఆదేశించి పోలవరం ఎడమ కాలువ పనుల పూర్తి చేసి నీళ్ళు విశాఖకు తీసుకుని వెళ్ళే సమయానికి ,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు అందుబాటుల్లకి రావాలన్నారు. గోదావరి నీటి ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు మళ్ళించే అవకాశం లభిస్తుందని సిఎం అన్నారు.. చింతలపూడి ఎత్తిపోతల పనులకు సంబంధించి
కోర్టుల్లో ఉన్న సమస్యలు పరిషసరించి పనులు గాడిలో పెట్టాలని సిఎం సూచించారు. వెలిగొండ విషయంలో జరుగుతున్న జాప్యంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నా చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని....ఆ ప్రాంత అవసరాలు గుర్తించి 201419 మధ్యలో అత్యంత ప్రాధాన్యం ఇచ్చి పనులు ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం డ్రామాలు చేసి పూర్తికాని ప్రాజెక్టున ప్రారంభోత్సవాలు చేసింది..దీని వల్ల ఆ ప్రాంత వాసులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. 25 ఏళ్ల క్రితం అనుకున్న ప్రాజెక్టు నేటికీ పూర్తికాకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించిన సిఎం...ఈ ప్రాజెక్టుపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన మోసాలను కూడా ప్రజలకు వివరించి..మనం ఎలా న్యాయం చెయ్యబోతున్నామో కూడా చెప్పాలని అన్నారు. అధికారులు ఈ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని తాను కూడా ఈ ప్రాజెక్టును సందర్శించి త్వరితగతిని ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపడతానని సిఎం అధికారులకు సూచించారు. పోలవరం- బనకచర్ల కార్పొరేషన్‌రాష్ట్రాన్ని కరువు రహితంగా మారుస్తుంది బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పట్టాలెక్కించాలని సిఎం అన్నారు. పోలవరం బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. దీనిపై కసరత్తు చేయాలని ఆదేశించారు. నిధుల సమీకరణకు కేంద్రంతో చర్చిస్తున్నామని...దీనిపై పలు ఆలోచనలు ఉన్నట్లు సిఎం తెలిపారు. ఇకపోతే పంట కాలువల ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ ను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే అంశాన్ని సిఎం ప్రస్తావించారు. ఇరిగేషన్ డెవల్మెంట్ కార్పొరేషన్ కింద ఉన్న వెయ్యికిపైగా చిన్న లిఫ్ట్‌లనుమళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపైనా సమీక్షలో చర్చించారు.భూగర్భ జలాల పెంపు నా కభూగర్భ జలాల పెంపు అంశంపై తాను మొదటి నుంచి ప్రయత్నం చేస్తున్నానని సిఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సైతం భూగర్భ జలాల పెంపునకు అనేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భూమిలో 3 నుంచి 9 మీటర్లలోపు భూగర్భ జాలాల లభ్యత ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్లలో నీటిని సమృద్ధిగా ఉంచి బెస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేయడంతో పాటు....భూమిలో నీటి లభ్యత పెంపు కోసం కూడా అన్ని శాఖలు కలిసి పని చేయాలని సిఎం అన్నారు. భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక కోసం పంచాయతీ రాజ్, ఫారెస్టు, ఇరిగేషన్, వ్యవసాయ, మునిసిపల్ శాఖ మంత్రులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రౌండ్ వాటర్ పెంపు, పచ్చదనం పెంపుపై కమిటీ కసరత్తు చేసి సూచనలు చేస్తుందని అన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు...ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



కోర్టు ఆవరణలో ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

# మహిళా న్యాయమూర్తిపై దాడికి నిందితుడి యత్నం

### దేహశుద్ధి చేసిన కొందరు న్యాయవాదులు!

### నేడు లాయర్ల విధుల బహిష్కరణ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** పలు కేసు నిమిత్తం కోర్టుకు హాజరైన నిందితుడు మహిళా జడ్జిపై దాడికి ప్రయత్నించాడు. దీంతో న్యాయస్థానం ఆవరణలో తీవ్రకలకలం నెలకొంది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం జరిగింది. అత్తాపూర్ సిక్ విలేజ్ కు చెందిన కరణ్‌సింగ్ అలియాస్ సర్దార్ చీమకుర్తి (22) వివిధ కేసులలో నేరస్తుడు. అరెస్టై చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. కరణ్‌సింగ్‌ను గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరిచి విచారణ చేపట్టారు. రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ అదనపు సెషన్‌జడ్జి హరీష నిందితుడు కరణ్‌సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు.
అయితే జైలులో జరుగుతున్న ఇబ్బందులను గురించి జడ్జికి చెప్పే ప్రయత్నం చేశాడు. అలాగే నిందితుడు కరణ్‌సింగ్ జడ్జిపై చెప్పును విసిరినట్లు విశ్వసనీయ సమాచారం. దాంతో జడ్జితోపాటు న్యాయవాదులు సిబ్బంది అక్కడ ఉన్నవారు ఒక్కసారి షాకయ్యారు. అప్రమత్తమైన పోలీసులు నిందితుని అక్కడి నుంచి తీసుకు వెళ్తుండగా కొందరు న్యాయవాదులు నిందితుడికి దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. జడ్జిపై జరిగిన దాడిని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బార్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుడికి కఠిన కారాగార శిక్ష విధించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. జడ్జి పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం తెలంగాణ వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో విధులు బహిష్కరి స్తున్నట్లు ఆయన తెలిపారు. జడ్జిపై దాడికి నిరసనగా కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆందోళనకు దిగారు. కాగా నిందితుడిని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




# మాలలకు అన్యాయం జరిగే వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం

### మాల సంఘాల జెఏసి చైర్మన్ జి.చెన్నయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేసిన అశాస్త్రీయ వర్గీకర ణను వ్యతిరేకిస్తున్నాం మాలసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాలలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రీసర్వే చేసినట్టుగా ఎస్సీల జనాభాను రీసర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. త్వరలో లక్షలాది మంది మాలలతో హైదరాబాదులో భారీ సభను నిర్వహిస్తామని శుక్రవారం నిర్వహించే తెలంగాణ బంద్‌తో మాల సంఘాల జేఏసీ కి సంబంధం లేదు దీన్ని మాల సమాజమంతా గమనించాలన్నారు. మాలలకు జరిగే అన్యాయంపై మాట్లా డని మాల ఎంఎల్ఏ లు పదవులకు రాజీ నామా చేయాలని చెన్నయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15 తరువాత జేఏసీ నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెన్నయ్య పేర్కొన్నారు.

### హీరో నాగార్జున పరువునష్టం కేసు

# నాంపల్లి కోర్టుకు హాజరైన మంత్రి కొండా సురేఖ

### కేసు విచారణ 27కు వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** టాలీవుడ్ హీరో నాగార్జున దాఖలు చేసిన పరువునష్టం కేసుకు సంబంధించి మంత్రి కొండా సురేఖ గురు వారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా సురేఖ తరపున ఆమె న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే హీరో నాగార్జునతోపాటు ఆయన తనయుడు నాగచైతన్య, కోడలు సుప్రియ, ఇతర కుటుంబసభ్యులు కోర్టులో వాంగ్మూలం ఇవ్వ డం తెలిసిందే. నాగార్జున తరపున వాదించిన న్యాయవాది అశోక్‌రెడ్డి బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు. ఈ నేపథ్యంలో కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురా లని ఆయన కోర్టుకు విన్నవించారు. మంత్రి సురేఖ తరపున ఆమె న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను న్యాయమూర్తి ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశారు.

# మొయినాబాద్ ఫాంహౌస్‌లో కోడి పందేల రగడ

### ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసుల నోటీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల తోల్కట్టలో ఫాం హౌస్‌లో వెలుగుచూసిన కోడి పందాల రగడపై ఫాం హౌస్ యజ మాని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. నాలుగు రోజుల్లో తమ ముందు హాజరై అన్ని వివరాలు తెలపాలని అందు లో కోరారు. ఫాం హౌస్‌ను ఎంత మందికి లీజుకు ఇచ్చారు...? లీజు దారులు ఎవరు? ఇక్కడ జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాల గురించి మీకు తెలుసా? అనే ప్రశ్నలతో కూడిన నోటీసులను బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు అందించినట్లు తెలిసింది. లీజులకు సంబంధించిన పత్రాలు అన్నింటిని తమకు అం దించాలని పోలీసులు కోరారు. మంగళవారం రాత్రి వేళ ఈ ఫాం హౌస్‌లో కోడి పందా లు సాగుతున్న సమయంలో సైబరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించి 61 మందిని అదుపులోకి తీసుకోవడం విదితమే. వీరి వద్ద నుంచి 30 లక్షల రూపాయల న గదు, జూద క్రీడల్లో ఉపయోగించే కోటి రూపాయల విలువైన బెట్టింగ్ కాయిన్లు లభ్యమవడం విదితమే. దీంతో పాటు 50 కార్లు, 80 పందెం కోళ్లన పోలీసులు జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే కావడం గమనార్హం. కోడి పందాలను వీక్షించేందుకు ఫ్లడ్ లైట్లు, టెంట్లు ఏర్పాటు చేయడం విశేషం. పోలీసు లు అదుపులోకి తీసుకున్న వారికి నోటీసులు ఇచ్చి పంపించి వేయగా పారిపో యిన వారి కోసం గాలింపు చేబట్టారు. కాగా కోడి పందాలు జరిగిన ఫాం హౌస్ బిఆర్ఎ స్ ఎంఎల్‌ఏసి పో చంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా తేలడంతో పోలీసులు గురువారం నాడు ఆయనకు నోటీసులు జారీ చేశారు.

# నేడు కులగణన, వర్గీకరణపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్

### సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** కులగణన, వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ గాంధీభవన్ వేదికగా శుక్రవారం చేపడుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నేతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. తొలుత గాంధీ భవన్ లో జరుగబోయే కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి పాల్గొననున్నారు. మద్యాహ్నం 2 గంటలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ డిప్యూటీ సిఎం భట్టి చేయబోతున్నారు. సబ్‌కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కో చైర్మన్ మంత్రి దామోదర్ రాజా నర్సింహా, సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం, సీతక్క, ఎంపి మల్లు రవిలతో పాటు ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ పాలొన్నారు.

# దక్షిణాది టిబెటియన్ బౌద్ధమత కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన

### మైసూర్‌లోని బైలకుప్పేకు రాక
### గోల్డెన్ టెంపుల్‌సహా పలు చారిత్రక ప్రదేశాల సందర్శన
### సమస్యలను వివరించిన టిబెటియన్ శరణార్థులు
### నేటి ఉదయం దలైలామాతో భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండ్రోజుల పర్యటనలో భాగంగా కర్ణాటకలోని మైసూర్ జిల్లాలోని టిబెటియన్ శరణార్థుల పునరావాస కేంద్రమైన బైలకుప్పేకు చేరుకున్నారు. 1950లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన సమయంలో వేలాది మంది టిబెటియన్ శరణార్థుల ఇండియాకు తరలివచ్చారు. వీరందరికీ కేంద్ర ప్రభుత్వం కర్నాటకలోని మైసూర్ జిల్లా బైలకుప్పే ప్రాంతంలో పునరావాసం కల్పించింది. వీరికి నివాసాలను ఏర్పాటు చేయడంతోపాటు వ్యవసాయం చేసేందుకు అనువుగా 15 వేల ఎకరాలకుపైగా అటవీ స్థలాన్ని కేటాయించింది. దక్షిణ భారతదేశంలోని టిబెటియన్ బౌద్ధమత కేంద్రం ప్రస్తుతం బైలకుప్పేలో ఉంది. ఈ ప్రాంతంలో 15 వేల మందికిపైగా టిబెటియన్ శరణార్థులు ఇక్కడ నివసిస్తున్నారు. టిబెటియన్ బౌద్ధ సంప్రదాయాలకు అనుగుణంగా అనేక మఠాలు, మఠ పాఠశాలలు, దేవాలయాలను నిర్మించుకున్నారు.
ఈ నేపథ్యంలో టిబెటియన్ శరణార్థుల స్థితిగతులు, సమస్యలను తెలుసుకునేందుకు బైలకుప్పేకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బౌద్ధ మత గురువు 14వ దలైలామా ప్రతినిధి జుగ్మే జిగ్నే, మైసూర్ కాలనీల ప్రధాన ప్రతినిధి జూనియర్ జుగ్మే సుల్ట్రాన్, జిల్లా మైనారిటీ అధికారి శిల్ప, స్థానిక అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైలకుప్పేలోని ఎఫ్‌టిసిఐ గెస్ట్ హౌజ్ నుండి స్థానిక గోల్డెన్ టెంపుల్‌ను దర్శించారు. గోల్డెన్ టెంపుల్ విశేషాలను బౌద్ధ మత గురువులను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా పద్మ సంభవ, బుద్ధ, అమితాయుస్‌ల ఎత్తయిన (40 అడుగుల) భవ్య విగ్రహాలను దర్శించుకున్నారు. గోల్డెన్ టెంపుల్‌తో పాటు పెనూర్ రింపూచె సమాధి, సెరా లాచె ఫిలాసఫీ యూనివర్శిటీ టెంపుల్, ఆర్గానిక్ రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్, ఓల్డెజ్ హోంలను సందర్శించారు.
అనంతరం దలైలామా ప్రతినిధి జుగ్మెతోపాటు స్థానిక అధికారులు, బౌద్ధ మతగురువులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1950లో టిబెట్ నుండి ఇండియాకు వలస వచ్చిన వారిలో చాలా మందికి ఆధార్ కార్డులు లేవని తమ ప్రాంతంలో ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు విస్తరణలో భాగంగా చాలా మేరకు స్థలాన్ని కోల్పోతున్నామని, తగిన పరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కన్నడ రైతులకు ప్రభుత్వం ఆర్థిక సాయంసహా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, బైలకుప్పేలో సాగు చేసుకుంటున్న టిబెటియన్ రైతులకు సైతం వాటిని వర్తింపజేయాలని కోరారు.
ఏనుగుల బెడద తీవ్రంగా ఉందని, వీటి దాడిలో మరణిస్తే సాయం అందడం లేదన్నారు. తాము విదేశాలకు వెళ్లేందుకు, తమ బంధువులు ఇక్కడికి వచ్చేందుకు వీసాల మంజూరు విషయంలో ఇండియన్లతో పోలిస్తే అనేక ఆంక్షలు విధిస్తున్నారని, ఇవి తమకు ఇబ్బందిగా మారిందన్నారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు శుక్రవారం ఉదయం బండి సంజయ్ 14వ బౌద్ధ మతగురువు దలైలామాతో భేటీ కానున్నారు.



### ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డితో పుదుచ్చేరి హోం శాఖ మాజీమంత్రి కందస్వామి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, ఫిబ్రవరి 13:** పుదుచ్చేరి రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి కంద స్వామి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో పుదుచ్చేరి రాష్ట్రంలో వచ్చే సంవత్సరం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల అంశం చర్చకు వచ్చింది. కొన్నేళ్ల క్రితం పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా చిన్నారెడ్డి ఉన్న సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పుదుచ్చేరి రాష్ట్రానికి చిన్నారెడ్డి సెంటిమెంట్‌గా మారడంతో ఆ రాష్ట్ర మాజీ హోం శాఖ మంత్రి కంద స్వామి హైదరాబాద్‌కు వచ్చి చిన్నారెడ్డితో సమావేశమయ్యారు. పుదుచ్చేరి రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డిని కంద స్వామి ఆహ్వానిం చారు. పుదుచ్చేరిలో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కంద స్వామి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కోరారు. త్వరలోనే పుదుచ్చేరి రాష్ట్ర పర్యటనకు వస్తానని చిన్నారెడ్డి హామీ ఇచ్చారు. ఈ భేటీలో టిపిసిసి ఓబీసీ సెల్ సమన్వయకర్త విక్రమ్ యాదవ్ కూడా ఉన్నారు.

# పోలీసు కస్టడీలో మస్తాన్‌సాయి

### లావణ్య అందించిన హార్డ్‌డిస్క్ ఆధారంగా ప్రత్యేక విచారణ
### మహిళల నగ్నవిడియోలపై లోతుగా విచారణ చేసే అవకాశం

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** సైబర్ నేరం, లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిలింగ్ కేసుల్లో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న యూట్యూబర్ మస్తాన్‌సాయిని కోర్టు అనుమతితో నార్సింగి పోలీసులు మూడు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు మస్తాన్‌సాయిని లావణ్య అందించిన హార్డ్‌డిస్క్‌ను ఓపెన్ చేసి విచారించనున్నట్లు తెలిసింది. ఆ హార్డ్‌డిస్క్‌లో లావణ్య ఆరోపించినట్లు 300 మంది మహిళలు, యువతుల నగ్నఫొటోలు, విడియోలు ఉన్నాయా? లేదా? అన్నది పోలీసులు బట్టబయలు చేయబోతున్నారు.
ఈ హార్డ్‌డిస్క్‌లో సినిమా, యాంకరింగ్, బడా పారిశ్రామికవేత్తలకు సంబంధించిన మహిళలు, యువతుల నగ్న విడియోలు ఉన్నాయని లావణ్య ఆరోపించారు. ముందుగా యువతులు, మహిళలకు డ్రగ్స్ అలవాటు చేసి, బానిసలుగా చేసిన తరువాత వారికి తెలియకుండానే వారికి సంబంధించిన నగ్న విడియోలు తీయడం, ఆ తరువాత వారికి చూపించి బ్లాక్‌మెయిలింగ్ చేయడం, లైంగికంగా లోబరుచుకోవడం, డబ్బులు కావాలని వేధించడం చేస్తున్నాడని లావణ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్ సాయి వలలో చిక్కుకొని విలవిలలాడుతున్న మహిళలు, యువతులు ఇతడి బ్లాక్‌మెయిలింగ్‌పై విసిగిపోయినా, తమ కుటుంబం పరువు పోతుందని పోలీసు స్టేషన్లకు రావడం లేదన్న సమాచారం ఉంది. ఇప్పటికే మస్తాన్‌సాయిపై డ్రగ్స్ కేసులు నమోదై ఉన్నాయి. ఇతడికి డ్రగ్స్ ఎక్కడ లభిస్తుంది? ఎక్కడి నుంచి? ఎవరి నుంచి ఇతడు డ్రగ్స్ తీసుకు వస్తున్నాడు? ఎక్కడెక్కడ విక్రయిస్తున్నాడు? వంటి అంశాలపై నార్సింగి పోలీసులు కూలంకుశంగా విచారించబోతున్నారు. అత్యాధునికమైన సీక్రెట్ కెమెరాలు అమర్చడం, మహిళలకు తెలియకుండానే వారి మొబైల్ ఫోన్‌లను హ్యాక్ చేయడం, వారి వ్యక్తిగత సమాచారం అంతా దొంగిలించడం, కాల్‌రికార్డింగ్‌లు వినడం, మొబైల్ ఫోన్ స్క్రీన్‌తోనే విడియోలు తీయడం ఇతడికి వెన్నతో పెట్టిన విద్య అని లావణ్య ఆరోపించారు. లావణ్య ఫిర్యాదులు, ఆరోపణలతో పాటు హార్డ్‌డిస్క్‌లో లభించే సాంకేతిక అంశాలపై లోతుగా విచారించి, చట్ట పరిధిలో కఠినమైన శిక్ష పడేలా నార్సింగి పోలీసులు తమ విచారణను కొనసాగిస్తున్నట్లు తెలిసింది.
మహిళలు, యువతులకు సంబంధించిన నగ్న విడియోలను అశ్లీల వెబ్‌సైట్లకు కూడా అమ్మినట్లు సమాచారం ఉంది. అలాగే ఇలాంటి హార్డ్‌డిస్క్‌లు మస్తాన్‌సాయి వద్ద ఇంకెన్ని ఉన్నాయి? ఎక్కడెక్కడ దాచాడు? తదితర అంశాలపై పోలీసులు కూపీ లాగుతున్నారు. మూడు రోజుల విచారణ అనంతరం సంచలన విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. నగ్న విడియోలలో ఉండే మహిళలు, యువతుల వ్యక్తిగత జీవితాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు వహించడం జరుగుతుందని పోలీసులు వివరించారు.

# రాజ్‌తరుణ్ కుటుంబానికి క్షమాపణ చెప్పిన లావణ్య

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గురువారం మధ్యాహ్నం మస్తాన్‌సాయిని నార్సింగి పోలీసులు కస్టడీకి తీసుకు న్నారని తెలియగానే గండిపేట మండలం కోకాపేటలోని తన ఇంట్లో లావణ్య మీడియా సమావేశం నిర్వహించారు. మస్తాన్‌సాయికి సంబంధించిన నేరాలు-ఘోరాలను వివరించారు. మస్తాన్‌సాయి ప్రత్యేక యాప్ తయారుచేసుకొని మహిళలు, యువతులకు తెలియకుండానే వారి ఫోన్లలో ఆ యాప్‌ను వేస్తాడని, దాని ద్వారా సదరు మహిళల వ్యక్తిగత నగ్న విడియోలు తీసుకొని, వాయిస్‌కాల్స్ రికార్డింగ్‌లు చేసుకొని బ్లాక్ బేయిల్ చేస్తాడని వివరించారు. పార్టీల పేరిట పిలిపించుకొని కనురెప్ప కాలంలోనే మహిళలు తాగే లిక్కర్ గ్లాస్‌లో ప్రత్యేకమైన లిక్విడ్, పౌడర్ వేయడం చేస్తుంటారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 44 మందివి 2500లకు పైగా విడియోలు ఉన్నాయన్నారు. నా విడియోలతో పాటు మరో 850 విడియోలు మస్తాన్‌సాయి వద్ద ఉన్నాయని, అతడిపై కేసు పెట్టిన రోజే పోలీసులకు తెలిపినట్లు పేర్కొంది. నేను డిఐతో కేవలం కేసు గురించి మాత్రమే మాట్లాడానని, ఆ విడియో సైతం పోలీసులకు ఇచ్చిన హార్డ్‌డిస్క్‌లో ఉందన్నారు. మస్తాన్ విషయంపై తాను కోర్టులో చూసుకుంటానన్నారు.రాజ్‌తరుణ్ కుటుంభానికి మనస్పూర్తిగా క్షమాపణలు చెబుతున్నానని లావణ్య మీడియా ముందు పేర్కొన్నారు. నేను రాజ్ తరుణ్ గొడవ పడేందుకు మస్తాన్ సాయి కారణమని ఆరోపించారు. మస్తాన్‌సాయి కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తాయని లావణ్య తరపు లాయర్ వివరించారు. లావణ్య విడియోలను కావాలని లీక్ చేస్తుందని ప్రచారం చేస్తున్నారని, ఆమె లీక్ చేసినట్లు ఆధారాలుంటే చూపండి, లేదా ఆమెకు సంబంధించిన విడియోలు ప్రసారం చేయడం ఆపండని పేర్కొన్నారు. మస్తాన్‌సాయి లావణ్య ఇంటికి గత నెల 30న ఓల్వో కారులో వచ్చాడని, ఆ కారు ఇంకా ఇక్కడే ఉందని, పోలీసులు దాన్ని శోధించాలని, అందులో డ్రగ్స్ ఉన్నాయేమో చూడాలని కోరాడు. ఏ మహిళకు సంబంధించిన నగ్న విడియోలు యూట్యూబ్‌లలో ప్లే చేయకూడదని, ఇలా చేయడం చట్ట పరిధిలో నేరమని తెలిపాడు. మస్తాన్‌సాయి తను చేసిన రికార్డులను తన స్నేహితులకు ఇచ్చినట్లు అనుమానం వస్తుందన్నాడు.పోలీసులను మస్తాన్ సాయి తన తండ్రి పరపతితో, డబ్బులతో మేనేజ్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని లావణ్య తరపు లాయర్ వివరించారు.

# జర్నలిస్టుపై దాడి కేసు.. 'సుప్రీం'లో మోహన్‌బాబుకు ఊరట

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జర్నలిస్టుపై జరిగిన దాడి కేసులో టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఈ కే సులో సుప్రీం ధర్మాసనం మోహన్ బాబుకు గురువారం నాడు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది డిసెంబర్ 10వ తేదీన శివార్లలోని జల్‌పల్లి వద్ద గల నివాసం వద్ద మోహన్ బాబును ప్రశ్నించిన ఓ టివి ఛానల్ జర్నలిస్టుపై ఆయన స్వయంగా దాడి చేయడం తెలిసిందే. చానల్ లోగోను లాక్కుని మరీ దాడికి దిగడంతో జర్నలిస్టు గాయపడడం విదితమే. దీనిపై బాధిత జర్నలిస్టు చేసిన ఫిర్యాదు మేరకు పహాడి షరీఫ్ పోలీసులు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీని తరువాత ఈ కేసును కొట్టి వేయాలని మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించగా దీనిని ధర్మాసనం తిరస్కరించింది. ఆఖరుకు ముందస్తు బెయిల్ కూడా లభించలే దు. దీంతో మోహన్ బాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం వాదనలు జరిగాయి. ప్రస్తుతం బాధిత జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితి ఎలా వుందని ధర్మాసనం అడిగింది. ఆయన ఆరోగ్యం బాగానే వుందని న్యాయవాది తెలిపారు. దీనిపై విచారించిన అత్యున్నత న్యాయస్థానం మోహన్ బాబుకు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే ఘటనలో పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని మోహన్ బాబు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.

14-2P g7exHMNWJQE.qxd:14-2P g7exHMNWJQE.qxd 01/01/01 9:19 AM Page 1



# క్షయరహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నాం

## రాష్ట్రవ్యాప్తంగా స్క్రీనింగ్ కార్యక్రమాలు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ



**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** క్షయరహిత తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు. క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వ్యాధి బారిన పడిన బాధితుల చికిత్స కాలంలో 8 ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులతో న్యూట్రిషన్ కిట్స్‌ను ఉచితంగా అందిస్తున్నాయని తెలిపారు. దాంతోపాటు క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం నుండి ఉచితంగా మందులు, ప్రతినెల చికిత్స కోసం రూ. 1000 నగదును అందిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను, యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను.. ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధృతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి బాధితులకు అండగా నిలిచి సాయం అందిస్తున్న 8 ఫార్మా కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర రాజనరసింహ ప్రశంసా పత్రాలను అందజేశారు.

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ హైద రాబాదులోని తన నివాసంలో గురువారం నిక్షయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని.. ప్రభుత్వం నిర్దే శించిన 9 జిల్లాలలో 8 ఫార్మా కంపెనీలు క్షయ బాధితులకు రూ. 2.80 కోట్ల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్)ను తమ సీఎస్ఆర్ నిధులతో చికిత్స కాలం పూర్తి అయ్యేవరకు ప్రతినెల న్యూట్రిషన్ కిట్స్‌ను అందిస్తు న్నందుకు మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డ్రగ్స్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ రామ్ దాన్, డాక్టర్ శ్రీగణ, డాక్టర్ మహేష్ పాల్గొన్నారు. క్షయ బాధితులకు అండగా నిలిచి న్యూట్రిషన్ ఫుడ్‌ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా ఆరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్ ఈ, గ్లాండ్ ఫార్మా, మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసిటికల్ కంపెనీల ప్రతినిధులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నివాసంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రంలో అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తున్నామన్నారు.



# పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. గురువారం హెచ్ఐసిసిలో నిర్వహించిన హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించినట్లు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి యువ నాయకత్వం చోదక శక్తిగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉంటుందన్నారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టిజిఐఐసి ఎండి విష్ణు వర్ధన్ రెడ్డి, హైబిజ్ టివి తెలుగు నౌ ఎండీ ఎం.రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ సమాజ సేవకుడు, హిందూ ధర్మ రక్షకుడు

### బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సంత్ రవిదాస్ సమాజసేవకుడు, హిందూ ధర్మ పరిరక్షకుడు అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సంత్ రవిదాస్ జీవితాంతం సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం కృషి చేశారు. మత మార్పిడులను ఎదుర్కొని, హిందూ ధర్మాన్ని



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్

పరిరక్షించేందుకు పాటుపడ్డారని అన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నారన్నారు. సంత్ రవిదాస్ జీవితం, ఆయన బోధనలు భారతీయ సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సంత్ రవిదాస్ గౌరవార్థం, ఆయనను స్మరించుకునేలా సంత్ రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సంత్ రవిదాస్ మహారాజ్ 648 జయంతి వేడుకలని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తోంది. భారతీయ సంస్కృతిని, మహనీయుల సేవలను గౌరవించేలా కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అంబేద్కర్, చంద్రశేఖర్, పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉచితాలకు వ్యతిరేకంగా న్యాయమూర్తులు మాట్లాడటం విచాకరం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు విఎస్ బోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే ఉచితాలపై అనేకమంది వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని.. ప్రస్తుతం న్యాయమూర్తులు కూడా అలాంటి వారితో గళం కలిపారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీఎస్ బోస్ అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బుధవారం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించటంపై వ్యతిరేక భావన వ్యక్తపరిచారని, ఇలాంటి ధోరణి విచారకరన్నారు. గ్రామీణ ఉపాధి కొరకు కేటాయించవల్సిన బడ్జెట్‌ను కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం తగ్గిస్తుంటే ప్రశ్నించేవారు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. పాలకులు ఉచితాలు వారి జేబు నుంచి లేక వారి సంపాదన నుంచి ఇవ్వటం లేదనేది అందరికి తెలిసిన విషయమేనని, ఇదే సందర్భంలో ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచితభూమి, నీరు, విద్యుత్‌తోపాటు తక్కువ వడ్డీతో బ్యాంక్ రుణాలు, వారి ఆదాయపు పన్నును తగ్గించటం లాంటి చర్యలు తీసుకుంటున్నా.. పేదల ఉచితాలను వ్యతిరేకించే వారికి కనిపించటం లేదా అని బోస్ ప్రశ్నించారు.



బిసి ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

# ఆన్‌లైన్ సర్వే కాదు.. ఇంటింటి సర్వే నిర్వహించాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కులగణన ఆన్‌లైన్ సర్వే కాదు..ఇంటింటి వెళ్లి పగడ్బందీగా సర్వే నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రీసర్వే అనంతరం అసెంబ్లీలో బిల్లు పెట్టి స్థానిక సంస్థలతోపాటు విద్యా. ఉద్యోగాలలో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.అలాగే మార్చిలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణకు కృషి చేస్తామని సిఎం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామన్నారు. గురువారం గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీసర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందిగా జరపాలని డిమాండ్ చేశారు.'రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్లకు 10 లక్షల వరకు ఉన్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది.ఓటర్ లిస్టు ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షలు తెలింది. ఈనెల 25న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మన తెలంగాణ రాష్ట్రాల్లో యున్న మాదిరిగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్, హాస్టల్లో, గురుకుల పాఠశాలలో దేశమంతా అన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టాలని బీసీలను చదువుకునేందుకు ప్రోత్సహించాలని తెలుపుతూ బెంగళూరులో ఓబిసి సెమినార్ నిర్వహిస్తున్నామని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

# మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు అమలు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ రైతు సంఘం లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చికి కనీస మద్దతు ధర రూ. 25000 అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. రాష్ట్రంలో ఒక్కసారిగా మిర్చి ధరను క్వింటాల్‌కు రూ25,000 నుండి రూ.12,000లకు తగ్గించి రైతులకు గిట్టుబాటు లేకుండా వ్యాపారులు చేస్తున్నారని.. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా ఒక రైతు గుండెపోటుతో మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా ఒత్తిడి చేయాలని లేఖలో కోరారు. వ్యాపారులు అంతర్జాతీయంగా ఎగుమతి లేదని ప్రచారం చేస్తున్నారని.. కానీ వాస్తవానికి పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపుగా పెంచడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలని సూచించారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్ధతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారని.. కానీ నేడు వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల కనీస మద్ధతు ధరను రూ.25,000లకు పెంచాలని కోరారు. ఈ సంవత్సరం మిరప దిగుబడులు బాగా తగ్గాయని.. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ళు దిగుబడి రావల్సి ఉండగా.. క్రిమి, కీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుండి రూ.2 లక్షల వరకు పెట్టారని.. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని స్థితి ఉందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, వరంగల్, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల్లో రైతులు ఆందోళనలు సాగిస్తున్నారని గుర్తు చేశారు. మార్కెటింగ్ శాఖ జోక్యం కల్గించుకొని క్వింటాల్‌కు రూ.25,000 ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు.

# ప్లాస్టిక్ వాడకంపై నిషేధం కఠినంగా అమలు చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోవడం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని, సుప్రీం కోర్టు ఆదేశాల కు అనుగుణంగా ప్లాస్టిక్ వాడకంపై వున్న నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ కార్య దర్శి పద్మనాభ రెడ్డి గురువారం నాడు సిఎం రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఒకసారి వాడేసి పారవేసే ప్లాస్టిక్‌ను నిషేధించబడిందని ఆయన తెలిపారు. ఇది పొరుగు రాష్ట్రం కర్నాటక సహా పలు రాష్ట్రాల్లో అమలవుతుండగా రాష్ట్రంలో అమలవడం లేదని ఆయన తెలిపారు. దీనివల్ల పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలోనూ వాడి పారవేసే ప్లాస్టిక్ వస్తువులు అతిపెద్ద సమస్యగా మారిందని పద్మనాభ రెడ్డి వెల్లడించారు. దీనివల్ల వ్యవసాయ పొలాల్లో, నీటి పారుద^ల కాలువల్లో, డ్రైనేజి కాలువల్లోనూ ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోయి సమస్యలు సృష్టి స్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్య నుంచి బయట పడేందుకు కర్నాటక లో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, రవాణా, వాడకంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తుందని, ఈశాన్య రాష్ట్రాలలోనూ ఇది అమలవుతుందని, తెలంగాణలో దీనిని వెంటనే అమలు చేస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# మరోదఫా కులగణనపై పెద్దఎత్తున ప్రచారం చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవులు, వేముల వెంకటేష్, వకుళాభరణం, గణేషాచారి తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 16 నుండి 28వరకు మరోదఫా కుల గణనలో గత కులగణనలో పాల్గొనని వారికోసం ఆన్‌లైన్, టోల్‌ఫ్రీ నంబరు, ఎండిఓ/ఎంఆర్ఓ ఆఫీసులలో కులగణన ఫారాలు అందుబాటులో ఉంచడం అభినందనీయమని, అయితే మరోదఫా కులగణనను పెద్దయెత్తున వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారంచేసి సమగ్ర సర్వే నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. ఈ సర్వేకు ప్రభుత్వం 150కోట్లు కేటాయించి నందున ప్రచారానికి నిధుల కొరత ఉండదని గుర్తుచేశారు. సమగ్ర కులగణనపై రీసర్వేకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు-బిసిల వైఖరి-భవిష్యత్ కార్యాచరణపై బిసి సంఘాలు, మేధావులు, నాయకులతో లకిడీకా పూల్‌లోని ఒక హోటల్ వేదికలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులుగా బిసి మేధావుల ఫోరం ఛైర్మన్ టి.చిరంజీవులు, రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తా డూరి శ్రీనివాస్, కె.గణేష్‌చారి, కులకచర్ల శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్రసర్వే కంటే ఎన్నోరకాల పోరాటాల పర్యవసానంగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణనలో బిసిలకు భయంకరమైన అన్యాయం జరిగి బిసి జనాభా శాతం తగ్గడం బాధాకరమన్నారు. అయితే గత సర్వేలో కారణాంతరాలవల్ల 3.1శాతం మంది పాల్గొనకపోవడం, తదనంతరం బిసి సంఘాలు, మేధావులు, నాయకులు, బిసిలందరి నిరసనలు, డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28వరకు మరోదఫా కుల గణనకు అవకాశమివ్వడంపట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లు బిసిలకు రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య ఉద్యోగాల్లో కూడా 42శాతం కల్పించేటట్లు శాసనసభలో చట్టం చేస్తామని, కేంద్రానికి పంపుతామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ మరోదఫా కులగణనలో ఎక్కడైతే అతితక్కువ శాతం పాల్గొన్నారో అక్కడ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా మాన్యువల్‌గా ఇంటికితిరిగి సర్వేచేయించాలని కోరారు. అలాగే గత సర్వే కంప్యూటరైజేషన్‌లో జరిగిన తప్పులను సరిదిద్దాలని, కులగణన ఫారాలను రీవేరిఫికేషన్, పునఃసమీక్ష చేయాలని, తప్పులు దొర్లకుండా చూడాలని, అప్పుడు బిసిల జనాభా పెరిగే అవకాశముంటుందని అన్నారు. మార్చి 9న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ పిలుపును తాత్కాలిక వాయిదా వేసుకొంటున్నట్లు ఆయన ప్రకటించారు.

# 26న 'కొలకలూరి పురస్కారాలు-2025' ప్రదానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కొలకలూరి పురస్కారాలు-2025ను ఈ నెల 26న హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రదానం చేయనున్నట్లు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ గురువారంఒ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన గ్రంథాల రచయితలను సత్కరించడంతో పాటు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. కొలకలూరి భాగీరథీ కవితా పురస్కారానికి 'ఒక కప్పుచాయ్-నాలుగు మెసే జ్‌లు' కవి (రచయిత జూకంటి జగన్నాథం), కొలకలూరి విశ్రాంతమ్మ పురస్కారానికి 'స్వర్గా దపి గరీయసీ' నాటకకర్త డా.టేకుమళ్ల వెంకటప్పయ్య, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారానికి 'చిందోళ్ల చరిత్ర, సంస్కృతి -సాహి త్యం' పరిశోధకులు డా.గడ్డం మోహన్‌రావులు ఎంపికైనట్లు వెల్లడించారు. వారికి 15వేల నగదు బహుమతితోపాటు పురస్కారం అందుకుంటారని వారు పేర్కొన్నారు.

# అపోహల నివృత్తికి కులగణన రీసర్వే

### బిసి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ పెట్టాలి

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** కులగణనపై అపోహలు నివృత్తి చేయడానికి రీసర్వే తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని మాజీ ఎంపి వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కులగణన సరిగా జరగలేదని కొన్ని కులసంఘాలు ఆరోపించాయని అందుకే ప్రభుత్వం ఆలోచించి రీసర్వే చేస్తున్నదని అన్నారు. కులగణనపై విమర్శ చేసే అర్హత ప్రతిపక్షాలకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జనగణనతో పాటు కులగణన చేయాలని సోనియాగాంధీ డిమాండ్ చేస్తున్నారని విహెచ్ గుర్తుచేశారు. కులగణన చేస్తారా లేదా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలుపాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. ఉమ్మడి పది జిల్లాలు పర్యటించి కులగణనపై ప్రచారం చేస్తానని వివరించారు. బిసి జనాభా ఆధారంగా బడ్జెట్ పెట్టాలని ఆయన కోరారు.16 నుంచి 28 జరిగే రీ సర్వేలో అందరు పాల్గొనాలని ఆయన కోరారు. అన్ని వివరాలు ఇవ్వలేని వారు కులాలు,ఉపకులాలు వివరాలు ఇవ్వాలని ఆయన సూచించారు. బిసిలు అంచెలంచెలుగా ఎమ్మెల్యేలుగా ఎంపిలుగా ఎదిగే అవకాశం ఉందని అన్నారు. కెసిఆర్ కులగణనలో పాల్గొనాలని ఆయన హితవు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

# వర్గీకరణ చట్టరూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలి : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయని, వర్గీకరణ చట్ట రూపం దాల్చకముందే లోపాలను సరిచేయాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీలోని అన్ని కులాలకు ఎంఆర్ఓ ద్వారా కుల ధృవీకరణ పత్రాలను జాచీ చేయాలని ఆయన కోరారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మిత బియ్యాల్వార్‌ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సీలోని కొన్ని కులాలకు, ఆర్‌డిఓ, మరికొన్ని కులాలకు ఎంఆర్ఓల ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలను అందజేయడం వల్ల అనేక సమస్యలు వచ్చాయని విచారం వ్యక్తం చేశారు. అందువల్ల తహసీల్దార్ ద్వారానే కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరారు. ఉపకులాలైన ఓలియా దాసరి, నేతకాని కులాలకు అన్యాయం జరిందని, న్యాయం చేయాలని, మహార్, నేతకాని, గోసంగి కులాలు మాల కుల ధృవీకరణ పత్రాలను తీసుకుంటున్నారని, అవసరమైతే మాలలు డీ గ్రూప్‌లో చేర్చి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు వెంకటేశం, మిత బియ్యాల్వార్ సంఘం అధ్యక్షుడు రాంబాబు, ప్రొఫెసర్ శ్రీనివాస్, ఇస్మాయిల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'హోంగార్డులకు సిఎం న్యాయం చేయాలి'


**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హోం గార్డుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో తగు న్యాయం చేయాలని ఆల్ ఇండియా హోం గార్డ్సు అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు షేక్ జబ్బార్‌మియా, ఎం.గంగమ్మ, మదహార్, ఆస్టల్‌మియా తదితరులు మాట్లాడారు. తమతో 35 నుంచి 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుని 60 సంవత్సరాలు రాగానే ఉద్యోగం నుంచి తీసివేశారని, ఏలాంటి ప్రయోజనాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి మేడిగడ్డ ఎన్‌డిఎస్‌ఎ తుది నివేదిక

## కుంగుబాటుపై విచారణ పూర్తి

### తుది నివేదికను కేంద్ర జలశక్తికి అందించిన ఎన్‌డిఎస్‌ఎ చీఫ్ చంద్రశేఖర్ అయ్యర్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో అధ్యయనం చేసిన జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ నిపుణుల కమిటీ రూపొందించిన తుది నివేదికను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ఎన్‌డిఎస్‌ఎ చైర్మన్ అనిల్‌జైన్‌కు నివేదించారు. జలశక్తి మంత్రిత్వశాఖ నివేదికను పరిశీలించాక తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి ఈ నివేదికను పంపనున్నది. మేడిగడ్డ భూభౌగోళిక స్థితిగతులు, ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ వైఫల్యంతోపాటు, సీకెంట్‌ఫైల్ విధానంలో పునాదిలో మెల్‌ఫిమెల్ ఐబీమ్,హెచ్‌బీమ్ మధ్య పెరిగిన అంతరం డిజైన్‌లోపాలు వెరశి బ్యారేజి కుంగుబాటుకు కారణమైందని కమిటీ తన పరిశీలనలోని అంశాలను వివరిస్తూ నివేదిక తయారు చేసినట్లు తెలిసింది. క్వాలిటీ కంట్రోల్, నీటిపారుదల ఇఎన్‌సి జనరల్, హైడ్రాలోజీ, సెంట్రల్‌డిజైన్ నిపుణులు, రిటైర్డు ఇంజనీర్లు మేడిగడ్డ సుందిళ్ల అన్నారం బ్యారేజిలలో పనిచేసిన ఇంజనీర్లను విచారించిన పలు అంశాలను నివేదికలో పొందుపరిచి సమగ్రవంత మైన నివేదికను తయారించి నివేదించడంతో జలశక్తి మంత్రిత్వశాఖ అత్యంత జాగ్రత్తగా దీనిని పరిశీలించి బ్యారేజి పునరుద్ధరణకు నిర్దుష్టమైన సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంకు నివేదిక పంపే అవకాశం ఉందని సాగు నీటిరంగం సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. మేడిగడ్డ బ్యారేజిలోని ఏడవ బ్లాక్‌లో రెండు పియర్లు 2023నవంబరులో కుంగిపోయాయి. కాంట్రాక్టు సంస్థ కాపర్‌డ్యామ్ అవశేషాలు తొలగించపోవడంతో ఒత్తిడికి పునాదుల్లో ఇసుక కొట్టుకొనిపోవడం, సీకెంట్‌ఫైల్‌లో అంతరాలు ఏర్పడం బ్యారేజి శిథిలమై టన్నుల బరువుతో ఉన్న సిసిబ్లాక్స్ కూడా నది గర్భంలో చాలాదూరం కొట్టుకొని చెల్లాచెదురుగా పడిపోయాయి. అన్నారం,సుందిళ్ల బ్యారేజిలు లో కూడా ఊట,బుంగలు పడటం వంటి సమస్యలు నెలకొనడంతో కేంద్రజలసంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో జాతీయ ఆనకట్టలభద్రత ప్రాధికార సంస్థ గత సంవత్సరం మే నెలలో కమిటిని వేసింది. మేడిగడ్డ వైఫల్యం కారణంగా తెలంగాణ ప్రాజెక్టుల సాంకేతిక అనుమతి ఇవ్వడానికి వెనుకాడే పరిస్థితి నెలకొంది. సీతారామ ఎత్తిపోతల పథకానికి కేంద్రజలసంఘం



సాంకేతిక సలహా కమిటి మరోసారి డిజైన్లను చూడాలని అభ్యంతరం తెలిపింది. కేంద్ర జలసంగం సాంకేతిక సలహా కమిటి సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి దేవశ్రీముఖర్జీ ఒక దశలో చంద్రశేఖర్ అయ్యర్ నివేదిక ప్రస్తావిస్తూ మేడిగడ్డ వలే సీతమ్మ సాగర్‌లో డిజైన్ సమస్యలు ఉన్నాయో లేదో తెలుసుకోనేందుకు సిడివోతోపాటు ఎన్‌డిఎస్‌ఏ నిపుణులు పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది.

14-02pg10exHMNWJQE.qxd:14-02pg10exHMNWJQE.qxd 01/01/01 8:02 AM Page 1



ఆట

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ విజయం

### 5-0తో మకావు టీమ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు భారీ విజయంతో బోణీ కొట్టింది. మకావు జట్టుతో చైనాలోని కింగ్‌డావోలో జరిగిన గ్రూప్ డి తొలి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 5-0 తేడాతో ఘన




విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత జట్టుకు క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారైంది. తొలి లీగ్ మ్యాచ్‌లో దక్షిణ కొరియా చేతిలో ఓడిన మకావు జట్టు వరుసగా రెండో ఓటమితో లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టింది. ఇప్పటికే క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లిన దక్షిణ కొరియా తదుపరి భారత జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్ డి టాపర్‌గా నిలుస్తుంది. తొలి మ్యాచ్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్యా వరియత్ జోడీ 21-10, 21-9తో లోక్ చోంగ్ లియోంగ్-వెంగ్ చి ఎన్జీ జంటను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. రెండో మ్యాచ్‌లో లక్ష్య సేన్ 21-16, 21-12తో పాంగ్ ఫాంగ్ పుయ్‌పై గెలవడంతో భారత ఆధిక్యం 2-0కు పెరిగింది. కాగా మూడో మ్యాచ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-15, 21-9తో హావో వాయ్ చాన్ను ఓడించడంతో భారత్ 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో చిరాగ్ శెట్టి-అర్జున్ ద్వయం 21-15, 21-19తో చిన్ పోన్ పుయ్-కోక్ వెన్ వోంగ్ జోడీపైన, ఐదో మ్యాచ్‌లో ట్రెసా ట్రె జాలీ-పుల్లెల గాయత్రి జంట 21-10, 21-5తో ఎన్జీ వెంగ్ చి-పుయ్ చి వా ద్వయంపై గెలుపొందడంతో భారత విజయం 5-0తో సంపూర్ణమైంది. కాగా 2023లో దుబాయ్‌లో జరిగిన ఆసియా మిక్స్డ్ టీమ్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని సాధించింది.




## ఐసిసి ర్యాంకుల్లో.. వైస్ కెప్టెన్ శుభమన్ 2


### పడిపోయిన కెప్టెన్ రోహిత్, కోహ్లీ



**న్యూఢిల్లీ:** పేలవ ప్రదర్శన కారణంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లో గత కొంతకాలంగా పలువురు భారత్ స్టార్లు కింది స్థాయికి పడిపోతున్నారు. ఇందులో భాగంగా ఐసీసీ విడుదల చేసిన తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కిందికి దిగజారారు. అయితే భారత్ వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ టాప్-2 స్థానానికి ఎగబాకాడు. ఈ ర్యాంకింగ్స్‌లో పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ టాప్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. బాబరు, శుభమన్‌కు మధ్య రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం చాలా తక్కువగాఉంది. గిల్ మరో6పాయింట్లు సాధిస్తే బాబర్ ఆజమ్‌ను కిందకు దించి టాప్ ర్యాంకుకు చేరుకుంటాడు. గిల్ రెండో స్థానానికి చేరడంతో అప్పటివరకు ఆ స్థానంలో ఉన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి పడిపోయాడు. మూడో స్థానంలో ఉన్న రోహిత్‌కు టాప్ ప్లేస్‌లో ఉన్న బాబరుకు మధ్య కేవలం 13 పాయింట్ల వ్యత్యాసం మాత్రమేఉంది. ప్రస్తు ప్రస్తుతం బాబర్ ఖాతాలో 786 పాయింట్లు, గిల్ ఖాతాలో 781, రోహిత్ ఖాతాలో 773 పాయింట్లు ఉన్నాయి. ఇక టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ రెండు స్థానాలు కోల్పోయాడు. గత వారం నాలుగో ప్లేస్‌లో ఉన్న కోహ్లీ ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో విఫలం కావడంతో ఆరో స్థానానికి పడిపోయాడు. ఇంగ్లండ్‌తో తొలి రెండువన్డేల్లో రాణించిన భారత మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ ఓస్థానం మెరుగుపర్చుకుని 10వ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఈవారం టాప్10 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టార్ 4వ స్థానంలో, హెన్రిచ్ క్లాసెన్ 5 లో, డారిల్ మిచెల్ 7లో,షాయ్ హోప్, రహ్మానుల్లా గుర్బాజ్ 8, 9 స్థానాల్లో ఉన్నారు. ఇక వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మహీశ్ తీక్షణ ఓస్థానం మెరుగుపర్చుకుని 2వ స్థానానికి ఎగబాకాడు. నమీబియా బౌలర్ బెర్నార్డ్ స్కోల్జ్ 2 స్థానాలు మెరుగుపర్చుకుని 3వ ప్లేస్‌కు చేరాడు. పాక్ పేసర్ షాహీన్ అఫ్రిది 4వ స్థానాన్ని కాపాడుకోగా, భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు 3 కోల్పోయి 5వ ప్లేస్‌కు పడిపోయాడు. ఇంగ్లండ్‌తో తాజాగా జరిగిన సిరీస్‌కు దూరంగా ఉన్న మొహమ్మద్ సిరాజ్ 4 స్థానాలు కోల్పోయి 10వ ప్లేస్‌కు పడిపోయాడు. తాజా ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే టాప్10లో ఉన్నారు. ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్‌లో మొహమ్మద్ నబీ టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండగా, రవీంద్ర జడేజా 10వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

## జిమ్నాస్టిక్స్‌లో నిష్కాకు స్వర్ణం

### రెజ్లింగ్‌లో హైదరాబాదీ నిఖిల్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో మూడో పసిడి పతకం చేరింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో జరిగిన మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో తెలంగాణ అమ్మాయి నిష్కా అగర్వాల్ ఇప్పటికే ఒక కాంస్యాన్ని కైవసం చేసుకోగా, తాజాగా మరో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. టేబుల్ వాల్ట్ ఈవెంట్లో నిష్కా విజేతగా నిలిచింది. ఎనిమిది మంది పోటీపడ్డ ఫైనల్లో నిష్కా 12.717 పాయింట్లు స్కోరు చేసి అగ్రస్థానాన్ని దక్కించుకొని బంగారు పతకాన్ని హస్తగతం చేసుకుంది. ఈ జాతీయ క్రీడల్లో నిష్కాకిది రెండో పతకం. ఆల్ అరౌండ్ ఈవెంట్లో నిష్కా కాంస్య పతకాన్ని సాధించింది. మరోవైపు పురుషుల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ 65 కేజీల విభాగంలో తెలంగాణ రెజ్లర్ నిఖిల్ యాదవ్ కాంస్య పతకాన్ని గెల్చుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 16 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 10 కాంస్యాలు) 25వ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.




## నేటి నుండి మహిళా ప్రీమియర్ లీగ్

### గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ తొలి మ్యాచ్

**న్యూఢిల్లీ:** భారత్‌లో మరో క్రికెట్ పండగకు తెర లేచింది. ప్రతిష్టాత్మక ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025 సీజను ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభం కాబోతోంది, ఈ మేరకు దీనికి సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అన్ని ఏర్పాట్లు చేసేసింది. ఈ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు పాల్గొనబోతున్నాయి. ఈ టోర్నమెంట్ మొత్తం 22 మ్యాచ్‌లు జరుగుతాయి. 2024 సంవత్సరం ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు తన టైటిల్ ను నిలబెట్టుకునేందుకు బరిలోకి దిగబోతుంది. అటు మిగతా జట్లు కూడా ఈసారి మంచి ప్రదర్శన కనబరిచి టైటిల్ నెగ్గాలని డిసైడ్ అయిపోయాయి. ఇక తొలిరోజు శుక్రవారం గుజరాత్‌జేయింట్స్ వర్సెస్ రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు వడోదర వేదికగా ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ తోనే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్-2025 టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. 2024 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్‌ను సాధించగా, గుజరాత్ జెయింట్స్ జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. దీంతో ఈ డబ్ల్యూపీఎల్-2025 సీజనులో ఈ రెండు జట్ల మధ్య మొదటి మ్యాచ్ నిర్వహించనున్నారు. ఇలా గ్రూప్ స్టేజ్‌లో మొత్తం 20 లీగ్ మ్యాచ్లు జరగనున్నాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. మార్చి 15వ తేదీన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈసారి ఫైనల్ మ్యాచ్ ముంబై వేదికగా జరగనుంది. ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు అన్ని రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. టి20 ఫార్మాట్ కావడంతో రాత్రి 11 గంటల సమయానికి మ్యాచ్‌లు పూర్తి అవుతాయి. ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కోసం నాలుగు స్టేడియాలను సిద్ధం చేశారు. వడోదర లో కొటంబి స్టేడియం, బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియాన్ని కూడా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కోసం వాడుకోనున్నారు. వీటితో పాటు, లక్నోలోని ఏక్నా క్రికెట్ స్టేడియం, ముంబైలోని బ్రా బోర్న్ స్టేడియాలలె ఈ టోర్నమెంట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఎలిమినేటర్ మ్యాచ్ 13వ తేదీన, ఫైనల్ మ్యాచ్ మార్చి 15వ తేదీన జరుగుతుంది.

## దక్షిణాఫ్రికాపై 6 వికెట్ల తేడాతో పాక్ గెలుపు



**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ముందు సొంతగడ్డపై పాకిస్తాన్ జట్టు అదరగొట్టింది. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా కరాచీలో జరిగిన మూడో మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ఈ విజయంతో పాకిస్తాన్ జట్టు ముక్కోణపు టోర్నీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన పాకిస్తాన్ కీలక పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది. కెప్టెన్ తెంబా బవుమా (96 బంతుల్లో 82; 13 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (56 బంతుల్లో 87; 11 ఫోర్లు, 3 సిక్సు), మాథ్యూ బ్రిజ్‌కే (83; 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. పాకిస్తాన్ బౌలర్లలో షాహీన్ షా అఫ్రిది 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 353 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ 49 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 355 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ రిజ్వాన్ (128 బంతుల్లో 122 నాటౌట్; 9 ఫోర్లు, 3 సిక్సులు), సల్మాన్ ఆఘా (103 బంతుల్లో 134; 16 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీలతో విజృంభించారు. ఒక దశలో 91 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన పాక్ జట్టును సల్మాన్‌తో కలిసి రిజ్వాన్ ఆదుకున్నాడు. సఫారీ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ జోడీ. నాలుగో వికెట్ రికార్డు స్థాయిలో 229 బంతుల్లోనే 260 పరుగులు జోడించింది. ఓపెనర్ ఫఖర్ జమాన్ (28 బంతుల్లో 41; 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఆరంభాన్నిచ్చాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ముల్డర్ 2 వికెట్లు తీశాడు. సల్మాన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి ఫైనల్‌కు చేరిన న్యూజిలాండ్‌తో శుక్రవారం పాకిస్తాన్ తలపడుతుంది.




## నిస్సాన్-హోండా మెర్జర్‌కు బ్రేక్

**టోక్యో, ఫిబ్రవరి 13:** జపాన్‌కు చెందిన ఆటో మొబైల్ కంపెనీలు హోండా, నిస్సాన్ విలీనానికి బ్రేక్‌పడింది. తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసం హరించుకుంటున్నట్లు ఇరు కంపెనీలు గురువారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. విలీన చర్చలపై ముందుకెళ్లకూడదని ఇరుసంస్థల బోర్డులు నిర్ణయించాయి. దీంతోమూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు ఆదిలోనే బ్రేక్‌పడింది. ప్రపంచవ్యాప్తంగా పోటీని ఎదుర్కొనేందుకు జపాన్‌కు చెందిన దిగ్గజ వాహనమైన హోండామోటార్‌కో, నిస్సాన్ మోటార్ కార్పొరేషన్ తమలను వ్యాపార విలీనం చేసి ఓ జయ్‌చర్‌ను ఏర్పాటు చేయడం డిసెంబర్‌లో జరిగింది.నిస్సాన్ అనుబంధసంస్థ అయిన మిత్సుబిషి మోటార్స్ కార్పొరేషన్ కూడా ఇందులో భాగమోతామని ప్రకటించింది. 3సంస్థలూకలిసి చర్చలు అని టయోటా, ఫోక్స్‌వ్యాగన్ సంస్థకు పోటీగా మూడోఅతిపెద్ద వాహన అవతరిస్తుందని పరిశ్రమఅంచనా వేసింది. అయితే, విలీన చర్చలు ప్రారంభమైనప్పటి నుంచి ఆశించిన మేర ముందడుగు పడలేదు. దీంతో త్వరలోనే ఈ విలీనానికి బ్రేక్ పడొచ్చని జపాన్ మీడియా వర్గాలు కొన్నిరోజుల క్రితమేఉన్నాయి.ఈనేపథ్యంలో అధికారికంగాబ్రేక్‌లు తాజాగా ఇరువురు వేధింపులను కలిగి ఉన్నాయి.అయితే, ఇది వరకే నిస్సాన్, హోండా, మిత్సుబిషిలో తమవిద్యుత్ వాహన విడిభాగాలను పంచుకోవడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఆ విషయంలో మాత్రం కలిసే ముందుకెళ్ల నున్నాయి.



## ఆరంభంలో లాభాలు..చివర్లో నష్టాలు

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురు వారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో గురువారం ఉదయం సూచీలు రాణించాయి. గురువారం ఎఫ్‌అండ్‌ఓ వీక్లీ ఎక్స్‌పైరీ ఉండడం, అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మళ్లీ సూచీలు వెనక్కి మళ్లాయి. వరుసగా ఏడోరోజూ సూచీలు నష్టాలకే పరిమితం అయ్యాయి. చివరికి సెన్సెక్స్ 32.11 పాయింట్లు నష్టపోయి 76,138.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 23,031.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 3 పైసలు బలపడి రూ.86.92 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టాటాస్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, సన్‌ఫార్మా, బజాజ్‌ఫైనాన్స్,జొమాటో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.








## ఆసియా బిలియనీర్ అంబానీ!

**ముంబై, ఫిబ్రవరి 13:** ఆసియాలోనే అత్యంతసంపన్న కుటుంబం (ఆసియా సంపన్న కుటుంబాలు) జాబితాను బ్లూమ్‌బర్గ్ విడుదల చేసింది. ఈ జాబితాలో మన భారతీయ కుటుం బం అగ్రస్థానంలో నిలిచింది. జాబితాలోని టాప్ 20 మందిలో ఆరు కుటుంబాలు మనమే. బ్లూమ్‌బర్గ్ ప్రకారం, ఆసియాలోనే అత్యంత ధనిక కుటుంబంలో తొలి స్థానంలో ప్రముఖ పారి శ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఫ్యామిలీ నిలిచింది. ఈ కుటుం బం దాదాపు 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు) సంపద కలిగి ఉంది. ఇక రెండో థాయ్‌లాండ్‌కు చెందిన చీరావనోండ్ కుటుంబం సొంతం చేసుకుంది. ఈ కుటుం బానికి 42.6 బిలియన్ డాలర్లు (రూ.3.70 లక్షల కోట్లు) సంపద ఉంది. వీరి సంపద అంబానీ కుటుంబం సంపదలో సగానికన్నా తక్కువ. నాలుగు, ఏడు, తొమ్మిది స్థానాల్లో వరుసగా భారత్‌కు చెందిన మిస్త్రీ ఫ్యామిలీ, జిందాల్ ఫ్యామిలీ, బిర్లా ఫ్యామిలీ ఉన్నాయి. 20 మంది సంపన్న కుటుంబాలతో ఉన్న ఈ జాబితాలో భారత్‌కు చెందిన బజాజ్, హిందూజా కుటుంబాలు ఉన్నాయి. అత్యంత సంపన్న కుటుంబాలివే.. 1.ముకేశ్ అంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు) (భారత్). 2.చీరావనోండ్ కుటుంబం 42.6 బిలియన్ డాలర్లు (రూ.3.70 లక్షల కోట్లు) (థాయ్‌లాండ్). 3.హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ డాలర్లు (రూ.3.66 లక్షల కోట్లు) (ఇండోనేషియా). 4.మిస్త్రీ ఫ్యామిలీ 37.5 బిలియన్ డాలర్లు (రూ.3.25 లక్షల కోట్లు) (భారత్). 5.క్వాక్ ఫ్యామిలీ 35.6 బిలియన్ డాలర్లు (రూ.3.09 లక్షల కోట్లు) (హాంకాంగ్) (తైవాన్). 6. త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ డాలర్లు (రూ.2.68 లక్షల కోట్లు) (భారత్). 7. జిందాల్ ఫ్యామిలీ 28.1 బిలియన్ డాలర్లు (రూ.2.44 లక్షల కోట్లు). 8. యోవిధ్య కుటుంబం 25.7 బిలియన్ డాలర్లు (రూ.2.23 లక్షల కోట్లు) (థాయ్‌లాండ్) 9. బిర్లా ఫ్యామిలీ 23 బిలియన్ డాలర్లు (రూ.1.99 లక్షల కోట్లు) (భారత్). 10. లీ కుటుంబం 22.7 బిలియన్ డాలర్లు (రూ.1.97 లక్షల కోట్లు) (దక్షిణ కొరియా).






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps